X CLASS

# STUDY MATERIAL

## SOCIAL



## *Material Prepared by the following Members*

**PAPER – I**

1. **Sri. B. Sekhar (Lessons : 1, 6, 9)**

   **– Z.P.H.S. Brahmana Kotkur.**

2. **Smt. Vajidunnisa Beebi**

   **(Lessons : 3, 5, 9)**

   **– Z.P.H.S. B.N.K.**

3. **Smt. Khansinbi**

   **(Lessons : 11, 10, 12)**

   **– Z.P.H.S. v*lindakonda***

4. **Sri. H. Satyanarayana Rao**

   **(Lessons : 2, 4, 7)**

   **Z.P.H.S. Chapirevula**

**PAPER – II**

5. **Sri. Rajaiah**

   **– G.H.S. Koilakuntla**

6. **Sri. Veknata Ramudu**

   **– G.H.S. Koilakuntla**

7. **Sri Maikhel**

   **– G.H.S. Koilakuntla**

   **Z.P.H.S – Dhone**

# భారతదేశము - భౌగోళిక స్వరూపాలు

- 1. హిమాలయాలు
  - ఉన్నత హిమాలయాలు (హిమాద్రి)
  - నిమ్న హిమాలయాలు
  - బాహ్య హిమాలయాలు (శివాలిక్ శ్రేణి)
- 2. గంగా – సింధు మైదానము
  - (A) సింధు మైదానము (పశ్చిమ భాగము)
    - ⟶ సింధు (జీలం, చినాబ్, రావి, బియాస్, సట్లెజ్) నదితో ఏర్పడింది.
    - ⟶ పంజాబ్, హర్యానాలలో
    - ⟶ రెండు నదుల మధ్య ప్రాంతమును అంతర్వేది అందురు.
  - (B) గంగా మైదానము (మధ్య భాగము)
    - ⟶ గంగా (యమున, కొసి, సోన్, గండక్) వల్ల
    - ⟶ గగ్గరనది నుండి తీస్తానది వరకు
    - ⟶ ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్‌లో
  - (C) బ్రహ్మపుత్ర మైదానము (తూర్పు భాగము)
    - ⟶ బ్రహ్మపుత్ర నది వల్ల
    - ⟶ అస్సాంలో
- 3. ద్వీపకల్ప పీఠభూమి
  - మధ్య ఉన్నత భూములు
    - (A) మాల్వా పీఠభూమి
    - (B) చోటానాగపూర్ పీఠభూమి
  - దక్కను పీఠభూమి
    - (A) పడమటి కనుమలు
      - → అనైముడి
    - (B) తూర్పు కనుమలు
      - → అరోమకాండ
- 4. థార్ ఎడారి (రాజస్థాన్, హర్యానా)
- 5. తీర మైదానాలు
  - తూర్పుతీర మైదానము
  - పశ్చిమ్మతీర మైదానము
- 6. దీవులు
  - అండమాన్ నికోబార్ దీవులు
    - → బంగాళాఖాతము
    - → నార్కోడం, బారెరన్, అగ్ని పర్వతాలు కలవు
  - లక్ష దీవులు
    - → అరేబియా సముద్రము
    - → పగడపు ఆకారం
    - → ప్రవాళ బిత్తికలు
    - → 32 చదరపు కిలోమీటర్లు

# 1. భారతదేశము - భౌగోళిక స్వరూపాలు

**I. ఒక మార్కు ప్రశ్నలు**

**1. భారతదేశ ప్రామాణిక రేఖాంశము ఏది ?**

**జ.** $82\frac{1}{2}$ తూర్పురేఖాంశము (అలహాబాదు)

**2. గ్రీనిచ్ ప్రామాణిక సమయానికి భారతదేశ ప్రామాణిక కాలామానానికి మధ్య తేడా ?**

**జ.** $5\frac{1}{2}$ గంటల ముందు

**3. భారతదేశ అక్షాంశ, రేఖాంశాలు ఏవి ?**

**జ.** 8.4 – 37.6 ఉత్తర అక్షాంశాలు

68.7 – 97.25 తూర్పు రేఖాంశాలు

**4. భారతదేశం ఏ భాగంలోనిది ?**

**జ.** గోండ్వానా

భూభాగము – 2 ఖండాలు
- అంగారా (లారేషియా)
- గోండ్వానా

**5. భారతదేశ భూభాగాన్ని ఎన్ని భౌగోళిక స్వరూపాలుగా వర్గీకరించారు ?**

**జ.** 1) హిమాలయాలు 2) గంగ – సింధు మైదానము 3) ద్వీపకల్ప పీఠభూమి 4) తీర మైదానాలు 5) ఎడారిప్రాంతము 6) దీవులు

**6. హిమాలయాలు ఎన్ని రకాలు ?**

**జ.** మూడు శ్రేణులు

| హిమాద్రి | నిమ్న హిమాలయాలు | శివాలిక్ ద్రవాలు |
|---|---|---|
| → సగటు ఎత్తు 6,100 మీటర్లు | → 3700 – 4500 మీ. | →10 – 50 కి.మీ. వెడల్పు |
| → మంచుతో కప్పి ఉంటుంది. | → పిర్‌పంజాల్, మహాభారత పర్వత శ్రేణులు కలవు. | →900 – 1100 మీటర్ల ఎత్తు |
| → హిమనీనదాలు కనపడతాయి. | → కాశ్మీర్, సిమ్లా, నైనిటాల్ | →జమ్ము–జమ్ము కొరడాలు |
| | → సతతహరిత అరణ్యాలకు ఈ శ్రేణి ప్రఖ్యాతిగాంచింది. | → అరుణాచలప్రదేశ్ – మిష్మికొండలు అస్సాం – కచార్ అనే పేర్లతో పిలుస్తారు. |

**7. డూన్ అనగానేమి ?**

**జ.** నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డున్'లు అందురు.

**ఉదా :** డెహ్రాడూన్, కోట్లిడున్, ప్లాటీడూన్

**8. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న పర్వతాలు ఏవి ?**

**జ.** **పూర్వంచల్ పర్వతాలు**

| అరుణచలప్రదేశ్ | నాగాలాండ్ | మణిపూర్ |
|---|---|---|
| → పూర్వాంచల్, పాటోకాయ్ | నాగాకొండలు | మణిపురి కొండలు |

**9. మధ్య ఉన్నత భూములను ఏమంటారు ?**

**జ.** మల్వా పీఠభూమి

**10. నీలగిరి పర్వతాలలో ఎత్తైన శిఖరము ఏది ?**

**జ.** దొడ్డబెట్ట

**11. పర్వతాలు – ఎత్తైన శిఖరాలు ఏవి ?**

**జ.** 1. నీలగిరి కొండలు – దొడ్డబెట్ట (2637 మీ)

2. హిమాలయాలు – ఎవరెస్ట్ (8848 మీ)

3. అన్నామలై కొండలు – అనైముడి (2695 మీ.)

4. తూర్పు కనుమలు – అరోమకొండ (1680 మీ.) (చింతపల్లి)

**12. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది ?**

**జ.** ఇందిరాగాంధీ కెనాల్ (650 కి.మీ.) (రాజస్థాన్)

**13. తీరమైదానాలకు వివిధ రాష్ట్రాలలో గల పేర్లు ఏవి ?**

**జ.** **తీరమైదానము**

పడమటి తీరమైదానము
- మహారాష్ట్ర, గోవా – కొంకణ్ తీరమైదానము
- కర్నాటక – కెనరా తీరప్రాంతము
- కేరళ – మలబార్ తీరం
- గుజరాత్ – కథియవార్ తీరమైదానము

తూర్పు తీరమైదానము
- ఆంధ్రప్రదేశ్ – సర్కార్‌తీరం
- ఒడిశా – ఉత్కల్ తీరం
- తమిళనాడు – కోరమండల్ తీరం
- పశ్చిమబెంగాల్ – వంగతీరం

**14. భారతదేశంలోని దీవులు ఏవి ?**

**జ.** **దీవులు**

అండమాన్ నికోబార్ దీవులు
(బంగాళాఖాతము)
→ నార్కోడం, బారెన్ అగ్ని పర్వతాలు కలవు.

లక్షదీవులు
(అరేబియా సముద్రం)
→ పగడపు ఆకారం
→ ప్రవాళభిత్తికలు
→ 32 చదరపు కిలోమీటర్లు

## 2 మార్కుల ప్రశ్నలు

**1. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు. దీనికి కారణాలు ఏమిటి ?** **(AS 1) (అవగాహన)**

**జ.** 1) మైదాన ప్రాంతాలు (నేలలు) అధిక దిగుబడికి, భూసారానికి పెట్టింది పేరు. పీఠభూమి ప్రాంతాలు సారవంతమైనవి కావు.

2) మైదాన ప్రాంతాలలో జీవనదులు ఉంటాయి. **ఉదా :** గంగా, యమున, సింధు, పీఠభూమి ప్రాంతాలలోని నదులు జీవనదులు కావు. **ఉదా :** గోదావరి, కృష్ణా, పెన్నా

3) పీఠభూములు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడినవి. **ఉదా :** దక్కన్ పీఠభూమి.

మైదానాలు నదులు తీసుకువచ్చిన మెత్తని సారవంతమైన మట్టితో ఏర్పడినవి. **ఉదా :** గంగా సింధూ మైదానము.

**2. భారతదేశ ఉత్తర మైదానాలు ఏర్పాటుకు దోహదపడిన హిమాలయ, ద్వీపకల్ప నదులను పేర్కొనండి. (AS 1అవగాహన)**

**జ.** **నదులు**

- హిమాలయ నదులు
  - గంగా → యమున, → కోసి, గండక్ చంబల్, బెల్వా, కెన్, దామోదర్ నదులు
  - సింధు → రావి → బియాస్ → సట్లేజ్ → జీలం → చీనాబ్
  - బ్రహ్మపుత్ర → ఉపనదులు → తీస్టా → లోహిత్ → దిహంగ్
- ద్వీపకల్ప నదులు
  - తూర్పువైపు ప్రహించే నదులు: గోదావరి, కృష్ణా, తుంగభద్ర, కావేరి, మహానది, పెన్నా
  - పడమరవైపు ప్రహించే నదులు: నర్మద, తపతి, మహి, సబర్మతి

**3. థార్ ఎడారి శీతోష్ణస్థితిని వివరించండి. (AS 1 అవగాహన)**

**జ.** 1) శుష్క వాతావరణం ఉంటుంది. (వర్షచ్ఛాయ ప్రాంతము)

2) వర్షపాతం తక్కువ (100 - 150 మి.మీ. మధ్య)


3) ఇసుక మైదానం ఉండి అక్కడక్కడా శిలామయమైన బోడి గుట్టలు ఉంటాయి.

4) అధిక ఉష్ణోగ్రత ఉంటుంది.

5) చెట్లు తక్కువ.

6) అంతస్థలీయ ప్రవాహాలు ఉంటాయి. **ఉదా :** లూనినది.

**4. క్రింద ఇచ్చిన పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (AS 5 ) పటనైపుణ్యం.**




**జ. ఎ) భారతదేశం మధ్య గుండా వెళ్తున్న ప్రధా అక్షాంశము ఏది ?**

కర్కటరేఖ

**బి) భారతదేశానికి పశ్చిమాన ఉన్న సరిహద్దులు ఏవి ?**

పాకిస్థాన్

**5. క్రింద ఇచ్చిన పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**




**జ. ఎ) భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజిస్తున్న పర్వతాలు ఏవి ?**

వింధ్య, సాత్పురా పర్వతాలు

**బి) భారతదేశానికి తూర్పున ఉన్న సముద్రం ఏది ?**

బంగాళాఖాతము

**6. భారతదేశములో కర్కటరేఖ పోయే రాష్ట్రాలు ఏవి ?**

**జ. 8 రాష్ట్రాలు :**

1) గుజరాత్ 2) రాజస్థాన్ 3) మధ్యప్రదేశ్ 4) ఛత్తీస్‌ఘడ్ 5) జార్ఖండ్ 6) పశ్చిమబెంగాల్ 7) త్రిపుర 8) మిజోరాం

తక్కువ దూరం ⟶ రాజస్థాన్

ఎక్కువ దూరం ⟶ మధ్యప్రదేశ్

**7. ప్రపంచంలో అతి పెద్ద ద్వీపకల్పం – సౌదీ అరేబియా. రెండవ అతి పెద్ద ద్వీపకల్పం ఇండియా 'భారతదేశాన్ని ద్వీపకల్పం' అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తాము ? (AS 1 )**

**జ.** మూడు వైపులా నీరు ఉండి ఒకవైపు భూభాగం ఉన్న భూభాగాన్నే "ద్వీపకల్పం" అంటారు.

భారతదేశానికి తూర్పున – బంగాళాఖాతం ; పడమర – అరేబియా సముద్రం ; దక్షిణం – హిందూమహాసముద్రం

ఉత్తరాన – హిమాలయ పర్వతాలు ఉన్నాయి.

కాబట్టి భారతదేశం ద్వీపకల్పం అన్న పదాన్ని ఉపయోగిస్తారు.

**8. తూర్పు మైదాన ప్రాంతాలు, పడమటి మైదాన ప్రాంతాల మధ్య పోలికలు తేడాలు ఏమిటి ?**

జ.

| పడమటి తీర మైదానము | తూర్పు తీరమైదానము |
|---|---|
| 1) రాణాఆఫ్ కచ్ నుండి మొదలయి కన్యాకుమారి వరకు (1600 కి.మీ.) ఉంటుంది. | 1) పశ్చిమ బెంగాల్ హర్ధియా నుండి ప్రారంభమై కన్యాకుమారి (1200 కి.మీ.) వరకు ఉంటుంది. |
| 2) ఈ తీర మైదానంలో నదులు – నర్మద, తపతి | 2) ఈ తీరమైదానంలో – కృష్ణ, గోదావరి, మహానది, కావేరి నదులు (డెల్టాలను ఏర్పరిచాయి) |
| 3) ఇవి చాలా సారవంతమైనవి. | 3) సారవంతమైనవి కావు. |
| 4) ఈ మైదానంలో చిల్కా, కొల్లేరు, పులికాట్ సరస్సులు ఉన్నాయి. | 4) ఈ తీరమైదానంలో లాగూన్లు, వెనుకజలాలు కలిగి ఉన్నాయి. |
| 5) వెడల్పు తక్కువ | 5) వెడల్పు ఎక్కువ. |
| 6) వ్యవసాయపరంగా వెనుకబడినవి. | 6) ఈ ప్రాంతాలు వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందాయి. |

## 4 మార్కుల ప్రశ్నలు

**I.1. ఈక్రింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.** **(AS 3 సమాచార నైపుణ్యాలు)**

జ.

| అంశము | నదులు | ప్రాంతము | ప్రత్యేకత |
|---|---|---|---|
| సింధు మైదానం | సింధు, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ | పంజాబ్, హర్యానా | రెండు నదుల మధ్య ప్రాంతాన్ని అంతర్వేది అందురు. |
| గంగా మైదానం | గంగా, యమున, సోన్, కోసి | ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా | గగ్గర నది నుంచి తీస్థానది వరకు విస్తరించి ఉంది. |
| బ్రహ్మపుత్ర మైదానం | బ్రహ్మపుత్ర | అస్సాం | తూర్పుభాగంలో |

**A) సింధు మైదానము ఏ నదుల వల్ల ఏర్పడింది ?**

**జ.** సింధు దాని ఉపనదుల వల్ల

**B) బ్రహ్మపుత్ర మైదానము ఏ భాగంలో ఏర్పడింది ?**

**జ.** తూర్పు భాగంలో

**C) ఉత్తరప్రదేశ్‌లో ఉన్న మైదానము ఏది ?**

**జ.** గంగా మైదానము

**D) రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమంటారు ?**

**జ.** అంతర్వేది

**2. ఈక్రింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. (సమాచారనైపుణ్యాలు) (AS 3)**

| క్రమ సంఖ్య | విషయం | వివరణ |
|---|---|---|
| 1. | మధ్య ఉన్నత భూములు | – గంగా మైదానానికి దక్షిణాన నర్మనదా నదికి ఉత్తరాన ఉన్నది.<br>– మధ్య ఉన్నత భూములు రెండు భాగాలు<br>మాళ్వా పీఠభూమి (పశ్చిమం)<br>చోటానాగపూర్ పీఠభూమి (తూర్పువైపు) |
| 2. | దక్కన్ పీఠభూమి | – నర్మద నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకరపు ప్రాంతము.<br>దక్కన్ పీఠభూమి – రెండు భాగాలు<br>పశ్చిమ కనుమలు<br>– 1600 కి.మీ.<br>– ఎత్తైన కొండ అనైముడి (2695 మీ)<br>తూర్పు కనుమలు<br>– 1200 కి.మీ.<br>→ అరోమక్కడ |

**A. గంగా మైదానానికి దక్షిణా, నర్మదనదికి ఉత్తరాన విస్తరించినది ఏది?**

**జ.** మధ్య ఉన్నత భూములు

**B. పశ్చిమ కనుమలలో ఎత్తైన శిఖరము ఏది ?**

**జ.** అనైముడి (2695 మీ)

**C. దక్కన్ పీఠభూమి ఏ ఆకారంలో ఉంది ?**

**జ.** త్రిభుజాకారం

**D. ఉత్తర భారతదేశంలో పశ్చిమం వైపు విస్తరించిన పీఠభూమి ఏది ?**

**జ.** మాళ్వా పీఠభూమి

**3. హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి ?**

**(AS 4 సమాచార నైపుణ్యాలు)**

**జ.** 1) హిమాలయాల వల్ల శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది.

2) చల్లటి గాలులను అడ్డుకుంటాయి. హిమాలయాలు లేకపోతే ఉత్తరప్రాంతంనుంచి తీవ్ర చలిగాలులు వీచేవి.

3) ఋతుపవనలు ఉండేవి కావు.

4) జీవనదులు ఉండేవికావు.

5) సారవంతమైన మైదాన ప్రాంతాలు ఏర్పడేవి కావు (హిమాలయనదులు కారణం)

6) ఉత్తర ప్రాంతము పొడిగాఉండేది.

7) వేసవి విడిది ప్రాంతాలు ఉండేవి కావు. (సిమ్లా, నైనిటాల్, ముస్సోరి)

8) భారతదేశం ఉష్ణమండల ఎడారిగా మారిపోయేది.

**4. "భారతీయులు నివసించే భూభాగంలో భౌగోళిక స్వరూపాలలో ఎంతో వైవిధ్యత ఉంది."**

**పై వ్యాఖ్యముపై నీ అభిప్రాయమేమి ?**

**జ.** 1) భారతదేశం హిమాలయాల నుంచి ప్రవహిస్తున్నాయి.

2) కొన్ని నదులు పశ్చిమ కనుమలలో పుట్టి వర్షాధారనదులతో సాగుచేయబడుతున్నాయి.

3) కొన్ని ప్రాంతాలలో సారవంతమైన మైదానాలు ఉన్నాయి.

4) మరికొన్ని ప్రాంతాలలో పీఠభూమి, కొండలతో ఉంది.

**5. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి ?** **(AS 6)**

**జ.** 1) మధ్య ఆసియా నుండి వీచే చల్లటిగాలుల నుండి పంటలకు నష్టం వాటిల్లకుండా చేస్తున్నాయి.

2) వర్షాలు రావడానికి హిమాలయాలే కారణం.


3) హిమాలయాల్లో పుట్టే జీవనదుల వల్ల సంవత్సరంలో అన్ని పంటపొలాల్లో కూడ నీరు సమృద్ధిగా అందివున్నాయి.

4) ఒండ్రు నేలలు ఏర్పడటానికి హిమాలయనదులే కారణం.

5) హిమాలయాలు లేకుంటే కరువులు ఏర్పడేవి.

**6. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి.** **(AS 5)[Mapping Skills]**

**5M**



జ. **A)** 1) చోటానాగపూర్ పీఠభూమి

2) లక్షదీవులు

3) థార్ఎడారి

4) కాంచనగంగ

5) పశ్చిమ కనుమలు

**B)** 1) అనైముడి

2) కర్కటరేఖ పోయే ప్రాంతము

3) మాల్వా పీఠభూమి

4) అండమాన్ నికోబార్ దీవులు

5) వింధ్యపర్వతాలు

**C)** 1) కారకొరం శ్రేణి 2) ఆరావళి పర్వతాలు 3) తూర్పు కనుమలు 4) నర్మద నది 5) న్యూఢిల్లీ

**D)** 1) ఆజ్మీర్ 2) సాత్పుర పర్వతాలు 3) అహ్మదాబాద్ 4) ఇంఫాల్ 5) ఇందిరాపాయింట్

**E)** 1) $82^1/_2$ తూర్పు రేఖాంశం పోయే మార్గము 2) సిమ్లా 3) డెహ్రాడూన్ 4) భారతదేశానికి శ్రీలంకను వేరుచేస్తున్న జలసంధి 5) చెన్నై

**III. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. గంగా మైదానం ............... నది నుండి ............ నది వరకు విస్తరించి ఉంది. **(గగ్గర, తీస్తా)**
2. భారతదేశ ప్రామాణిక రేఖాంశము ............... **($82^1/_2$ తూర్పురేఖాంశము)**
3. దేశంలో అత్యంత పొడవైన కాలువ ............... **(ఇందిరాగాంధీ కాలువ)**
4. దక్షిణ భారతదేశ చివరి ప్రాంతము ............... **(ఇందిరా పాయింట్)**
5. భారత ప్రామాణిక కాలమానం, గ్రీన్‌విచ్ ప్రామాణిక కాలానికి సమయం తేడా ...............**($5^1/_2$ గంటల ముందు)**
6. హిమాలయాల పొడవు ............... **(2,400 కి.మీ.)**
7. హిమాలయాలు ............... కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడింది. **(20)**
8. పిర్‌పంజాల్, మహాభారత పర్వత శ్రేణులు ............... శ్రేణిలో కలవు. **(నిమ్నహిమాలయాలు)**
9. సతతహరిత అరణ్యాలకు ............... శ్రేణి ప్రఖ్యాతి గాంచింది. **(నిమ్నహిమాలయాలు)**
10. మాక్‌డోక్ డింపెప్ లోయ ............... రాష్ట్రంలో కలదు. **(మేఘాలయ)**
11. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం ............... **(అనైముడి)**

12. తూర్పు కనుమల్లో ఎత్తైన శిఖరం ............... **(అరోమకొండ)**

13. లక్షదీవులు భౌగోళిక విస్తీర్ణం............... **(32 చ.కి.మీ.)**

14. భారతదేశ ప్రామాణిక రేఖాంశము ............... నగరం గుండా పోతుంది. **(అలహాబాద్)**

15. IST అనగా ......................... **(Indian Standard Time)**

16. GMT అనగా ........................... **(Greenwhich Mean Time)**

17. ఇందిరాగాంధీ కాలువ పొడవు ............... **(650 కి.మీ.)**

18. ప్రవాళాభిత్తికలలో ఏర్పడు దీవులు ............... **(లక్షదీవులు)**

19. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ............... అంటారు. **(అంతర్వేది)**

20. నార్కోడం, బారెక్ దీవులు ............... వల్ల ఏర్పడినాయి. **(అగ్నిపర్వతాల)**

## జతపరచండి.

**ఈ క్రింది వాటిని జతపరచుము ($^1/_2$ మా.)** $5 \times {}^1/_2 = 2^1/_2 M$

**1.**

| A | | B |
|---|---|---|
| i) మాక్‌డోక్ దిపెప్‌లోయ | ( ) | a) మేఘాలయా |
| ii) అంగారా | ( ) | b) అస్సాం |
| iii) సిమ్లా | ( ) | c) జమ్ముకాశ్మీర్ |
| iv) సోపాన వ్యవసాయము | ( ) | d) అరుణాచలప్రదేశ్ |
| v) పూర్వాంచల్ పర్వతాలు | ( ) | e) తమిళనాడు |
| | | f) త్రిపుర |
| | | g) మిజోరాం |
| | | h) నాగాలాండ్ |

**2.**

| A | | B |
|---|---|---|
| i) జమ్ముకొండలు | ( ) | a) మేఘాలయా |
| ii) మిష్మికొండలు | ( ) | b) అస్సాం |
| iii) కచార్ కొండలు | ( ) | c) జమ్ముకాశ్మీర్ |
| iv) పళనికొండలు | ( ) | d) అరుణాచలప్రదేశ్ |
| v) ఖాసీకొండలు | ( ) | e) తమిళనాడు |
| | | f) త్రిపుర |
| | | g) మిజోరాం |
| | | h) నాగాలాండ్ |

**3.**

| A | | B |
|---|---|---|
| i) బాబర్ | ( ) | a) థార్ ఎడారి |
| ii) టెరాయి | ( ) | b) గులకరాళ్ళతో కూడిన నేల |
| iii) త్రిభుజాకార పీఠభూమి | ( ) | c) చిత్తడి ప్రాంతము |
| iv) ఊటి | ( ) | d) దక్కన్ పీఠభూమి |
| v) లూనినది | ( ) | e) నీలగిరి పర్వతాలు |
| | | f) మాల్వా పీఠభూమి |
| | | g) ఆరావళి పర్వతాలు |
| | | h) చోటానాగపూర్ పీఠభూమి |

**4.**

| A | | B |
|---|---|---|
| i) కొంకణ్ తీరమైదానం | ( ) | a) కేరళ |
| ii) కోరమండల్ తీరమైదానం | ( ) | b) ఒడిశా |
| iii) కెనరా తీరమైదానం | ( ) | c) మహారాష్ట్ర, గోవా |
| iv) ముభార్ తీరమైదానం | ( ) | d) కర్ణాటక |
| v) ఉత్కల్ తీరమైదానం | ( ) | e) తమిళనాడు |
| | | f) పశ్చిమబెంగాల్ |
| | | g) ఆంధ్రప్రదేశ్ |
| | | h) గుజరాత్ |

**5.**

| A | | B |
|---|---|---|
| i) నార్కోడం, బారెన్ దీవులు | ( ) | a) 2004 |
| ii) ప్రవాళబిత్తిక | ( ) | b) ఆంధ్రప్రదేశ్ |
| iii) చిల్కసరస్సు | ( ) | c) అండమాన్ నికోబార్ దీవులు |
| iv) కొల్లేరుసరస్సు | ( ) | d) లక్షదీవులు |
| v) సునామి | ( ) | e) ఒరిస్సా |
| | | f) 2005 |
| | | g) తమిళనాడు |
| | | h) మాల్దీవులు |

**6.** **A** **B**

| A | | B |
|---|---|---|
| i) దొడ్డబెట్ట | ( ) | a) సిక్కిం |
| ii) ఆరోమకొండ | ( ) | b) నీలగిరి కొండలు |
| iii) అనైముడి | ( ) | c) హిమాలయ పర్వతాలు |
| iv) ఎవరెస్ట్ | ( ) | d) తూర్పు కనుమలు |
| v) కాంచనగంగా | ( ) | e) అన్నామలై కొండలు |
| | | f) పళిని కొండలు |
| | | g) ఆరావళి పర్వతాలు |
| | | h) ఉత్తరాఖండ్ |

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | c | e | d | a | b |
| 2. | c | d | b | e | a |
| 3. | b | c | d | e | a |
| 4. | c | e | d | a | b |
| 5. | c | d | e | b | a |
| 6. | b | d | e | c | a |

# 2. అభివృద్ధి భావనలు

**I. లక్ష్యాత్మక ప్రశ్నలు**

1. మానవాభివృద్ధి పరిణామక్రమం ప్రకారము పారిశ్రామికీకరణ ప్రారంభమైన కాలము

**(క్రీ.శ. 1600 శతాబ్దం/400 సం॥రాలు)**

2. భారత ప్రభుత్వము ఇటీవల తమిళనాడులో స్థాపించిన అణువిద్యుత్‌కేంద్రము గల ప్రాంతము

**(తిరుణ్వాలి జిల్లాలోని కుదంకళం ప్రాంతము)**

3. కుదంకుళం అణువిద్యుత్ కేంద్ర స్థాపన ప్రధాన ఉద్దేశ్యము **(నిరంతరం పెరుగుతున్న విద్యుదవసరాలు తీర్చడం)**

4. కుదంకళం అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించటానికి కారణం

**(ప్రజల భద్రత, రక్షణ, జీవకోపాదుల పరిరక్షణల కొరకు)**

5. ప్రజలు అవసరాలు తీర్చి, వారి ఆకాంక్షలను పూర్తిచేయడాన్ని ఇలా పేర్కొనవచ్చు ? **(అభివృద్ధి)**

6. అభివృద్ధి అనేది ఒక **(సంక్షిప్తమైన అంశము)**

7. అభివృద్ధి లేదా ప్రగతి పట్ల అందరికీ **(ఒకే రకమైన భావన ఉండదు)**

8. విభిన్న వ్యక్తులకు విభిన్నమైన అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.

9. ప్రజలు అందరూ కోరుకునేది **(క్రమం తప్పని మెరుగైన ఆదాయము)**

10. ఆదాయమే కాక అభివృద్ధి ద్వారా ప్రజలు కోరుకునే అంశాలు

**(స్వేచ్ఛ, సమానత, భద్రత, ఇతరుల నుండి గౌరవాన్ని పొందడం)**

11. అభివృద్ధి కొరకు ప్రజలు పరిగణనలోనికి తీసుకునేది **(మిశ్రమలక్ష్యాలు)**

12. దేశాలను పోల్చటానికి ముఖ్యమైన ప్రామాణికం **(వాటి ఆదాయము)**

13. జాతీయ దాయం దేనిని సూచిస్తుంది ? **(దేశం మొత్తము ఆదాయాన్ని)**

14. దేశంలోని ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి తోడ్పడేది **(నగదు ఆదాయము లేదా తలసరి ఆదాయము)**

15. దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చేది **(తలసరి ఆదాయం)**

16. ప్రపంచ బ్యాంక్ దేశాలను వర్గీకరించటానికి ఉపయోగించిన ప్రామాణికం **(తలసరి ఆదాయం)**

17. 12,6000 డాలర్ల కంటె ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలు**(అభివృద్ధి చెందిన లేదా అధిక ఆదాయం గల దేశాలు)**

18. 1,035 డాలర్ల కంటె తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు

**(వెనుకబడిన దేశాలు / తక్కువ ఆదాయపు దేశాలు)**

19. సగటు జాతీయ ఆదాయము లేదా తలసరి ఆదాయము వివిధ దేశాలను పోలుచటకు అనుకూలంగా ఉన్నా ప్రజల మధ్య అంతరాలను వెల్లడించదు.

20. ప్రజల మధ్య అంతరాలను పోల్చటానికి వీలుపడనిది **(తలసరి జాతీయాదాయము)**

21. తలసరి ఆదాయము ద్వారా తెలుసుకొనలేనిది **(ఆదాయ పంపిణీ విధానం)**

22. సమాజం డబ్బుతో కొనలేని వాటికి ఉదాహరణ **(కాలుష్యరహిత వాతావరణం)**

23. పాఠశాల విద్యా విప్లవను ప్రారంభించిన రాష్ట్రము **(హిమాచలప్రదేశ్)**

24. 2013 మానవాభివృద్ధి సూచిక ప్రకారము భారతదేశ తలసరి ఆదాయము డాలర్లలో **(3,285 డాలర్లు)**

25. ప్రపంచ మానవాభివృద్ధి సూచికలో శ్రీలంక స్థానము **(92వది)**

26. భారతదేశ పొరుగుదేశాలలో అత్యధిక ఆయుఃప్రమాణము గల దేశము **(శ్రీలంక (75 సం॥1నెల))**

27. భారతదేశపు ఆయుఃప్రమాణం 2013 లెక్కల ప్రకారం **(65 సం॥ 8 నెలలు)**

28. మానవాభివృద్ధి సూచిక భారతదేశపు స్థానము **(136వది)**

29. మానవాభివృద్ధి సూచికలో సూచించిన దేశాల సంఖ్య **(177)**

30. మానవాభివృద్ధి సూచిక చేసే సంకేతము **(ప్రజల జీవితాలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని సూచిస్తుంది)**

31. U.N.D.P. అనగా **(United Nations Development Programme – ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమము)**

32. భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై సగటున ప్రతి విద్యార్థిపై ఖర్చుచేసే మొత్తము **(1,049 రూపాయలు)**

33. హిమాచలప్రదేశ్ ప్రభుత్వము సగటున ప్రతి విద్యార్థిపై ఖర్చు చేసే మొత్తము **(2005 రూపాయలు)**

34. 2012లో అత్యధిక తలసరి ఆదాయము గల రాష్ట్రము **(పంజాబ్)**

35. పౌరసరఫరాల పంపిణీ కొరకు నిర్దేశింపబడినది **(పౌరసరఫరాల ప్రభుత్వ చౌకదుకాణం)**

## ఒక్క మార్కు పశ్నలు

**1. మనకు గల తప్పని సరి అవసరాలు ఏవి ?**

**జ.** ప్రతి ఒక్కరూ జీవించడానికి అవసరమైన కూడు, గూడు, గుడ్డతో పాటు స్వేచ్ఛ, సమానత్వము, భద్రత, ఇతరుల నుండి గౌరవభావము వంటివి తప్పనిసరి అంశాలుగా గుర్తించవచ్చు.

**2. అభివృద్ధి అంటే ఏమిటి ?**

**జ.** మానవుని యొక్క అవసరాలను, ఆంక్షలను తీర్చడమే అభివృద్ధి.

**3. అభివృద్ధి భావనను వివరింపుము.**

**జ.** అభివృద్ధి భావన చాలా క్లిష్టమైనది. అభివృద్ధి పట్ల అందరికీ ఒకే రకమైన భావన లేదా అభిప్రాయము ఉండకపోవచ్చు. విభిన్నమైన వ్యక్తులకు విభిన్నమైన అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు. ఒకరికి అభివృద్ధి అయినది మరొకటి అభివృద్ధి కాకపోవచ్చు. ఉదా : పారిశ్రామికులు విద్యుత్తు కొరకు ఆనకట్టలు కోరితే, వాటివల్ల ముంపునకు గురై నిర్వాసితులైన వారు వాటిని వ్యతిరేకించి చిన్న చిన్న చెక్‌డ్యామ్‌లను కోరవచ్చు.

**4. తలసరి ఆదాయం అనగానేమి ?**

**జ.** మొత్తము దేశములోని ప్రజలందరి ఆదాయాన్ని, ఆ దేశ జనాభాతో భాగించగా వచ్చేది తలసరి ఆదాయము. దీనినే సగటు ఆదాయం అని కూడా పిలుస్తారు.

$$\text{తలసరి ఆదాయము} = \frac{\text{జాతీయాదాయము}}{\text{జనాభా}}$$

**5. అక్షరాతస్యత శాతం అంటే ఏమిటి ?**

**జ.** 7 సం॥రాలు అంతకుమించిన వయస్సు వాళ్ళతో ఎంతమందికి చదవడం, వ్రాయడం వస్తుందో తెలియజేయునది అక్షరాస్యత శాతము.

**6. శిశు మరణాల రేటు అనగానేమి ?**

**జ.** సజీవంగా పుట్టన ప్రతి వెయ్యిమంది పిల్లలలో సంవత్సరము పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియజేసే సంఖ్యను శిశుమరణాల రేటు అంటారు.

**7. నికర హాజరు శాతమును వివరింపుము.**

**జ.** 6 నుండి 17 సం॥రాల మధ్య వయస్సు గల పిల్లల్లో బడికి హాజరు అవుతున్న వారి సంఖ్యను శాతము రూపంలో తెలియజేయునది నికర హాజరు శాతము.

**8. I.M.R. ను విస్తరించుము.**

**జ.** Infant Mortality Rate (శిశుమరణాల రేటు)

**9. దేశాల అభివృద్ధిని కొలవడంలో వచ్చిన మార్పులు ఏవి ?**

**జ.** దేశాల అభివృద్ధిని కొలవడానికి మొదట్లో సగటు ఆదాయాన్ని కొలమానంగా ఉపయోగించేవారు. కాని ఇటీవల అభివృద్ధిని అంచనా వేయుటకు సగటు ఆదాయంతో పాటు ఆరోగ్యము, విద్య సౌకర్యాలు, రవాణా, మరియు ఇతర ప్రజా అవసరాలను ప్రామాణికంగా తీసుకొంటున్నారు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. ఏ దేశానికైనా అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉండాలి ?**

**జ.** 1. అభివృద్ధి అనేది వివిధ గమ్యాల మిశ్రమము.

2. ప్రతిదేశం యొక్క అభివృద్ధి లక్ష్యము అన్ని రంగాలలో స్వయం సమృద్ధిని సాధించి, అధికోత్పత్తులను సాధించడం

3. ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి

4. ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించి, స్వేచ్ఛ, సమానత్వము, భద్రతను సాధించాలి.

5. పేదరికం, నిరుద్యోగము, నిరంతర ధరల పెరుగుదల, ప్రాంతీయ అసమానత్వము వంటి సమస్యలను అధిగమించి పురోగతి సాధించాలి.

**2. అభివృద్ధి పట్ల వివిధ వ్యక్తులలో విభిన్న భావనలు ఎందుకు ఉంటాయి ?**

**జ.** దేశంలో నివసించే వ్యక్తుందరికి ఒకే రకమైన అభివృద్ధి భావనలు ఉండవు. అందుకు ప్రధాన కారణాలు :

1. అందరూ ఒకే రకంగా ఆలోచించక పోవడము.
2. వ్యక్తుల జీవన పరిస్థితులు వేరువేరుగా ఉండటము.
3. ప్రజల అవసరాలు, ఆకాంక్షలను బట్టి అభివృద్ధి భావనలు మారుతూ ఉంటాయి.
4. ఎక్కువ మందికి ఆమోదయోగ్యమైన, మరియు సామాజిక ప్రయోజనమును దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి భావనలు రూపొందించాలి.

**3. "ప్రజల అభివృద్ధి లక్ష్యాలు లేదా భావనలు వేరువేరుగాను, పరస్పర విరుద్ధంగా ఉంటాయి" వ్యాఖ్యానించండి.**

**జ.** అభివృద్ధి పట్ల విభిన్న వ్యక్తులకు విభిన్నమైన భావనలు ఉంటాయి. చివరి భావన మరియొకరికి అంగీకారము కాకపోవచ్చు. అందువలన ఒక్కొక్కప్పుడు అభివృద్ధి భావనలు పరసపర విరుద్ధంగాను ఉంటాయి. **ఉదా :** పారిశ్రామిక వేత్తలు విద్యుత్తు ఉత్పాదనకై ఆనకట్టలు కావాలని కోరుకుంటే, ఆ ప్రాంతంలో నివసించే వారు, వారి భూములకు సరియైన నీటి సరఫరా ఉండి మంచి పంటలు పండేవిధంగా ఉండి ముంపుకోతకు గురి అయి నిర్వాసితులు కాకుండా ఉండాలని కోరుకుంటారు. అందువల్ల వారితో పరస్పర విరుద్ధ భావనలు ఏర్పడతాయి.

**4. "అభివృద్ధికి సగటు ఆదాయము ముఖ్యమైన ప్రామాణికము" అని ఎలా చెప్పగలవు ?**

**జ.** 1. దేశాల ఆదాయాన్ని ఆధారంగా చేసుకొని వివిధ దేశాల అభివృద్ధిని పోల్చడం జరుగుతుంది.

2. దేశాల యొక్క సగటు ఆదాయము లేదా తలసరి ఆదాయం ఆధారంగా దేశాలను అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలుగా విభజించడం జరుగుతుంది.
3. సగటు ఆదాయం అనేది పోల్చుటకు సరిపోతుంది కాని ప్రజల మధ్య ఆదాయ పంపిణీ ఎలా వుంది? అనే విషయాన్ని ఖచ్చితంగా అంచనా వేయలేము.
4. దేశ తలసరి ఆదాయం పెరిగినంతమాత్రాన, ప్రజలందరూ అభివృద్ధి చెందారనడం సహేతుకం కాదు. ప్రజలందరి అభివృద్ధిని అంచనావేయుటకు గాను ఆదాయంతో పాటు, ఇతర ఆఅంశాలైన విద్య, వైద్య, ఆరోగ్య, పరిస్థితులు, రవాణా విద్య, వైద్య, ఆరోగ్య పరిస్థితులు, రవాణా, విద్యుత్తు, గృహనిర్మాణము పనులు, ప్రజా అవసరాలకు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి.

**5. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నివేదిక 2012 ప్రకారం ఆదాయాన్ని బట్టి దేశాల విభజనను వివరించండి.**

**జ.** 1. ప్రపంచ బ్యాంకు నివేదిక – 2012 ప్రకారము వివిధ దేశాల అభివృద్ధిని అంచనావేయుటకు తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవడం జరిగింది.

2. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ దేశాలను మూడు వర్గాలుగా విభజించడం జరిగింది.
3. సం॥రానికి 12,600 అమెరికన్ డాలర్ల కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలకు ధనిక దేశాలు లేదా అభివృద్ధి చెందిన దేశాలుగా గుర్తించారు.

4. సం॥రానికి 1035 అమెరికన్ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను పేదదేశాలు లేదా అభివృద్ధి చెందని వెనుకబడిన దేశాలుగా గుర్తించటం జరిగింది.

5. సం॥రాని ఆదాయం 1035 నుండి 12,600ల అమెరికన్ డాలర్ల మధ్య తలసరి ఆదాయం ఉన్న దేశాలకు మధ్య ఆదాయ దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పేర్కొన్నారు.

**6. క్రింది పట్టికను పరిశీలించి వ్యాఖ్యానించండి.**

| రాష్ట్రం | తమిళనాడు | ఆంధ్రప్రదేశ్ | పశ్చిమబెంగాల్ | అస్సాం |
|---|---|---|---|---|
| 2009-10 సం॥లో చౌకదుకాణాల ద్వారా లబ్ది పొందే జనాభా | 53 | 33 | 11 | 6 |

**జ.** 1. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయము తక్కువగా ఉండటం వల్ల వారికి కొనుగోలు శక్తి తక్కువగా ఉండి దారిద్ర్య రేఖ దిగువన ఉండడం వలన వారి జీవన పరిస్థితులను మెరుగుపరచుటకు గాను రాష్ట్ర ప్రభుత్వాలు వారికి చౌకదుకాణాల ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరా చేసి వారి అభ్యున్నతిని కోరుకుంటున్నాయి.

2. పశ్చిమబెంగాల్, అస్సాంలలో ఇందుకు భిన్నంగా తలసరి ఆదాయం అధికంగా ఉండటం వలన ప్రజలు తమ నిత్యావసర వస్తువులను బహిరంగ మార్కెట్ ద్వారా అధిక ధరలను సైతం కొనుగోలు చేయగల శక్తిని కలిగివున్నారని పై పట్టిక తెలియజేస్తుంది.

## నాలుగు మార్కుల పశ్నలు

**1. వివిధ దేశాలకు వర్గీకరించడంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి ? పై ప్రామాణికాలలో ఏదైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి.**

**జ.** 1. వివిధ దేశాలను వర్గీకరించడంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికం తలసరి ఆదాయం.

2. ప్రపంచంలోని మొత్తం 177 దేశాల తలసరి ఆదాయాలను పోల్చటం ద్వారా ప్రపంచ దేశాలు మూడు వర్గాలుగా విభజించడం జరిగింది. అవి 1) ధనిక దేశాలు 2) తక్కువ ఆదాయం గల దేశాలు 3) మధ్య ఆదాయం గల దేశాలు.

3. కాని వివిధ దేశాల అభివృద్ధిని అంచనా వేయుటకు తలసరి ఆదాయం ఒక్కటే ప్రామాణికం కాదు.

4. తలసరి ఆదాయంతో పాట శిశుమరణాల రేటు, అక్షరాస్యత శాతము, ప్రజల జీవన ప్రమాణస్థాయి, కొనుగోలు సామర్థ్యము, ఉద్యోగిత రేటు, ప్రజా అవసరాల కల్పన మొదలగునవి అభివృద్ధిని అంచనావేయుట కొరకు పరిశీలించవలసి ఉంటుంది. కేవలము తలసరి ఆదాయము మాత్రమే ప్రామాణికం కాదు.

**2. హిమాచలప్రదేశ్‌లో విద్యాభివృద్ధికి దోహదపడిన అంశాలను వివరించండి.**

**జ.** 1. తలసరి ఆదాయంతో పోలిస్తే పంజాబ్ కంటే తక్కువ స్థాయిలో ఉన్న హిమాచలప్రదేశ్ విద్యాభివృద్ధిలో మాత్రము మెరుగైన స్థానాన్ని కలిగి వుంది.

2. ఇందులో తోడ్పడిన ప్రధాన అంశాలు :

a) ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటుచేసి అందరికీ ఉచిత ప్రాథమిక విద్యను నిర్బంధముగా అందించటం వల్ల ప్రతి ఒక్కరికి విద్యా చేరువైంది.

b) ప్రభుత్వము పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి మొదలగు సౌకర్యాలను కల్పించి, కాలానుగుణంగా సదుపాయాలను మెరుగుపరచి విస్తరింపజేస్తూ ఉంది.

c) అవసరమైన చోట మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేసి ఎక్కువ మంది ఉపాధ్యాయులను ఏర్పాటుచేసింది.

d) దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి విద్యార్థిపైన సగటున 1049రూపాయలు ఖర్చు పెడుతుండగా హిమాచలప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి 2005 రూపాయల సగటున ప్రతి విద్యార్థిపై ఖర్చుపెట్టి తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా చేసింది.

e) అంతేగాక ప్రభుత్వము విద్య ఆవశ్యకతను గురించి విస్తృతంగా ప్రచారం చేసి బాలికా విద్యను ప్రోత్సహించినది.

f) లింగ వివక్షత లేకండా చేసి స్త్రీ, పురుషులకు సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం వలన ఎక్కువ మంది మహిళలు ఉద్యోగ అవకాశాలను పొందగలిగారు.

g) ప్రతి మహిళ విద్య హక్కు ప్రాముఖ్యతను గమనించి తమ సంతానానికి మెరుగైన విద్యను అందించుటకు ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది. ఫలితంగా హిమాచలప్రదేశ్‌లో విద్యాభివృద్ధి మెరుగ్గా ఉండడానికి కారణమయ్యింది.

**3. మానవాభివృద్ధిని కొలవడాకి ఏఏ అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలో చర్చించండి.**

**జ.** మానవాభివృద్ధిని కొలవడానికి గాను పరిగణించవలసిన అంశాలలో ముఖ్యమైనవి :

1. తలసరి ఆదాయములో పెరుగుదల
2. మెరుగైన జీవన ప్రమాణస్థాయి
3. అక్షరాస్యత శాతంలో వృద్ధి
4. విద్య, వైద్య, ఆరోగ్య సౌకర్యాల కల్పన
5. ఉద్యోగ అవకాశాలు
6. పారిశుద్ధ్యము – పరిశుభ్రత
7. ధరల స్థాయి లేదా ప్రజల కొనుగోలుశక్తి స్థాయిలో పెరుగుదల
8. ప్రజాపంపిణీ వ్యవస్థ
9. సామాజిక అవసరాల కల్పన మొ॥గు అంశాలతో పాటు స్వేచ్ఛ, సమానత్వము, భద్రత, ఇతరుల నుండి గౌరవాన్ని పొందడం వంటి సామాజిక అంశాలలో పురోగతి సాధించినపుడు మాత్రమే మానవాభివృద్ధి స్థాయి పెరుగుతుందని చెప్పవచ్చు.

**4. సగటును ఎందుకు ఉపయోగిస్తాము ? దీనిని ఉపయోగించటంలో ఏమైనా పరిమితులున్నాయా? ఉదాహరణలతో విశ్లేషించండి ?**

**జ.** 1. సమిష్టి దత్తాంశము నుండి వ్యక్తిగత స్థాయిని అంచనావేయుటకు తోడ్పడునది సగటు లేదా సరాసరి.

2. సాధారణంగా "సగటు" అన్నది పరీక్షా ఫలితాలను, వివిధ పరిశ్రమల ఉత్పత్తి స్థాయిని, లాభాలకు అంచనావేసి ఇతర అంశాలతో పోల్చుటకు ఉపయోగపడుతుంది.

3. దేశాల అభివృద్ధిని అంచనా వేయుటకు ఆయా దేశాల తలసరి ఆదాయాలను పోల్చడం ద్వారా జరుగుతుంది.

4. అయితే 'సగటు ఆదాయము' పోల్చుటకు ఉపయోగకరంగా ఉన్నప్పటికి అది ప్రజల మధ్య గల అంతరాలకు వెల్లడించదు.

5. ఉదాహరణకు ఒక దశాబ్దం క్రితము భారతదేశము తక్కువ ఆదాయ దేశాల జాబితాలో ఉండేది. కాని తలసరి ఆదాయం వేగంగా పెరగటటంతో దాని స్థానము మెరుగుపడింది.

కనుక, సగటును ఆధారంగా చేసుకొని ఇతర దేశాల అభివృద్ధితో పోల్చుటకు ఉపయోగపడుతుంది.

**5. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు ఎందుకు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు ? చర్చించండి.**

**జ.** 1. తల్లిదండ్రులు బాలురకంటే బాలిక లచదువుకు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఇందుకు ప్రధాన కారణము లింగ వివక్షత.

2. బాలురు వారసత్వానికి మరియు వంశ అభివృద్ధికి తోడ్పడతారని తల్లిదండ్రులకు నమ్మకము.

3. వివాహ వ్యవస్థననుసరించి స్త్రీలు వారి భర్త కుటుంబంతోనే వుండాలి. అందువలన బాలికల తల్లిదండ్రులు మో విద్యకోసం తక్కువ శ్రద్ధ చూపిస్తారు.

4. బాగా చదివిన అమ్మాయికి ఆమెకంటే ఎక్కువ చదివిన భాగస్వామితో వివాహం చేయటం అనేది ఎక్కువ ఖర్చుతో కూడిన పని.

5. బాలికలకు తను సోదరీ, సోదరుల సంరక్షణ బాధ్యతను తల్లిదండ్రులు అప్పజెప్పటం వలన వాళ్ళు చదువుకునే అవకాశం కోల్పోతున్నారు.

6. గ్రామీణ ప్రాంతాలలో కనీస వివాహ వయస్సు కంటే ముందుగానే వివాహం జరుపుతుండడం వలన వారి చదువు మధ్యలోనే ఆపివేయడం జరుగుతుంది.

ఫలితంగా బాలికల చదువుపట్ల తల్లిదండ్రులు నిరాసక్తతను కనబరుస్తారు.

**6. ఆడవాళ్ళు ఇంటి బయట పని చెయ్యటానికి, లింగ వివక్షతకూ మధ్య గల సంబంధము ఏమిటి ?**

**జ.** 1. సాధారణంగా పిల్లల చదువు, ఆరోగ్యము, పిల్లల సంఖ్య, మొదలగు గృహ విషయాలను నిర్ణయించడంలో మగవారికి అధిక ప్రాధాన్యతను ఇస్తారు.

2. అదేవిధంగా గృహనిర్వహణ వంటి విషయాలలో ఆడవారి మాటలకు ప్రాధాన్యత ఉంటుంది.

3. కాని ప్రస్తుత ఆధునిక సమాజంలో ఈ పరిస్థితి మారుతూ ఉంది. ఇంట, బయట అన్ని విషయాలలో మగవారు ఆడవారు కలసి నిర్ణయాలు తీసుకుంటున్నారు.

4. అయినప్పటికి ఆడవారు బయట పనిచేయు ప్రదేశాలలో ఇంకా లింగవివక్షత కొనసాగుతూనే ఉంది.

5. మగవారు ఆడవారు ఒకే రకమైన పనిచేస్తున్నప్పటికి కూలీల నిర్ణయంలో ఆడవారికి తక్కువ. మగవారికి ఎక్కువ వేతనాలు చెల్లించడం జరుగుతుంది.

6. గ్రామీణ వ్యవసాయ పనులలో కూలీల నిర్ణయంలో ఈ రకమైన లింగవివక్షత ఎక్కువ.

7. పరిశ్రమలలో సైతం ఈ రకమైన వివక్షత పనుల కేటాయింపులలో మనము చూడవచ్చు.

8. సేవారంగ కార్యక్రమాలలో స్త్రీలదే పైచెయ్యిగా కనపడుతుంది. ప్రస్తుతము డాక్టర్లు, ఉపాధ్యాయులు, లాయర్లు, బ్యాంకు ఆఫీసర్లు మొదలగు సర్వీసులలో లింగవివక్షత కనపడదు.

9. కాని స్త్రీలు పనిచేసే కార్యాలయాలలో మగవారు ఆడవారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడము వంటివి ఇంకా లింగవివక్షత కారణంగా కొనసాగుతున్నాయి.

**7. విద్య హక్కు చట్టము బాలలకు మరియు మానవాభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యత ఇస్తుందో చర్చించండి.**

**జ.** 1. భారతదేశంలో పిల్లల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్యా హక్కు చట్టం 2008ని ప్రవేశపెట్టారు.

2. ఈ చట్టము ప్రకారము 6 నుండి 14 సం॥రాల లోపు పిల్లలందరికి ఉచిత, నిర్బంధ, ప్రాథమిక విద్య 1-4-2010 నుండి అమలులోకి వచ్చినది.

3. దీని ప్రకారము 14 సం॥రాల లోపు పిల్లలను పనికి పంపరాదు. వారి వారి వయస్సుకు తగిన తరగతిలో వారు విద్యను అభ్యసిస్తూ ఉండాలి. అని సూచిస్తుంది.

4. 14 సం॥రాల లోపు పిల్లలను బడిలో చేర్చుకోవడానికి ఎటువంటి రుసుములను వసూలు చేయడం కాని, పరీక్షలు నిర్వమించటం కాని చేయరాదు.

5. పిల్లలలోని అంతర్గత నైపుణ్యాలను వెలికితీయుటకు పాఠశాల ముఖ్యమైన పాత్ర పోషించాలి.

6. పిల్లలను శారీరకంగా గాని మానసికంగా గాని హింసించరాదు. మరియు ఎటువంటి వివక్షతను చూపరాదు.

7. విద్య అభివృద్ధిలో ఒక భాగం కనుక పాఠశాల వయస్సులో పిల్లలు చదువుకోవటం వలన అది మానవాభివృద్ధిని పెంచుతుంది.

**8. పట్టిక ఆధారంగా క్రింది వాక్యములను పూరించండి.**

**హిమాచలప్రదేశ్‌లో ప్రగతి**

| హిమాచలప్రదేశ్ | | | | |
|---|---|---|---|---|
| | **1993** | **2006** | **1993** | **2006** |
| 6 సం॥రాలు మించిన ఆడపిల్లల్లో 5 సం॥రాల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళని వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| 6 సం॥రాలు మించితే మగపిల్లల్లో 5 సం॥రాల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

1. ఆరు సంవత్సరాలు పైబడిన ప్రతి 100 మంది ఆడపిల్లల్లో హిమాచలప్రదేశ్‌లో 1993లో ............ ఆడపిల్లలు ప్రాథమిక స్థాయి దాటి చదివారు. **(39 మంది)**
2. 2006 నాటికి ఇది వందలో ................... చేరుకుంది. **(60 మందికి)**
3. భారతదేశం మొత్తంమీద 2006లో ప్రాథమిక స్థాయి దాటి చదివిన మగపిల్లల సంఖ్య వందలో ............ మాత్రమే. **(57)**
4. భారతదేశపు సగటుతో పోలిస్తే హిమాచలప్రదేశ్‌లో 20% ఆడపిల్లలు ఎక్కువ చదువుకుంటున్నారు.

# 3. ఉత్పత్తి - ఉపాధి

**I. ఖాళీలను పూరించండి.**

1. ఉత్పత్తితో సమానంగా సేవారంగంలో ఉపాధి ............ **(పెరగలేదు)**
2. ............ రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చెయ్యరు. **(సేవా)**
3. ................ రంగంలోని కార్మికులను ఉద్యోగభద్రత ఉంటుంది. **(వ్యవస్థీకృత)**
4. మనదేశ కార్మికులలో ................ శాతం అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు. **(ఎక్కువ)**
5. ఎక్కువగా సహజ ప్రక్రియలనుపయోగించి ................ రంగంలో వస్తువులు ఉత్పత్తి చేస్తారు. **(ప్రాథమిక)**
6. స్థూల జాతీయోత్పత్తి అనునది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ............. మొత్తం విలువ **(అన్ని అంతిమ వస్తువుల సేవల)**
7. 2009-10 స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా ................ **(20-30 శాతం మధ్య)**
8. ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా .................. రంగాలుగా విభజించబడింది. **(మూడు)**
9. G.D.P. ని విస్తరించుము. .......................... **(స్థూల దేశీయోత్పత్తి (Gross Domestic Project))**
10. వ్యవసాయం పరిశ్రమలు సేవలు అను మూడు రంగాల ఉత్పత్తి కలిపితే .............. వస్తుంది. **(G.D.P.)**
11. వ్యాపారం వాణిజ్యం .............. రంగానికి ఉదాహరణ. **(సేవా)**
12. గనులు అడవులు ............... రంగం. **(ప్రాథమిక)**
13. ఇప్పటికీ .................. ప్రధాన ఉపాధి రంగం. **(ప్రాథమిక (వ్యవసాయరంగం))**
14. కొరియర్ బాయ్ ............. రంగానికి చెందిన వారు. **(సేవా)**
15. టైర్లు ................. వస్తువులు. **(మాధ్యమిక)**
16. మనదేశంలో .................. కార్మికులు వ్యవస్థీకృతరంగంలో పనిచేసారు. **(8%)**
17. మనదేశంలో ............ కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో పనిచేసారు. **(92%)**
18. ............ రంగంలో ఉపాధి పెరిగితే అభివృద్ధి జరిగినట్లుగా ఉత్పాదక కార్యక్రమాలలో పనిచేస్తున్నారు. **(వ్యవస్థీకృత)**
19. 2011 జనాభా లెక్కల ప్రకారం 120 కోట్ల జనాభాలో ............ మంది ఉత్పాదక కార్యక్రమాలలో పనిచేస్తున్నారు. **(46 కోట్ల)**
20. 1972-73 - 2009-10 మధ్య G.D.P.లో వ్యవసాయ రంగం వాటా ................ **(గణనీయంగా క్షీణించింది)**
21. కంటికి కనబడని అల్ప ఉపాధిని ................ నిరుద్యోగం అంటారు. **(ప్రచ్ఛన్న)**

22. ........... నిరుద్యోగం లోని వారు వేరే పనులకు వెళ్ళినా పోయినా ముందున్న ఉత్పత్తిలో మార్పు ఉండదు. **(ప్రచ్ఛన్న)**

23. గత 50 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన దేశాలలో ........... రంగానికి ప్రాధాన్యత పెరుగుతున్నది. **(సేవా)**

24. స్త్రీ పురుషుల నిష్పత్తిలో పోలిస్తే స్త్రీలు .............. & ............. రంగాలలో కొద్ది శాతం మాత్రమే ఉపాధి పొందారు. **(పారిశ్రామిక, సేవా)**

25. వ్యవస్థీకృత రంగంలో ఉపాధి అవకాశాలు ............ పెరుగుతున్నాయి. **(నిదానంగా)**

26. భారత్‌లో గ్రామీణ ప్రాంతాలలోని ................... కుటుంబాలు సన్న చిన్నకారు రైతులకిందికి వస్తాయి. **(80%)**

27. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవస్థీకృత రంగం వాటా ............ **(50%)**

28. స్థూల జాతీయోత్పత్తిలో అవ్యవస్థీకృత రంగం వాటా ............. **(50%)**

29. సేవారంగంలో ఉత్పత్తి 14 రెట్లు పెరిగింది. కానీ ఉపాధి మాత్రం .......... రెట్లు పెరిగింది. **(5)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. స్థూల, జాతీయోత్పత్తి అనగానేమి ?**

**జ.** ఒక సంవత్సర కాలంలో ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేసిన అంత్య వస్తుసేవల విలువను స్థూల జాతీయోత్పత్తి అందురు.

**2. ప్రాథమిక రంగం అని దేనిని అంటారు ?**

**జ.** ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్ర వహించే వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులు మొదలైన వాటిని ప్రాథమిక రంగం అంటారు.

**3. ద్వితీయ రంగం అనగానేమి ?**

**జ.** యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయటం, అనగా చిన్న చిన్న మధ్యతరహా, భారీపరిశ్రమలున్న ద్వితీయ రంగంగా పిలవబడతాయి.

**4. వ్యవస్థీకృత రంగం అనగానేమి ?**

**జ.** ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి ఉపాధి అవకాశాలు స్థిరత్వం. క్రమబద్ధమైన విధానాలు గల రంగాన్ని వ్యవస్థీకృత రంగం అంటారు. **ఉదా :** భారీ పరిశ్రమలు.

**5. అవ్యవస్థీకృత రంగం అనగానేమి ?**

**జ.** ఉద్యోగాలలలో కానీ, జీతాలలో కానీ ఒక నియమిత పద్ధతి లేని కార్మికులు కర్షకులు ఉంటే చిన్న చిన్న సంస్థలుండే రంగాన్ని అవ్యవస్థీకృత రంగం అంటారు. **ఉదా :** చేనేత పరిశ్రమ, బీడీ పరిశ్రమ.

**6. ఆర్థిక సంవత్సరం అనగానేమి ?**

**జ.** ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి మార్చి 31 వరకు ఉన్న 12 నెలల కాలాన్ని ఆర్థిక సంవత్సరం అంటారు.

**7. సేవలెన్ని రకాలు ? అవి ఏవి ?**

**జ.** సేవలలో మూడు రకాలు కలవు.

అవి : 1. ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు

2. ఆర్థిక, భీమా, స్థిరాస్తి సేవలు

3. వ్యాపారం, హోటల్స్, రవాణా ప్రసారాలు

**8. ఏ మూడు రంగాల ఉత్పత్తి కలిసే స్థూల జాతీయోత్పత్తి వస్తుంది ?**

**జ.** వ్యవసాయం, పరిశ్రమలు సేవలు లేక ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల ఉత్పత్తి కలిపితే స్థూల జాతీయోత్పత్తి వస్తుంది.

**9. సేవారంగం అనగానేమి ?**

**జ.** వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువులు ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవులు అందించే కార్యకలాపాలు, సేవారంగంగా పిలవబడతాయి.

**10. ప్రచ్ఛన్న నిరుద్యోగం అనగానేమి ?**

**జ.** అందరూ పనిచేస్తున్నట్లు ఉంటుంది కానీ ఎవ్వరికీ తమ పూర్తి సామర్థ్యానికి తగినట్లుగా పని ఉండటం లేదు. ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనబడదు. అందుకే దీనిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు.

**11. అల్ప ఉపాధి అనగానేమి ?**

**జ.** వ్యక్తుల నైపుణ్యాలకు, సామర్థ్యాలకు తగినట్లుగా పని దొరకని స్థితిని అల్ప ఉపాధి అంటారు.

**12. అంత్య వస్తువులు అని వేటినంటారు. ఉదాహరణలిమ్ము.**

**జ.** వినియోగానికి సిద్ధంగా ఉన్న వస్తువులను అంత్యవస్తువులు అంటారు. **ఉదా :** పెన్ను, బకెట్, కారు, బిస్కెట్.

**13. మాధ్యమిక వస్తువులు అని వేటినంటారు ? ఉదాహరణలిమ్ము.**

**జ.** వినియోగ వస్తువుల తయారీకి ఉపయోగించు వస్తువులను మాధ్యమిక వస్తువులు అంటారు. **ఉదా :** ప్లాస్టిక్, గోధుమపిండి.

**14. వ్యవస్థీకృత రంగం అనుసరించు నియమ నిబంధనలు ఏ చట్టాలలో లేనివి ?**

**జ.** 1. కర్మాగారాల చట్టం 2. కనీస వేతన చట్టం 3. దుకాణాల సంస్థల చట్టం.

**15. వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగులకు గల సౌకర్యాలు ఏవి ?**

**జ.** 1. ఉద్యోగభద్రత 2. నిర్ధారిత గంటల పని 3. అదనపు పనికి అదనపు వేతనం 4. సెలవులు, సదుపాయాలు, భవిష్యత్ నిధి.

**16. ఉత్పత్తి ప్రక్రియలో సహాయపడే సహజ వనరులేవి ?**

**జ.** 1. భూమి, 2. నీరు, 3. ఖనిజాలు, 4. అటవీ సంపద

**17. నిరుద్యోగం అనగానేమి ?**

**జ.** అమలులో ఉన్న వేతనాలకు అంగీకరించి పనిచేయడానికి సిద్ధపడినప్పటికీ పని దొరకని పరిస్థితిని నిరుద్యోగం అందురు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. వేరుగా ఉన్న దానిని గుర్తించండి. కారణం చెప్పండి. (AS 1)**

**అధ్యాపకుడు, నర్సు, గని కార్మికుడు, న్యాయవాది**

**పోస్టుమ్యాన్, చెప్పులు కుట్టు వ్యక్తి, సైనికుడు, పోలీసు.**

**జ.** గని కార్మికుడు ప్రాథమిక రంగానికి చెందినవారు. మిగిలిన ముగ్గురూ సేవారంగానికి చెందినవారు.

చెప్పులు కుట్టు వ్యక్తి ఇతడు అవ్యవస్థీకృత రంగానికి చెందుతాడు.

మిగిలిన ముగ్గురూ ప్రభుత్వ రంగంలో వ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు.

**2. క్రింది పట్టిక భారతదేశంలో 1972-73 లోనూ తిరిరి 2009 - 10 అంటే 37 ఏళ్ళ తర్వాత ఏ రంగంలో ఎంతమంది ఉపాధి పొందుతున్నారో తెలియజేస్తుంది. (AS 2)**

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|
| **1972-73** | **74%** | **11%** | **15%** |
| **2009-10** | **53%** | **22%** | **25%** |

**పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పులు ఏవి ?**

**జ.** పై పట్టిక ద్వారా 1972-73 నుంచి 2009-10 మధ్య అనగా దాదాపు 37 సం॥లు ఉపాధిలో వచ్చిన మార్పులు తెలుస్తున్నాయి.

1. వ్యవసాయరంగంలో ఉపాధి పొందిన వారి శాతం 21% తగ్గింది.
2. ద్వితీయరంగంలో ఉపాధి పొందిన వారి శాతం 11% పెరిగింది.
3. తృతీయ రంగంలో ఉపాధి పొందిన వారి శాతం 10% పెరిగింది.
4. ప్రాథమిక రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం, ద్వితీయ తృతీయ రంగాలలో ఉపాధి అవకాశాలు పెరగటం ఆర్థికాభివృద్ధికి సూచిక.

**3. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలేవి ? (AS 1)**

**జ.** ఆర్థిక వ్యవస్థలోని వివిధ కార్యకలాపాలను 3 రంగాలుగా విభజింపవచ్చును. అవి :

ఉదాహరణలు :

1. ప్రాథమిక రంగం - వ్యవసాయం, పశుపోషణ గనుల త్రవ్వకం.
2. ద్వితీయ రంగం - అన్ని రకాల పరిశ్రమలు
3. తృతీయ రంగం లేక సేవారంగం - బ్యాంకులు, రైల్వేలు, దేశరక్షణ, విద్య, వైద్యం.

**4. సేవలలోని వివిధ రకాలను ఉదాహరణలతో వివరించుము. (AS 1)**

**జ.** సేవలలో రకాలు 3.

అవి :

**1. ప్రజా, సామాజిక వ్యక్తిగత సేవలు :**

**ఉదా :** దేశరక్షణ, విద్య, వైద్యం, ప్రసార మాధ్యమాలు.

**2. ఆర్థిక భీమా స్థిరాస్తి సేవలు :**

**ఉదా :** బ్యాంకులు, పోస్టాఫీసు పొదుపు ఖాతాలు, జీవిత భీమా.

**3. వ్యాపారం, హోటల్స్, రవాణా :**

**ఉదా :** రైల్వేలు, ఓడరేవులు, T.V. Internet, Cell Phone etc.

**5. పట్టణాలలో ఉపాధి కల్పించు మార్గాలేవి ? (AS 1)**

**జ.** 1. ప్రభుత్వం వివిధ పథకాలను రూపొందించి అమలు చేయాలి.

**ఉదా :** S.H.G, TRVSEM

2. స్వయం ఉపాధి ప్రోత్సాహకాలు ఉండాలి.

**ఉదా :** పన్ను మినహాయింపు

3. చిన్న అల్ప మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

**ఉదా :** పరపతి సౌకర్యం, లైసెన్స్ వగైరా.

4. విద్యావిధానం నిపుణత, నాణ్యత గల మానవ వనరులను తయారుచేసేదిగా ఉండాలి.

**ఉదా :** Vocational Courses.

5. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ మద్దతు కల్పించాలి.

**ఉదా :** కనీస వేతన చట్టం అమలు చేయాలి.

**6. క్రింద తెల్పిన వృత్తుల వారిని ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల క్రింద వర్గీకరించండి. (AS 3)**

1. పూల సాగు చేయువారు 2. వ్యోమగామి 3. అగ్గిపెట్టెల కర్మాగారంలో పనిచేయువారు 4. పాలు అమ్మువారు

**జ.**

| S.No. | వృత్తి | రంగము |
|---|---|---|
| 1. | పూలుసాగు చేయుట | ప్రాథమిక |
| 2. | వ్యోమగామి | తృతీయ సేవా |
| 3. | కర్మాగారంలో పని | ద్వితీయ |
| 4. | పాల ఉత్పత్తి | ప్రాథమిక |

**7. అవ్యవస్థీకృత రంగ కార్మికులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు ?**

**జ.** 1. వీళ్ళకు వేతనాలు తక్కువ. న్యాయమైన వేతనాలు కావాలి.

2. ఈ కార్మికులు దోపిడీకి గురి అగుచున్నారు. కనుక వీరికి రక్షణ భద్రత కావాలి.

3. పని ఎక్కువ వేతనం తక్కువగా ఉంటుంది.

4. అనారోగ్యాలకు గురైనప్పుడు సెలవులు ఉండవు.

5. కార్మికుల జీవన ప్రమాణస్థాయి తక్కువగా ఉంటుంది.


6. మురికివాడలలో నివసిస్తూ, తమ వారికి సరైన సౌకర్యాలు అందించలేకపోతున్నారు.

## నాలుగు మార్కుల ప్రశ్నలు


**I**

**1.** **మూడు రంగాలలో ఉపాధి వాటా**

**1972–73లో ఉపాధి**





**2009–10లో ఉపాధి**





**II**

**మూడు రంగాలలో G.D.P. వాటా**

**1972–73**




**2009–10**




**1. 'పై' చార్టులను గమనించితిరి కదా ?**

**మరి కింది పట్టిక నింపండి.** **(AS 4, AS 3)**

| రంగం | ఉపాధి % | | G.D.P % | |
|---|---|---|---|---|
| | 1972 - 73 | 2009 – 10 | 1972 – 73 | 2009 – 10 |
| వ్యవసాయం | | | | |
| పరిశ్రమలు | | | | |
| సేవలు | | | | |

జ.

| రంగం | ఉపాధి % | | G.D.P % | |
|---|---|---|---|---|
| | 1972 - 73 | 2009 – 10 | 1972 – 73 | 2009 – 10 |
| వ్యవసాయం | 74% | 53% | 42% | 17% |
| పరిశ్రమలు | 11% | 22% | 22% | 26% |
| సేవలు | 15% | 25% | 35% | 57% |

**2. భారతదేశములో ఆర్థిక వ్యవస్థ త్రివిధ రంగముల వారిగా కార్మికుల వివరాలు 2009 – 10**

జ.

| రంగం | నివాస స్థానం | | స్త్రీ పురుషులు | | |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | మొత్తం కార్మికులు |
| ప్రాథమిక | 68 | 8 | 47 | 69 | 53 |
| ద్వితీయ | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవారంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

**పట్టికను జాగ్రత్తగా గమనించితిరి కదా ? ఇక క్రింది ప్రశ్నలకు సమాధానములు కనుక్కోండి. (AS 3)**

1. వ్యవసాయ రంగంలో పనిచేయు కూలీలందరూ .............. లో నివసిస్తున్నారు. **(గ్రామాలలో)**
2. 69% ........... పనివారు ప్రాథమిక రంగంలో పనిచేస్తున్నారు. **(స్త్రీ లేదా మహిళా)**
3. పురుషులతో పోలిస్తే స్త్రీలకు ............... మరియు ........... రంగాలలో తక్కువ ఉపాధి లభించింది. **(పారిశ్రామిక, సేవా)**
4. 92% పట్టణ కార్మికులు ........... మరియు ................. రంగాలలో ఉపాధి పొందుతున్నారు. **(పారిశ్రామిక, సేవా)**

**3. భారతదేశంలోని ప్రజలు ఎక్కువమంది అవ్యవస్థీకృత రంగములోనే ఉన్నారు. ఇలాంటి వారిలో రక్షణ అవసరమైన కార్మికులు ఎవరు ? రక్షణ ఎందుకు అవసరం ? (AS 1)**

జ. 1. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులు అధికంగా గ్రామాలలోని భూమి లేని వ్యవసాయ కూలీలు, సన్న, చిన్నకారు రైతులు, కౌలుదారులు, చేనేత, కమమరం, వడ్రంగం, కంసాలి వంటి చేతి వృత్తుల వాళ్ళు.

2. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని 80 శాతం కుటుంబాలు సన్న, చిన్న చారు రైతులకిందికి వస్తాయి.

3. సన్న, చిన్నకారు రైతులకు సకాలంలో విత్తనాలు వ్యవసాయ ఋణాలు సౌకర్యాలు, గిట్టుబాటు ధరతో విక్రయ కేంద్రాలు వంటి Cold Storage సౌకర్యాలు కల్పించాలి.

4. స్త్రీ పురుష కూలీలకు పనికి తగిన వేతనం మరియు ప్రతిరోజూ పని ఉండేలా ఏర్పాట్లు ఉండాలి.

5. Agricultural Schools ద్వారా అనగా Form Schools ద్వారా పనిలో, ఉత్పాదక కార్యకలాపాల్లో, కూలీల, రైతుల నైపుణ్యాలు వ్యవసాయ అవసరాలకు తగినట్లుగా పెంచుకునేలా తీర్ఫీదు ఇవ్వాలి.

6. ఇక పట్టణ విషయానికి వస్తే భవన నిర్మాణం, Tiny industries వ్యాపారం రవాణా, ఆటోలు, రిక్షాలు, తోలువాళ్ళు, ఇళ్ళలలో పనిచేయువారు, రోజువారి కూలీలు, టైలర్లు, పళ్ళు, కూరగాయలు అమ్మువారు.

7. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని రోజువారి కూలీలకు ప్రత్యేకించి మహిళా కూలీలకు రక్షణ కావాలి. కనీస వేతన చట్టం అమలు చేయాలి.

8. ప్రచ్ఛన్నంగా ఇళ్ళలో బాల కార్మికులపై మహిళా కార్మికులపై జరుగుతున్న దురాగతాలకు అడ్డుకట్ట వేసేలా ప్రభుత్వ చట్టాలు రావాలి.

9. S.C., S.T. లకు చెందిన అధిక శాతం కార్మికులు అవ్యవస్థీకృతరంగంలో ఉంటూ అపారమైన సామాజిక వివక్షకు గురి అవుతున్నారు.

10. కార్మికుల యూనియన్లు పెంచి సమాజ అవసరాలకు తగినట్లుగా వారిని నాణ్యత, నైపుణ్యత గల మానవ వనరులుగా మార్చడానికి ప్రయత్నం చేయాలి. దీనికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి.

11. చిన్న, అతి చిన్న, పరిశ్రమలకు సరైన రాయితీ, ప్రోత్సాహకాలు పన్ను మినహాయింపు వంటి సౌకర్యాలు కల్పించాలంటే అందులో పనిచేసే కార్మికులకు తగిన వేతనాలు, సౌకర్యాలు కల్పించాలనే నిబంధన పెట్టాలి.

12. మనదేశ ఆర్థిక, సామాజికాభివృద్ధికి తద్వారా దేశ సమగ్రత, నాణ్యమైన అభివృద్ధి సాధించాలంటే అవ్యవస్థీకృత రంగ కార్మికులకు రక్షణ, మద్దతు చాలా చాలా అవసరం.

**4. వ్యవస్థీకృత రంగం, అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న కార్మికుల వారి వసతుల మధ్య భేదాలు తెల్పండి. (AS 1)**

జ.

| వ్యవస్థీకృత రంగం | అవ్యవస్థీకృత రంగం |
|---|---|
| 1. ప్రభుత్వ నియమ నిబంధనలను చట్టాలను, అనుసరిస్తాయి. | 1. ప్రభుత్వ నియంత్రణ అనేది ఉండదు. |
| 2. ఉద్యోగభద్రత, నిర్ధారిత పనిగంటలు ఉంటాయి. | 2. ఉద్యోగ భద్రత ఉండదు. అదనపు పనిగంటలు ఉంటాయి. |
| 3. అదనపు పనికి అదనంగా వేతనం, ఆర్జిత సెలవులు, అనారోగ్య తదితర సెలవులు ఉంటాయి. | 3. అలాంటి అవకాశాలు, సెలవులు ఉండవు. |
| 4. వృత్తి నైపున్యం పెంచుకునేందుకు శిక్షణ, సెమినార్లు Workshops ఉంటాయి. | 4. ఈ రంగంలో ఈ అవకాశాలు మృగ్యం |
| 5. భవిష్యనిధి, ఆరోగ్యభీమా ఉంటుంది. | 5. అలాంటివి ఉండవు. |
| 6. చక్కటి జీతాలు, అలవెన్సులు, కరువు భత్యాలు ఉంటాయి. | 6. వీరు పొందు జీతాలు కనీస అవసరాలు తీర్చు కొనడానికి మాత్రమే సరిపోతాయి. |

**5. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా ? ఎందుకో వివరించండి.**

జ. 1. ఆర్థిక కార్యకలాపాలను వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలుగా విభజించడం మన ఆయా కార్యకలాపాలను అర్థం చేసుకొని అవి సమాజానికి ఎలా ఉపయోగపడతాయి సామాజిక అవసరాలను ఎలా తీరుస్తున్నాయి? మొదలగు పోకడలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

2. ఏ రంగానికి ఎలాంటి డిమాండ్ ఉంది ఏ రంగం ఎంతమందికి ఉపాధి కల్పిస్తుంది ? G.D.P. లో ఆయా రంగాల వాటా ఎంత ? మొదలగు అంశాలను అర్థం చేసుకోవచ్చు.

3. దేశ ఆర్థికాభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చు.

4. జాతీయ ఆదాయము, తలసరి ఆదాయము మొదలైన అంశాలను గణించవచ్చు.

5. మన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, లక్షణాలు తెలుసుకోవచ్చు.

6. ఆదాయ అసమానతలు, సంపద పంపిణీలో అసమానతలు తెలుసుకొని సమసమాజ నిర్మాణానికి తోడ్పడు అభివృద్ధి చర్యలు చేపట్టవచ్చు.

7. దేశంలోని ఆర్థిక స్థితిగతులు ప్రజల జీవన ప్రమాణ స్థాయి తెలుసుకొని జాతీయ విధి విధానాల రూపకల్పన చెయ్యడంలో ఈ విభజన ఎంతో దోహదం చేస్తుంది.

8. మానవ వనరుల నాణ్యత, నిపుణత, అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గుర్తించగలిగేలా (H.R.D) చేసి తద్వారా దే దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. తగిన వ్యూహాల రూపకల్పనకు దిశానిర్దేశం చేస్తాయి.

కాబట్టి ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమైననదని చెప్పవచ్చును.

**6. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది ? కొన్ని ఉదాహరణలతో వివరించండి. (AS 1)**

జ. 1. దేశ సామాజిక ఆర్థికాభివృద్ధికి సేవారంగం ప్రాణవాయువు వంటిది.

2. ఒక ఆర్థిక వ్యవస్థకు ప్రాథమిక, ద్వితీయ రంగాలు పుష్టి నందిస్తే సేవారంగం ఆధునీకరిస్తుంది.

3. ఇతర రంగాల లాగా ఇది నేరుగా వస్తువులను ఉత్పత్తి చేయదు. కానీ వస్తూత్పత్తికి అవసరమైన సేవలను ప్రజలకు అందస్తుంది. **ఉదా :** వస్తువులను ప్రయాణీకులను రవాణా చేస్తుంది.

4. సేవారంగం ఇతర రంగాల అభివృద్ధికి పరిపూరక రంగంగా పనిచేస్తూ ఉంటుంది.

**ఉదా :** ఉత్పత్తికి అవసరమగు అవస్థాపనా సౌకర్యాలను అందించడం.

5. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే, సాగునీరు, విద్యుత్తు, పరపతి, రవాణా సౌకర్యాలు, రసాయనిక ఎరువులు కావాలి. ఇవన్నీ సేవారంగం అందిస్తుంది.

6. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలంటే యంత్ర పరికరాలు, భీమా, విద్యుత్తు రవాణా, మార్కెట్, బ్యాంకులు కావాలి. ఇవన్నీ సేవారంగం అందిస్తుంది.

7. ఇప్పుడు ఈ రంగం గ్లోబలైజేషన్‌కు దోహదపడింది. ప్రపంచాన్ని ఏకంచేసింది. ఈ రంగంలో ప్రపంచ యువతకు అవకాశాలు అద్భుతంగా ఉన్నాయి.

8. మిగతా రెండు రంగాలకన్నా ఈ రంగం ఎక్కువ ఉపాధిని ఉత్పత్తిని కలిగిస్తున్నది. అయినా ఆర్థిక వ్యవస్థలోని ఈ మూడు రంగాలు ఒకదానికొకటి పరస్పర ఆధారాలే.

❖❖❖

# 4. భారతదేశ శీతోష్ణస్థితి

## I. లక్ష్యాత్మక ప్రశ్నలు

1. శీతోష్ణస్థితి అంశాలైన ఉష్ణోగ్రత, వర్షపాతము మొదలగు అంశాలను సూచించే గ్రాఫ్‌లను ................ అంటారు. **(క్లైమటోగ్రాఫ్‌లు)**

2. భారతదేశంలోని అత్యధిక వర్షపాత ప్రాంతము ................ **(మేఘాలయలోని మాసిన్‌రాం ప్రాంతము (1134 సెం.మీ.))**

3. అత్యల్ప వర్షపాత ప్రాంతము .................. **(జైసల్మీర్ (10 సెం.మీ.))**

4. భారత్‌లో అధిక ఉష్ణోగ్రత ప్రాంతము .................. **(జైస్మర్)**

5. భారత్‌లో అల్ప ఉష్ణోగ్రత ప్రాంతము ................. **(ద్రాస్ (కాశ్మీర్))**

6. భూఉపరితల వేడిమి అధికంగా ఉండే ప్రాంతము .................... **(భూమధ్యరేఖా ప్రాఅంతము)**

7. భారతదేశము ......................... మేఖలలో ఉంది. **(శుష్క ఈశాన్య పవనాల)**

8. భారతదేశంలో జెట్ ప్రవాహాలు ఏర్డపే అక్షాంశము ............................ **(25° ఉత్తర అక్షాంశ రేఖ వద్ద గల ప్రాంతం)**

9. బంగాళాఖాతంలో వీచే ఈశాన్య ఋతుపవనాల వల్ల వర్షం అధికంగా కురిసే ప్రాంతము ............................ **(తమిళనాడులోని కోరమండల్ ప్రాంతం)**

10. ఉత్తరాది మైదానాలలో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలు ................. **(లూ పవనాలు)**

11. లూ పవనాలు వీచే ప్రాంతము .................... **(రాజస్థాన్)**

12. భారతదేశంలో అధిక వర్షపాతమును అందించే పవనాలు ....................... **(నైరుతి ఋతుపవనాలు)**

13. నైఋతి ఋతుపవనాల వల్ల లబ్ది పొందని ప్రాంతము ............ **(తమిళనాడులోని కోరమండల్ ప్రాంతం)**

14. గోదావరి, కృష్ణా, కావేరి డెల్టా ప్రాంతాలలో అల్పపీడన పరిస్థితుల కారణంగా ఏర్పడేవి ...................... **(తుఫానులు, వాయుగుండాలు)**

15. భూమిని కప్పి ఉంచే తేలికపాటి దుప్పటి లాంటిది ................. **(వాతావరణం)**

16. మానవ చర్యల కారణంగా భూమి వేడెక్కటానికి కారణమైన విప్లవము ..................... **(పారిశ్రామిక విప్లవము)**

17. AGW అనగా......................... **(మానవ కారణంగా భూమి వేడెక్కడం లేదా ఆంత్రోపొజెనిక్ గ్లోబల్ వార్మింగ్)**

18. ఇటీవల రష్యాలోని గడ్డకట్టిన టండ్రాల క్రింద పెద్ద మొత్తంలో ఈ వాయువు ఉందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. **(మిథేన్ వాయువు)**

19. కార్బన్ డై ఆక్సైడ్ కంటే అతి శక్తివంతమైన విషపూరిత హరిత గృహవాయువు ............ **(మిథేన్ వాయువు)**

20. హరిత గృహ ఉద్గారాల వల్ల ఏర్పడే సమస్యలను ఎదుర్కొనడానికి ఏర్పడిన సంఘము..................

**(శీతోష్ణస్థితి మార్పుపై ప్రపంచ దేశాల అంతర ప్రభుత్వ సంఘం)**

21. 2013 సం॥లో గ్లోబల్ వార్మింగ్ సమస్యలపై చర్చించుటకు గాను IPCC సమావేశము నిర్వహించబడిన ప్రాంతము ............ **(పోలండ్‌లోని వార్సా)**

22. భూగోళం వేడెక్కడానికి దోహదం చేసే మానవ కారణాలలో ముఖ్యమైనది ............. **(అడవుల నరికివేత)**

23. భూగోళం వేడెక్కడం కారణంగా భారతదేశపు సగటు ఉష్ణోగ్రతలో వచ్చిన మార్పు ................. **(2 డిగ్రీలు)**

24. 2009లో సుందర్‌బన్ ప్రాంతంలో ఏర్పడిన 'ఐలా' తుఫాను కారణంగా నిరాశ్రయులైన వారు నివసించే ప్రాంతము .............. **(నోనడంగా (కలకత్తా))**

## II. ఒక్క మార్కు ప్రశ్నలు

**1. వాతావరణం అనగానేమి ?**

**జ.** ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట సమయంలో వివిధ వాతావరణ అంశాలను వాతావరణం అంటారు.

**2. శీతోష్ణస్థితి నినిర్వచింపుము.**

**జ.** ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు ఒక క్రమాన్ని కనపరచే వాతావరణ పరిస్థితులను శీతోష్ణస్థితి అంటారు.

**3. సమశీతోష్ణస్థితి అనగానేమి ?**

**జ.** సుదీర్ఘ కోస్తాతీరం వల్ల సముద్ర ప్రభావానికి ఎక్కువగా గురి అయ్యే దక్షిణ ప్రాంతంలో పగలు రాత్రుల ఉష్ణోగ్రతలలోను, వేసవి శీతాకాలపు ఉష్ణోగ్రతలలోను తేడా ఉండదు. దీనిని సమశీతోష్ణస్థితి అంటారు.

**4. హిమాలయ ప్రాంతాలలోని వేసవి విడుదులు ఏవి ?**

**జ.** – సిమ్లా, గుల్మార్గ్, నైనిటాల్, డార్జిలింగ్ మొదలగునవి హిమాలయ ప్రాంతపు వేసవి విడుదులు.

**5. పశ్చిమ కనుమలలోని ముఖ్యమైన వేసవి విడిదులు ఏవి ?**

**జ.** ఊటీ, కొడైకెనాల్‌లు పశ్చిమ కనుమలలో విస్తరించిన దక్షిణ భారతదేశపు వేసవి విడిదులు.

**6. వ్యాపార పవనాలు అని వేటిని అంటారు ?**

**జ.** ఉపఅయనరేఖా ప్రాంతము నుండి భూమధ్యరేఖ వైపుకు పశ్చిమంగా పయనించే పవనాలను వ్యాపార పవనాలు అంటారు.

**7. జెట్‌స్ట్రీమ్‌లు అని వేటిని అంటారు ?**

**జ.** 25° ఉత్తర అక్షాంశము వద్ద భారతదేశంలో 12,000 మీటర్ల ఎత్తులో వేగంగా వీచే గాలులను జెట్‌స్ట్రీమ్‌లు అంటారు.

**8. పశ్చిమ విక్షోభాలు అని వేటిని అంటారు ?**

**జ.** మధ్యధరా సముద్రమునుండి వీచే అధికపీడనపు గాలులను పశ్చిమ విక్షోభాలు అంటారు.

**9. ఋతుపవనాలు అని వేటిని అంటారు ? ఉదహరించండి.**

**జ.** 20° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య కాలానుగుణంగా వీచే గాలులను ఋతుపవనాలు అంటారు. ఇవి వీచే దిశను బట్టి వీటికి ఆయా దిశ పవనాలుగా వ్యవహరిస్తారు. **ఉదా :** నైఋతి, ఈశాన్య ఋతుపవనాలు.

**10. భారతదేశంలో అత్యధిక వర్షపాతము నమోదు అయ్యే ప్రాంతాలుఏవి ?**

**జ.** భారతదేశపు పశ్చిమ తీరం వెంబడి విస్తరించిన పశ్చిమ కనుమలలోన, ఈశాన్య ప్రాంతపు ఎత్తైన కొండలు, పర్వతాలలో అత్యధిక వర్షపాతము నమోదు అవుతుంది.

**11. "హరితగృహ ప్రభావము" అనగానేమి ?**

**జ.** భూమిని చేరుకునే సౌరశక్తి రోదసీలోనికి వికిరణము చెందకుండా వాతావరణము కొంత శక్తిని పట్టి ఉంచుతుంది. దీనిని హరితగృహ ప్రభావము అంటారు.

**12. భూమి వేడెక్కడం వలన ఏర్పడే దుష్పరిణామాలేమి ?**

**జ.** భూమి వేడెక్కడం వలన మంచు కరిగి మిథేన్ వాయువు వాతావరణంలోనికి విడుదల అయి భూమి ఒక విషవలయంగా మారుతుంది.

## III. రెండు మార్కుల ప్రశ్నలు

**1. వాతావరణము మరియు శీతోష్ణస్థితుల మధ్య గల భేదమును విశ్లేషించండి.**

**జ.** 1. ఒక నిర్దిష్ట సమయంలో, ఒక ప్రాంతంలో ఉండే ఉష్ణోగ్రత, పీడనము, గాలి, వేగము, గాలిలో తేమ, అవపాతము మొదలగు అంశాలను వాతావరణము అంటారు.

2. ఒక ప్రదేశమునకు సంబంధించిన వాతావరణ పరిస్థితులను బట్టి ఆ ప్రాంతపు సగటు వాతావరణ స్థితిని శీతోష్ణస్థితి అని అంటారు.

3. వాతావరణము నందు నిరంతర మార్పులు ఉండవచ్చు కాని శీతోష్ణస్థితిలో అట్టి మార్పులు దీర్ఘకాలంలో మాత్రమే సంభవిస్తాయి.

**2. వాతావరణంలోని ముఖ్యమైన అంశములను పేర్కొనుము.**

**జ.** ఉష్ణోగ్రత, వాతావరణ పీడనము, గాలి వేగము, గాలిలో తేమ, వర్షపాతము మొదలగు అంశాలను గురించి వాతావరణ పట్టికల ద్వారా అధ్యయనము చేయవచ్చు.

**3. క్లైమోగ్రాఫ్‌ల పరిశీలన ద్వారా ఏ విషయాలను గమనించవచ్చు ?**

**జ.** క్లైమోగ్రాఫ్‌లు ఒక ప్రాంత ఉష్ణోగ్రత, వర్షపాత విస్తరణను తెలియజేస్తాయి. ఒక ప్రాంతముకు సంబంధించిన క్లైమోగ్రాఫ్‌లు, ఆ ప్రాంతంలో ఒక నిర్దిష్ట సమయంలో గల ఉష్ణోగ్రత వివరాలను మరియు వర్షపాత వివరాలను నమోదుచేస్తాయి. దీనివల్ల ఆ ప్రాంతపు అధిక ఉష్ణోగ్రతలు, అల్ప ఉష్ణోగ్రతలు మరియు సగటు ఉష్ణోగ్రతలను అంచనా వేయవచ్చు. వివిధ సమయాలలో ఆ ప్రాంతంలో కురిసిన వర్షపాతమును సూచించడం వల్ల ఆ ప్రాంతపు సగటు వర్షపాతమును లెక్కించవచ్చు.

**4. లేహ్ ప్రాంతంలో బాగా వేడిగా, బాగా చల్లగా ఉండే నెలలు ఏవి ?**

**జ.** ఉత్తర భారతదేశంలో హిమాలయాల అంచున, కాశ్మీరు రాష్ట్రములోని లడక్ జిల్లాలో గల లేహ్ ప్రాంతమునందు జూన్, జులై, ఆగస్టు నెలలను ఎండాకాలంగా పరిగణిస్తారు. ఈ ప్రాంతమునందు ఈ నెలల్లో ఎండలు ఎక్కువగా ఉండి బాగా వేడిగా ఉంటాయి. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసాలలో చాలి ఎక్కువగా ఉండడం వలన ఈ నెలలను చలికాలంగా పరిగణిస్తారు.

**5. లేహ్ ప్రాంతము కంటే జైపూర్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండుటకు గల కారణమేమి ?**

**జ.** లేహ్ పర్వత ప్రాంతముల మధ్య విస్తరించి ఉండగా, జైపూర్ ఎడారి ప్రాంతంలో విస్తరించి ఉంది. అందువల్ల లేహ్ ప్రాంతలో ఉష్ణోగ్రతలు 20°C నుండి 28°C వరకు విస్తరించగా జైపూర్ ఉష్ణోగ్రత అత్యధికంగా 26°C నుండి 41°C వరకు విస్తరించి ఉంటుంది.

**6. ఢిల్లీ, చెన్నైల శీతోష్ణస్థితులను పోల్చి, వాటిలో మీరు గమనించిన తేడాలను గుర్తించండి.**

**జ. ఢిల్లీ, చెన్నైల శీతోష్ణస్థితుల మధ్య తేడాలు :**

1. ఢిల్లీ ఖండాతర్గత శీతోష్ణస్థితి గల ప్రాంతము, చెన్నై సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి గల ప్రాంతము.
2. ఢిల్లీలో ఉష్ణోగ్రత వ్యత్యాసాలు ఎక్కువ. కాగా చెన్నైలో వివిధ నెల్లో ఉష్ణోగ్రతల మధ్య తేడా అంతగా ఉండదు.
3. ఢిల్లీలో చలితీవ్రత అధికము కాని చెన్నైలో చలితీవ్రత తక్కువ.
4. నైఋతి ఋతుపవనాల వల్ల వర్షపాతమును ఢిల్లీ పొందుతుంది. కాని చెన్నై ఈశాన్య ఋతుపవనాల వల్ల వర్షాన్ని పొందుతుంది.

**7. శీతోష్ణస్థితిని ప్రభావితము చేయు అంశములను పేర్కొనుము.**

**జ.** ఒక ప్రాంతపు శీతోష్ణస్థితిని ప్రభావితం చేయు కారకాలను శీతోష్ణస్థితి అంశాలు అంటారు. అవి :

1) అక్షాంశాలు, 2) భూమి – నీటికి మధ్య గల సంబంధము 3) భౌగోళిక స్వరూపము 4) ఉపరితల గాలి ప్రసరణ.

**8. ఉష్ణోగ్రతల ఆధారంగా భారతదేశంలోని వివిధ కాలాలను పేర్కొనుము.**

**జ.** భారతదేశంలోని కాలాలను ఉష్ణోగ్రతల ఆధారంగా విభజించవచ్చు. అవి నాలుగు.

1. శీతాకాలము – నవంబరు మధ్య నుండి ఫిబ్రవరి మధ్య వరకు
2. వేసవికాలము – ఫిబ్రవరి నుండి మే వరకు
3. వర్షాకాలము లేదా ఋతుపవన కాలము – జూన్ ప్రారంభం నుండి సెప్టెంబరు వరకు
4. తిరోగమన కాలము – సెప్టెంబరు నుండి నవంబరు వరకు

**9. వేసవికాలంలో ఢిల్లీ కంటే సిమ్లా ఎందుకు చల్లగా ఉంటుంది ?**

**జ.** ఢిల్లీ ఖండాతర్గత శీతోష్ణస్థితి ప్రాంతంలో విస్తరించి ఉండడంవల్ల వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువ. సిమ్లా పర్వత ప్రాంతాల వద్ద లోయ ప్రాంతంతో విస్తరించి ఉండడం వల్ల, ఇక్కడ వేసవి ఉష్ణోగ్రతలు తక్కువ. ఢిల్లీ కంటే సిమ్లా అధిక అక్షాంశాలపై విస్తరించడం వల్ల కూడ రెండింటి ఉష్ణోగ్రతలలో విపరీతమైన వ్యత్యాసము ఉంటుంది.

**10. కోల్‌కత్తాతో పోలిస్తే డార్జిలింగ్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండుటకు గల కారణమేమిటి ?**

**జ.** కోల్‌కత్తా ఉష్ణమండల ప్రాంతంలో సముద్ర తీరం వెంబడి విస్తరించి ఉంది. డార్జిలింగ్ సమశీతోష్ణ మండలంలో ఉండుటయే కాక హిమాలయ పర్వతాలలో ఎత్తైన ప్రదేశంలో విస్తరించి ఉండడం వల్ల ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

**11. అడవుల నిర్మూలన లేదా అడవుల నరికివేత అనగానేమి ?**

**జ.** భూమిమీద సహజంగా విస్తరించి పచ్చగా వున్న చెట్లను మానవ అవసరాల కొరకు నరికి వేయడాన్ని అడవుల నిర్మూలన అంటారు.

**12. భూగోళం వేడెక్కడాన్ని అడవుల నరికివేత ఏ విధంగా ప్రభావితం చేస్తుంది ?**

**జ.** మానవుల శ్వాసక్రియల ద్వారా వెలువడిన కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకొని భూమిపై ఉన్న చెట్లు కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఆక్సిజన్ వాయువు మానవుల ప్రాణవాయువు కనుక వాయు సంతులనం జరిగి వాతావరణంలో ఎటువంటి మార్పులు జరుగవు. కాని విపరీతంగా అడవుల నరికివేత కొనసాగటం వలన వాతావరణంలో ఆక్సిజన్ శాతము తగ్గి, కార్బన్ డై ఆక్సైడ్ శాతము పెరుగుతుంది. భూగోళం వేడెక్కడానికి ఇది ప్రధాన కారకంగా మారి విపరీతమైన ప్రభావాలకు భూమిలోను కావలసి వస్తుంది.

**13. భూగోళం వేడెక్కడానికి ప్రభావితం చేసే వివిధ రకాల మానవ కార్యకలాపాలను పేర్కొనుము.**

**జ.** భూగోళం వేడెక్కటాన్ని ప్రభావితం చేసే మానవ కార్యకలాపాలు :

1. అడవుల నరికివేత 2. గనుల త్రవ్వకము 3. గాలి కాలుష్యానికి తోడ్పడే ఇంధన వనరుల వినియోగము

4. మోటారు వాహనాల వాడకము 5. పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ రసాయన పదార్థాలు

6. రసాయనిక, క్రిమిసంహారక మందుల వాడకం మొదలగునవి.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. అక్షాంశాలలోని తేడాల కారణంగా ఉష్ణోగ్రతలలో సంభవించే మార్పులను గురించి వ్యాఖ్యానించండి.**

**జ.** 1. భూమధ్యరేఖ నుండి ధృవాల వరకు పోయే కొద్దీ ఆ ప్రాంతపు సగటు ఉష్ణోగ్రతలు మారుతూ ఉంటాయి. అనగా ఉష్ణోగ్రతా తీవ్రత అక్షాంశాలపై ఆధారపడి ఉంటుంది.

2. భూఉపరితల వేడిమి భూమధ్యరేఖకు దూరంగా ఉన్న అక్షాంశాల కంటే దగ్గరగా వున్న అక్షాంశాల వద్ద ఎక్కువగా ఉంటుంది.

3. భారతదేశంలో దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ఉష్ణమండలంలో వుండడం వల్ల ఉత్తరప్రాంతం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంఅయి.

4. ఉత్తర భారతదేశము సమశీతోష్ణ మండలంలో వుండడం వల్ల ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.

**2. ఉష్ణోగ్రత విస్తరణలో భూమికి, నీటికి మధ్యగల సంబంధాన్ని వివరించండి.**

**జ.** 1. ఒక ప్రాంత శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశము భూమికి, నీటికి గల సంబంధము.

2. భూమితో పోలిస్తే సముద్రాలలోని నీరు చాలా నిదానంగా వేడెక్కి, నిదానంగా చల్లబడుతుంది.

3. దీనివలన సముద్రతీరంలో ఉన్న భూభాగాలు సముద్ర ప్రభావానికి గురి అయ్యి, అన్ని కాలాలలో సమశీతోష్ణస్థితిని పొందుతాయి.

4. భారతదేశపు దక్షిణ ప్రాంతంలో అధిక భాగము సుదీర్ఘ కోస్తా తీరప్రాంతమును కలిగి యుండడం వలన పగలు, రాత్రి, వేసవి, మరియు శీతాకాలపు ఉష్ణోగ్రతలలో అంతగా తేడా వుండదు.

5. కనుకనే గుంటూరు కంటే విశాఖపట్నంలో చాలా చల్లగా ఉంటుంది.

**3. భారతదేశపు ఋతుపవన వ్యవస్థను గురించి చర్చించండి.**

**జ.** 1. భారతదేశంలోని శీతోష్ణస్థితిని ఋతుపవనాల వల్ల గణనీయంగా ప్రభావితమౌతుంది.

2. కాలానుగుణంగా గాలుల దిశ మారడాన్ని అరబ్ వర్తకులు మాన్‌సూన్ అని పేరు పెట్టారు. ఋతువులను బట్టి వీచే గాలులు కాబట్టి భారతదేశములో వీటిని ఋతుపవనాలు అంటారు.

3. ఉష్ణమండల ప్రాంతంలో $20^\circ$ ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఋతుపవనాలు ఏర్పడతాయి.

4. హిందూ మహాసముద్రంలోని అధిక పీడనపు గాలులు వేసవికాలంలో ఉష్ణోగ్రత కారణంగా భారతదేశంలో ఏర్పడిన అల్పపీడన ప్రాంతాలవైపుకు వీస్తాయి.

5. ఇవి భారతదేశానికి నైఋతి దిశనుండి భారతదేశం వైపుకు వీస్తూ ఉండడం వల్ల వీటిని నైఋతి ఋతుపవనాలు అంటారు.

6. నైఋతి ఋతుపవనాలు రెండు శాఖలుగా విడిపోయి భారతదేశానికి జూన్ మొదటి వారంలో చేరుకుంటాయి. దీనివలన వర్షాలు ప్రారంభమవుతాయి. దీనినే ఋతుపవన ఆరంభంగా పేర్కొంటారు.

7. వీటివలన భారతదేశం అంతటా వర్షాలు జూన్ నుండి సెప్టెంబరు వరకు వర్షాలు కురుస్తాయి.

8. అక్టోబరు నవంబరు మాసాలలో బంగాళాఖాతం మీదుగా వీచే పవనాలు భూమధ్యరేఖను తాకి తమ దిశను మార్చుకొని భారత తూర్పు తీరపు దక్షిణ ప్రాంతాన్ని చేరుకొంటాయి. వీటినే ఈశాన్య ఋతుపవనాలు అంటారు.

9. వీటివలన కోరమండల్ ప్రాంతంలో అనగా తమిళనాడు, దక్షిణ ఆంధ్ర ప్రాంతాలలో తుఫానులు వాయుగుండాల వల్ల అధిక వర్షపాతం నమోదు అవుతుంది.

**4. భూగోళం వేడెక్కడానికి గల కారణాలను విశ్లేషించండి.**

**జ.** 1. భూమి వేడెక్కడం అనే ప్రక్రియ పారిశ్రామిక విప్లవం నుండి ప్రారంభమయ్యింది.

2. ప్రస్తుతం భూమి వేడెక్కడానికి మానవ చర్యలే ముఖ్య కారణం.

3. వంటచెరకు మరియు ఇతర మానవ అవసరాల కొరకు అడవులను విపరీతంగా నరికివేయడం వల్ల వాతావరణ సమతుల్యము దెబ్బతిని భూమి వేడెక్కుతుంది.

4. ఇంధనాలను ఎక్కువగా వాడటం వల్ల కార్బన్ మైనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అయి వాతావరణ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

5. మోటారు వాహనాలు, ఇంధన వనరుల వల్ల విడుదలైన క్లోరోఫ్లోరో కార్బన్‌లు ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి.

6. పారిశ్రామిక వ్యర్థాల వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.

7. గనుల త్రవ్వకము, భవన నిర్మాణాలు, వ్యవసాయ పద్ధతులు, అణుపరిశోధనలు మొదలగునవి పర్యావరణాన్ని దెబ్బతీసి భూగోళము వేడెక్కడానికి దోహదం చేస్తున్నాయి.

**5. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య భూగోళం వేడెక్కడంపై గల భిన్న అభిప్రాయాలను తెలపండి.**

**జ.** 1. హరిత గృహ ఉద్గారాలను తగ్గించటానికి, మరియు మానవజనిత కారణాల వల్ల భూగోళం వేడెక్కడాన్ని అరికట్టుటకు గాను IPCC అను అంతర్జాతీయ సంస్థ ఏర్పడింది.

2. ఈ సంస్థ చేసిన ఏ ప్రయత్నము సఫలము కాలేదు.

3. అందుకు ప్రధాన కారణము అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్యగల భిన్నమైన అభిప్రాయాలు తలెత్తడమే.

4. వాతావరణంలోని హరితగృహ వాయువులను పెంచే బొగ్గు వినియోగం ఇతర కార్యకలాపాలను అభివృద్ధి చెందుతున్న దేశాలు తగ్గించుకోవాలిన అభివృద్ధి చెందిన దేశాలు అభిప్రాయపడుతున్నాయి.

5. శిలాజ ఇంధనాల వినియోగం వల్లనే తమ దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని, వాటిని వినియోగించకపోతే ఆర్థిక ప్రగతి తీవ్రంగా కుంటుపడుతుందని అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన.

ఫలితంగా IPCC సమావేశాలు సఫలం కాక, భూగోళం వేడెక్కడాన్ని నిరోధించలేకపోతున్నాయి.

**6. భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి పాటించవలసిన చర్యలను కొన్నింటిని సూచించండి.**

**జ.** భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి పాటించవలసిన ముఖ్యమైన చర్యలు :

1) అడవులను విరివిగా పెంచడము 2) శిలాజ ఇంధనములు వాడకాన్ని తగ్గించడము 3) పునరుత్పాదక ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించడం 4) క్లోరోఫ్లోరో కార్బన్‌ల విడుదలను తగ్గించుటకు గాను మోటారు వాహనాల వినియోగాన్ని తగ్గించాలి. 5) పారిశ్రామిక వ్యర్థాలను రీసైక్లింగ్ చేయటం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించటము 6) ఎరువుల వాడకాన్ని తగ్గించటం మొదలగు చర్యలను పాటించడం ద్వారా భూగోళం వేడెక్కడాన్ని తగ్గించవచ్చు.

**7. భారతదేశంపై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావమును వ్యాఖ్యానించండి.**

**జ.** 1. భూగోళం వేడెక్కడం వల్ల భారతదేశపు సగటు ఉష్ణోగ్రతలు 2° వరకు పెరిగాయి.

2. ఫలిత సముద్ర మట్టపు ఎత్తు 1 మీటరు వరకు పెరుగుతుంది.

3. భారత తీర ప్రాంతాలు దీనివల్ల ప్రభావితం అవుతున్నాయి.

4. కోట్లాది మంది నిరాశ్రయులై జీవనోపాధిని కోల్పోతారు.

5. ఐలా పెను తుఫాను కారణంగా 2009లో సుందర్‌బన్ ప్రాంతం అతలాకుతలం కావడంలో అక్కడి తీరప్రాంత ప్రజలు నిరాశ్రయులై జీవిస్తున్నారు.

6. భూగోళం వేడెక్కడం వల్ల వర్షపాత పరిస్థితిలో కూడా మార్పు వస్తుంది.

7. వరదలు, కరువులు ఎక్కువ అయ్యే అవకాశం వుంది.

8. ఫలితంగా భారత వ్యవసాయము, ప్రజల జీవనోపాదులు ప్రభావితమౌతాయి.

❖❖❖

# 5. భారతదేశ నదులు - నీటి వనరులు

## I. లక్ష్యాత్మక ప్రశ్నలు

1. మనదేశంలో గృహ అవసరాలకు ................. నీటిని ఉపయోగిస్తున్నాము. **(5%)**
2. హిమాలయ నదులు పర్వత శృంఖలాలను కోసుకుంటూ మైదానాలు చేరుకునే క్రమంలో ........... ఆకారపు లోయలను ఏర్పరుస్తాయి. **(V)**
3. సింధూనది జన్మస్థానం ....................... **(టిబెట్‌లోని మానస సరోవరం)**
4. సింధూనది భారతదేశంలోకి ...................... రాష్ట్రంలో ప్రవేశిస్తుంది. **(జమ్ముకాశ్మీర్)**
5. జీలం ............. యొక్క ఉపనది. **(సింధు)**
6. గంగానది .......... మరియు ............... నదులు కలయిక. **(భగీరథి, అలకనంద)**
7. అలకనంద జన్మస్థలం ....................... **(సతప్‌నాథ్)**
8. బ్రహ్మపుత్రను టిబెట్‌లో ................. అంటారు. **(సాంగ్‌పో)**
9. బ్రహ్మపుత్ర నది ....................... హిమనీనదం నుండి మారుతుంది. **(చెమయుంగ్‌డంగ్)**
10. అలకనంద భగీరథి ...................... వద్ద కలుస్తాయి. **(దేవప్రయాగ)**
11. బ్రహ్మపుత్ర అరుణాచలప్రదేశ్‌లో .................... మరియు ................. గా పిలువబడును. **(సియాంగ్, దిహాంగ్)**
12. అస్సాంలో బ్రహ్మపుత్రతో కలియు ఉపనదులు ............... మరియు ............... **(దిబాంగ్, లోషిత్)**
13. ద్వీపకల్ప నదులన్నీ పడమర నర్మద, తపతి కాక మిగిలిన ద్వీపకల్ప నదులన్నీ పడమర నుంచి ........... వైపుకు ప్రవహిస్తాయి. **(తూర్పు)**
14. 'సోన్' నది .......... యొక్క ఉపనది. **(గంగ)**
15. ద్వీపకల్న నదులలో ........... పెద్దనది. **(గోదావరి)**
16. గోదావరి జన్మస్థలం ................................... **(మహారాష్ట్రలోని నాసికా త్రయంబకం)**
17. కృష్ణానది ................... వద్ద పుడుతుంది. **(మహాబలేశ్వరం)**
18. మహానది ఛత్తీస్‌ఘడ్‌లోని ............... వద్ద మారుతుంది. **(సిహావా)**
19. నర్మదానది మధ్యప్రదేశ్‌లోని ............... వద్ద పుడుతుంది. **(అమరకంటక్)**
20. కృష్ణా, గోదావరి నదులు ................ సముద్రంలో పుడుతుంది. **(బంగాళాఖాతం)**
21. నీరు నీటి ఆవిరిగా మారడాన్ని .............. అంటారు. **(భాష్పోత్సేకం)**

22. ................ అంటే భూమి మీద వాగులు, కాలువలు, నదులు వంటి వాటిలోని నీటి ప్రవాహం. **(ఉపరితల ప్రవాహం)**

23. ............ అంటే వాన ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమము, పొగమంచు కూడా ఉంటాయి. **(అవపాతం)**

24. లోపలికి ప్రవహించే నీటిని నిమిషానికి .............. కొలవవచ్చు. **(లీటర్లలో)**

25. తుంగభద్ర నదీ జలాలను .................. రాష్ట్రాలు వాడుకుంటాయి. **(ఆంధ్రప్రదేశ్ & కర్ణాటక)**

26. తుంగభద్ర నది యొక్క పరీవాహక ప్రాంతం .............. చ.కి.మీ. **(71.417)**

27. చెట్లు లేనప్పుడు వర్షపు నీరు నేలలోకి ఇంకే అవకాశం లేక ................ గా ప్రవహిస్తుంది. **(ఉపరితల ప్రవాహం)**

28. ............... మరియు ................... లు తుంగభద్ర ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం తగ్గటానికి కారణాలు. **(గనుల త్రవ్వకం, నేలకోత)**

29. కుద్రేముఖ్‌లో .................. గనులు కలవు. **(ఇనుప ఖనిజం)**

30. పరిశ్రమలు .................. జలాలను మాత్రమే నదులలోకి వదలాలి. **(శుద్ధిచేసిన)**

31. గ్రామ పరీవాహక సమగ్రాభివృద్ధికి .......................... కింద హివారే బజారును, మహారాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. **(ఆదర్శ గ్రామ పథకం)**

32. హివారె బజార్ ...................... లో కలదు. **(మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా)**

33. హివారె బజార్ .................. ప్రాంతంలో కలదు. **(వర్షచ్ఛాయా)**

34. భూగర్భజలాల వెలికితీత వినియోగంపై ...................... అన్నది ముఖ్యమైన విషయం. **(సామాజిక నియంత్రణ)**

35. ................ లో మార్పులు నీటిని సద్వినియోగం చేస్తాయి. **(పంటలసరళి)**

36. నీరు ప్రజలందరికి ఉద్దేశించిన ................ **(ఉమ్మడి వనరు)**

37. భూగర్భజలాల వినియోగంపై ................... సంస్థలకు నియంత్రణ ఉండాలి. **(పంచాయతీరాజ్)**

38. అంతర్భూజలం అందరికీ చేందే ...................... గా భావించాలి. **(ప్రజా ఆస్తి)**

39. త్రాగునీరు పొందడం అనేది ................ హక్కు. **(మానవ)**

40. చిన్న ప్రాంతంలో కూడా ....................... మరియు సరైన ప్రణాళిక ద్వారా అందరికి నీటిని అందించడం సాధ్యమే. **(సామాజిక చొరవ)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. భారతదేశంలో నదీవ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందించబడింది ?**

**జ.** మన నదీ జలవ్యవస్థ మన భౌతిక అంశాల ఆధారంగా రూపొందించబడింది. అవి :

1. హిమాలయాలు, 2. ద్వీపకల్ప పీఠభూమి 3. గంగా సింధు మైదానం.

**2. పుట్టుక ఆధారంగా భారతదేశ నదీ జల వ్యవస్థను ఎలా విభజించవచ్చు ?**

**జ.** పుట్టుక ఆధారంగా భారతదేశ నదీజల వ్యవస్థను రెండుగా విభజించవచ్చును.

1. హిమాలయ నదులు 2. ద్వీపకల్ప నదులు.

**3. హిమాలయ నదులు జీవనదులని ఎలా చెప్పగలవు ?**

**జ.** మంచు కరగడం మూలాన, వర్షపాతం వలన హిమాలయ నదులలో సంవత్సర కాలమంతా నీరు ఉంటుంది. అందువలన హిమాలయ నదులు జీవనదులుగా పేరొందినవి.

**4. అంతర్గత ప్రవాహం అంటే ఏమిటి ?**

**జ.** అంతర్గత ప్రవాహం అనగా అవపాతం + ఉపరితల ప్రవాహం + భూగర్భ ప్రవాహం.

**5. ఉపరితల ప్రవాహం అంటే ఏమిటి ?**

**జ.** భూమిమీద వాగులు, కాలువలు, నదులు వంటి వాటిల్లోని నీటి ఉపరితల ప్రవాహం అంటారు.

**6. తుంగభద్ర నదీ జలాలను ఏయే రాష్ట్రాలు పంచుకొంటున్నాయి ?**

**జ.** ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక.

**7. తుంగభద్ర నదీపరివాహక ప్రాంతం ఎన్ని రకాలు అవి ఏవి ?**

**జ.** తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతం రెండు రకాలుగా కలదు.

1. ఎగువ మధ్య పరివాహక ప్రాంతం ఇది కర్ణాటకలో కలదు.

2. దిగువ పరివాహక ప్రాంతం. ఇది ఆంధ్రప్రదేశ్‌లో కలదు.

**8. మహారాష్ట్ర ఆదర్శ గ్రామ పథకంలో భాగంగా గ్రామ ఎంపికకు విధించిన రెండు షరతులను తెల్పుము.**

**జ.** 1. చెట్లను నరకరాదు. 2. మత్తు పానీయాలు వాడరాదు.

**9. గంగా ఉపనదులేవి ?**

**జ.** ఛంబల్, సింధ్, బేత్వా, కేన్, సోన్, యమున మరియు కోసి.

**10. వాటర్ షెడ్ అనగానేమి ?**

**జ.** ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని వాటర్‌షెడ్ అంటారు.

**11. భూగర్భ జల వనరులను అంతర్గత బాహ్య ప్రవాహాలలో ఏ ప్రక్రియ ఎక్కువగా ప్రభావితం చేస్తుంది ?**

**జ.** వర్షపాతం.

**12. గంగానది ప్రవహించు రెండు రాష్ట్రాలను పేర్కొనుము.**

**జ.** 1. ఉత్తరాఖండ్ 2. ఉత్తరప్రదేశ్.

**13. భారత్‌లో వరి, అరటి, గోధుమలను పండిస్తున్న విధానం సరైనదేనా ? కాదా ? అయితే ఎందుకు ?**

**జ.** అధిక దిగుబడుల కోసం అనుసరిస్తున్న విధానం సురక్షిత, సుస్థిర పద్ధతి కాదని శాస్త్రవేత్తల, వ్యవసాయరంగ నిపుణుల అభిప్రాయం.

కారణం : ఈ పద్ధతుల వలన నేల సహజ సామర్థ్యాన్ని కోల్పోయి క్షీణిస్తున్నది. భూగర్భజలాలు అంతరిస్తున్నాయి.

**రెండు మార్కుల ప్రశ్నలు**

**I. A.S.No : 1 Conceptual Understanding :**

**1. గంగానదీ వ్యవస్థ గురించి వ్రాయుము.**

**జ.** 1. భగీరథి మరియు అలకనంద అను రెండు హిమనీనదాల కలయిక గంగానది.

2. ఈ రెండు హిమనీనదాలు దేవప్రయాగ వద్ద కలిసి గంగానదిగా మారి, ఇది హరిద్వార్ వద్ద మైదానాలలోనికి ప్రవహిస్తుంది.

3. గంగానదిలోకి అనేక ఉపనదులు వచ్చి చేరుతాయి అవి చంబల్, సింధ్, బూల్యా, కెవేన్ మరియు సోన్, యమున, గండక్, కోసిలు సైతం గంగ ఉపనదులే.

4. గంగానది ఉపనదులలో కొన్ని హిమాలయాలలో పుడితే మరికొన్ని ద్వీపకల్ప పీఠభూమిలో పుడుతున్నాయి.

**2. సింధు నదీ వ్యవస్థ గురించి వ్రాయుము.**

**జ.** 1. సింధునది మావస సరోవరం దగ్గర కైలాస పర్వతాలలోని ఉత్తర వాలు వద్ద జన్మిస్తుంది.

2. ఇది టిబెట్ గుండా వాయువ్యదిశగా పయనిస్తుంది. భారతదేశంలోకి జమ్ముకాశ్మీర్‌లో ప్రవేశిస్తుంది.

3. సింధునదికి భారతదేశంలో జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ అను ఉపనదులు కలవు.

4. సింధునది భారతదేశంలో జమ్ము & కాశ్మీర్, పంజాబ్, హిమాచలప్రదేశ్ రాష్ట్రాలలో ప్రవహిస్తుంది.

**3. ద్వీపకల్ప నదులు గురించి నీకేమి తెలియును ?**

**జ.** 1. ద్వీపకల్ప నదులలో గోదావరి పెద్దనది. కృష్ణ రెండవ పెద్ద నది.

2. నర్మద, తపతిలు కాక మిగిలిన ద్వీపకల్ప నదులన్నీ పడమర నుంచి తూర్పు వైపునకు ప్రవహిస్తాయి.

3. ద్వీపకల్పంలోని ఇతర ముఖ్యమైన నదులు. మహానది, కావేరి.

4. ద్వీపకల్ప నదుల ప్రవహా మార్గం మారదు. ఎలాంటి వక్రతలు ఉండవు. వీటిల్లో సంవత్సరమంతా నీళ్ళు ఉండవు.

5. ద్వీపకల్ప పీఠభూమిలోని ఉత్తర భాగంలో పుట్టే చంబల్, సింధ్, కేన్,సోన్ నదులు గంగానదీ వ్యవస్థకు చెందుతాయి.

**4. వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భజలాల వినియోగాన్ని సమర్థించే వ్యతిరేకించే వాదనలు పేర్కొనండి.**

**జ. భూగర్భజలాన్ని వినియోగాన్ని సమర్థించు వాదనలు :**

1. భారత్ లాంటి అధిక జనాభా అవసరానలు తీర్చి, అనిశ్చిత వర్షపాత సమస్యలనుండి కరువు కాటకాల నుండి అధిగమించుటకు వ్యవసాయ ఉత్పత్తులకు పెంచుటకు భూరగ్భజలం అవసరం.

2. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు పారిశ్రామికాభివృద్ధి తప్పనిసరి. అలాంటి పరిశ్రమలకు, యంత్రాలను చల్లబరుచుటకు ఉత్పాదన పెంచుటకు భూగర్భజలం అవసరం.

**భూగర్భజల వినియోగాన్ని వ్యతిరేకించు వాదనలు :**

1. మనదేశం భూగర్భ జల వినియోగంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. ఫలితంగా భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. దీనివలన పర్యావరణానికి ప్రజానీకానికి నష్టం వాటిల్లుతుంది.
2. ముందు తరాలకు అందివ్వాల్సిన నీటి నిల్వలను ఇది ప్రభావితం చేస్తుంది. సముద్రపు నీరు తీర ప్రాంతాలలోకి చొచ్చుకొని వచ్చే ప్రమాదం ఉంది.
3. పరిశ్రమలలో ఉపయోగించే నీరు భూగర్భజలాలను కలుషితం చేస్తున్నది.

**A.S.No : II Reading the text given and interpreting it :**

**1. తుంగభద్రానదీ పరివాహక ప్రాంతం ఎదుర్కొంటున్న సవాళ్ళ జాబితా తయారుచేయుము.**

**జ.** 1. పట్టణీకరణ 2. పెరుగుతున్న నీటి అవసరాలు 3. నదీ పరీవాహక ప్రాంతంలో జనాభా పెరుగుదల

4. పారిశ్రామిక అవసరాలు పెరగటం 5. అంతరాష్ట్ర వివాదాలు 6. వర్షాభావ పరిస్థితులు

7. పరిశ్రమల నుంచి వచ్చు కాలుష్యం 8. జలశయాలు పూడికకు గురికావడం 9. నీటి వనరుల పంపకానికి సరైన ప్రణాళికలు లేకపోవడం.

**2. భారతదేశంలోని ప్రధాన నదీ వ్యవస్థలను వివరించడానికి క్రింది అంశాల ఆధారంగా ఒక పట్టికను తయారుచేయండి.**

**జ. అంశాలు :** 1. నది ప్రవహించే దిశ 2. నదులు ఏ రాష్ట్రాల గుండా దేశాల గుండా ప్రవహిస్తున్నాయి.

3. ఆ ప్రాంత భౌగోళిక స్థితిగతులు.

| **S.No.** | **నది** | **ప్రవహించు దిశ** | **ప్రవహించు ప్రాంతాలు** | **నది ప్రవహించు ప్రాంత భౌగోళిక స్థితి** |
|---|---|---|---|---|
| 1. | సింధు | ఉత్తరం నుండి వాయువ్యం | పాకిస్తాన్, టిబెట్, చైనా, ఇండియా | పర్వతాలు, మైదానాలు |
| 2. | గంగ | ఉత్తరం నుండి ఈశాన్యానికి | భారతదేశం, బంగ్లాదేశ్, భారత్‌లో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ | పర్వతాలు, మైదానాలు |
| 3. | బ్రహ్మపుత్ర | ఉత్తరం నుండి ఈశాన్యానికి | ఇండియా, చైనా | పర్వతాలు |
| 4. | నర్మద, తపతి | తూర్పు నుండి పడమరకు | బారతదేశము, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర | కొండలు దక్కన్ పీఠభూమి, మైదానాలు |

*3. "గ్రామ పరివాహక, సమగ్రాభివృద్ధికి ఆదర్శ గ్రామ పథకం కింద హివారె బజారును మహారాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసినది. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో హివారె బజార్ మహారాష్ట్రనుండి కోస్తా కొంకణ తీర ప్రాంతాన్ని వేరుచేస్తూ ఉత్తర, దక్షిణంగా ఉన్న సహ్యాద్రి పర్వత శ్రేణికి తూర్పు వైపున గల వర్షచ్ఛాయా ప్రాంతంలో ఈ జిల్లా ఉంది. అందుకే అహ్మద్ నగర్ జిల్లా 400 మి.మీ. వర్షపాతంలో కరువు పీడిత ప్రాంతంగా ఉంది.***

**4. నీటి సంరక్షణను మెరుగు పరచడానికి హివ్రేబజారులో వ్యవసాయంలో నియంత్రణ విధించడంపై వ్యాఖ్యానించుము.**

జ. 1. హివారె బజారులో నీటి అందుబాటును బట్టి వ్యవసాయ ప్రణాళిక అమలుకై విధించిన నిషేధాలు చక్కటి ఫలితాలు సాధించాయి.

2. సామాజిక బాధ్యత, చొరవ, చక్కటి ప్రణాళిక ద్వారా నీరు అందరికి లభ్యమయ్యేలా ఆచరించి చూపారు హివారు బజారు ప్రజలు.

3. సాగునీటికి బోరబావులు త్రవ్వరాదు. నీటిని అధికంగా తీసుకొనే అరటి, చెరకు, వంటి పంటలు పండించరాదు వంటి నిషేధాలు అమలు జరిగాయి.

4. ఈ నిషేధాల వలన పంటలు, పంటల వైవిధ్యత పెరిగింది. ప్రజల ఉమ్మడి ప్రయోజనాలు సాధించబడ్డాయి. తాగునీటి కొరత ఏర్పడలేదు. పశుపోషణ జరిగి సన్న, చిన్నకారు రైతులు ప్రయోజనం పొందారు.

**A.S.No. III : Information Skills**

**1. "Andhra Pradesh WALTA ACT" గురించి నీవు సేకరించిన సమాచారాన్ని నివేదించుము.**

జ. 1. "A.P. WALTA ACT" ఒక సమగ్రమైన చట్టం. ఇది 19.4.2002 నుండి అమలులోనికి వచ్చింది. ఇందులో 6 చాప్టర్లు 47 సెక్షన్లు 30 నియమాలు కలవు.

2. నీటిసాగును పెంచాలి. చెట్లున్న ప్రాంతాన్ని కాపాడాలి.

3. నీటివనరుల సాగును అభివృద్ధి పరచి, రక్షించడానికి భూమికి సంబంధించిన విషయాలను సరిచూచుట.

4. భూగర్భ, ఉపరితల నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించుట.

**A.S.No. IV : Reflection of Contemporary issues :**

**1. మీ ప్రాంతంలో ఏఏ అవసరాలకు నీటి కొనుగోలు అమ్మకం జరుగుతుంది ? దీనిపై ఏమైనా నియంత్రణలు ఉండాలా? చర్చించండి.**

జ. విద్యార్థి సొంతంగా రాయాలి. (ప్రాంతాన్ని బట్టి జవాబు మారుతుంది కనుక)

**2. నీటి వనరుల విషయంలో ప్రజల కార్యాచరణ, చట్టాల ప్రాముఖ్యత పట్ల నీ అభిప్రాయము తెలుపుము.**

జ. 1. నీటి వనరులకు చెందిన చట్టాలన్నీ కాలం చెల్లిన చట్టాలు అసంబద్ధమైనవి.

2. భూమిపై యాజమాన్యానికి ఆ నేలలో లభించే నీటి వనరులకు మధ్య సరైన సంబంధం లేదు. భూయజమాని బోరు ద్వారా నీరు తోడడంపై నియంత్రణ లేదు.

3. నీరు అందరికి చెందిన వనరుగా గుర్తించడానికి సరైన చట్టాలు. నియమాలు రావాలి.


4. నీటి వనరుల వినియోగ నియంత్రణకు స్థానిక స్థాయిలోనూ జాతీయ స్థాయిలోనూ చట్టాలు చేయాలి.

5. దీనిని ప్రతి వ్యక్తి ఒక సామాజిక బాధ్యతగా భావించాలి.

**A.S.No. 5 : Mapping Skills :**

**1. మీకివ్వబడ్డ భారతదేశ పటంలో క్రింది నదులను, నదీ జన్మ స్థానాలను, నదీ ముఖ ద్వారాలను గుర్తించుము.**


**జ.** 1. గంగా 2. సింధు 3. బ్రహ్మపుత్ర 4. నర్మద 5. తపతి 6. మహానది 7. మూసినది 8. లూనినది 9. గోదావరి 10. కృష్ణ 11. గంగానది జన్మస్థానం 12. గోదావరి జన్మస్థానం 13. గంగానది ముఖద్వారం 14. గోదావరి ముఖద్వారం 15. సింధూనది పరివాహక ప్రాంతం 16. కృష్ణానది పరివాహక ప్రాంతం 17. హిమాలయాలు 18. పశ్చిమ కనుమలు.



**1. ఈ క్రింది పటాన్ని చదివి (చూసి) గంగానదిమీకివ్వబడ్డ భారతదేశ పటంలో క్రింది నదులను, నదీ జన్మ స్థానాలను, నదీ ముఖ ద్వారాలను గుర్తించుము.**

**2. గంగానది యొక్క ఏ ఉపనదులు ఉత్తరంగా ప్రవహిస్తున్నాయి ?**

**3. గంగానది యొక్క ఏఏ ఉపనదులు దక్షిణం దిశగా ప్రవహిస్తున్నాయి తెలుపుము.**




*గంగా, బ్రహ్మపుత్రల సంగమం*

**జ.** 1. గంగానది ప్రవహిస్తున్న రాష్ట్రాలు : 1. ఉత్తరాఖండ్ 2. ఉత్తరప్రదేశ్ 3. బీహార్ 4. జార్ఖండ్ 5. పశ్చిమ బెంగాల్

2. ఉత్తరంగా ప్రవహించు గంగానది యొక్క ఉపనదులు : కోసి, గండక్, గోమతి

3. దక్షిణంగా ప్రవహిస్తున్న గంగానది యొక్క ఉపనదులు : చంబల్, బిట్వా, థమ్సా

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. మనం గృహ అవసరాల నిమిత్తం 5% నీటినే ఉపయోగిస్తున్నాం. అయినా కానీ ఎక్కువ మందికి నీళ్ళు అందడం లేదు. దీనికి కారణాలు ఏమై ఉండవచ్చని నీవు భావిస్తున్నావు ? (AS 1 & AS 4)**

**జ.** 1. నీటిని సరఫరా చేయడం అనేది ప్రభుత్వ బాధ్యత.

2. భారతదేశంలో ప్రభుత్వం దీనికి సంబంధించి ఎన్నో ప్రయత్నాలు చేసింది.

3. భూగర్భజల వనరులు తగ్గిపోవడం వాటి నాణ్యత క్షీణించిపోవటం మొదలగునవి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరాను దెబ్బతీస్తున్నది.

4. భూఉపరితల నీటివనరుల కాలుష్యం వలన, జలవివాదాల వలన, వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే చర్యలు (Rain water harvesting) తీసుకోకపోవటం వలన అపారమైన జలవనరులు ఉండి ఊడా సరైన ప్రణాళికలు లేక దేశంలోని ప్రజలందరికి వారి మానవ హక్కు అయిన త్రాగునీటిని సైతం అందించలేకపోతున్నాము.

5. ఇది ఖచ్చితంగా ప్రభుత్వాల వైఫల్యం. నదుల అనుసంధానం, Rain water harvesting చాలా చాలా అవసరం అని చెప్పవచ్చును.

6. నదుల అనుసంధానం ద్వారా వర్షచ్ఛాయ ప్రాంతాలకు నీరు లభించని నదులు పారని ప్రాంతాలకు నీటిని మళ్ళించి ఉపరితల మరియు భూగర్భజలాలను పెంచుకోవచ్చు.

7. నీరు పడని ఇంకిపోయిన బోర్లను ఒక సహజ ఇంకుడు గుంతగా మార్చుకోగలగాలి. వర్షపు నీటితో దీనిని నింపి అనగా బోర్లను రీచార్జ్ చేయగలగాలి.

8. 100% భూమిలో 30% ను వర్షపు నీరు నిలువ చేసుకోవడానికి వాడినట్లు వాడినట్లయితే అద్భుతంగా భూగర్భజలాలను పెంచవచ్చని కర్ణాటకకు చెందిన అయ్యప్ప మసగి నిరూపిస్తున్నాడు.

ఈ విధంగా మనం సరైన ప్రణాళికలు చేపడితే తప్ప ప్రజలందరికీ నీటిని అందించలేము.

**ఉదా :** గుజరాత్‌లో "వాటర్ గ్రిడ్ ద్వారా మోడీ ప్రభుత్వం అద్భుత విజయం సాధించింది.

**2. అనేక నదులు నేరు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి ? ఈ నదుల కాలుష్యానికి గల కారణాలను తుంగభద్రానదిని ఉదహరిస్తూ వివరింపుము. (AS 4)**

**జ.** 1. గత రెండు దశాబ్దాలలో చిన్న పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాలు పెరిగాయి.

2. దీనితో నీటికి పరస్పర విరుద్ధ అవసరాలు మరింత సంక్లిష్ట రూపం దాల్చాయి. పారిశ్రామికీకరణ పట్టణ ప్రాంతాల పెరుగుదల వల్ల కొంతమంది జీవన ప్రమాణాలు పెరిగాయి.

3. వీటివల్ల ముఖ్యంగా పరిశ్రమల వలన కాలుష్యం పెరిగింది.

4. చుట్టూ ఉండే ప్రతి చెత్త చివరికి నదుల్లోకి చేరుతుంది. ప్రజలలో సామాజిక బాధ్యత కొరవడింది. స్థానిక ప్రజల చొరవ, చైతన్యం లోపించాయి.

5. తుంగభద్రానదీ పరివాహక ప్రాంతంలో 27 భారీ 2543 చిన్న పారిశ్రామిక సంస్థలు ఉన్నాయి. ఇవి రోజుకు పెద్ద మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి.


6. నదిలోకి కలుషిత జలాలను వదలడానికి అనుమతించారు.

7. 1984 నదిలోకి పెద్ద మొత్తంలో బెల్లపుమడ్డి వదిలితే పెద్ద మొత్తంలో ఆందోళన జరిగింది.

8. నదులను కాలుష్యం నుంచి కాపాడే చట్టాలేవీ సమర్థవంతంగా పనిచెయ్యక పోవడంతో నదీ వ్యవస్థలు కాలుష్యానికి గురి అవుతూనే ఉన్నాయి.

❖❖❖

# 6. ప్రజలు
# (PEOPLE)



## I. ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో శ్రామికులలో ఎంతశాతము అవ్యవస్థీకృత రంగంలో ఉన్నారు ? **(92%)**

2. భారతదేశంలో మొదటి జనగణన ............. **(1872)**

3. భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణన ........... **(1881 (10 సంవత్సరాల కొకసారి))**

4. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు ? **(సెన్సెక్స్ ఆఫ్ ఇండియా అనే కేంద్రప్రభుత్వం)**

**5. దేశజనాభాను ప్రధానంగా ఎన్ని వర్గాలుగా విభజిస్తారు ?**

**జ.** జనాభా వర్గీకరణ

- పిల్లలు (15 సంవత్సరాల లోపువాళ్ళు)
- పనిచేసే వయస్సు (15–59 సంవత్సరాలు)
- వృద్ధులు (59 సంవత్సరాలు పైబడిన వాళ్ళు)

**6. లింగ నిష్పత్తి అనగానేమి ?**

**జ.** జనాభాలో ప్రతి వేయి (1000) మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది.

**7. భారతదేశంలో ప్రతి వంద (100 మంది మగపిల్లలకు ఎంతమంది ఆడపిల్లలు ఉన్నారు ?**

**జ.** 103 మంది.

**8. శ్రామిక జనాభా వయస్సు ?**

**జ** 15 నుండి 59 సంవత్సరాల వయస్సు

**9. శ్రామిక జనాభా వర్గీకరణ ఏమిటి ?**

**జ.** **శ్రామిక జనాభా – 4 భాగాలు**

- సొంత భూమి (లేదా) కౌలుకు తీసుకున్న భూమిని సాగుచేసే రైతులు
- ఇతరులలో భూములలో పనిచేసే వ్యవసాయ కూలీలు
- అవ్యవస్థీకృత రంగంలోకి కార్మికులు ఉదా : బీడీలు, అగ్గిపుల్లలు బొమ్మలతయారి
- ఫ్యాక్టరీలు వ్యాపార వాణిజ్య సంస్థలలో పనిచేసేవారు

**10. అక్షరాస్యత శాతము అనగానేమి ?**

**జ.** ఏడేళ్ళ పైన ఉండి ఏదైన ఒక భాషలో అర్థవంతంగా చదవగలగడం / రాయగలగడం చేస్తే వారిని అక్షరాస్యులంటారు. జనాబాలో వీరి శాతాన్ని "అక్షరాస్యతా శాతం" అంటారు.

**11. జనాభా మార్పు అనగానేమి ?**

**జ.** పది సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభా మార్పు అంటారు.

**12. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి ?**

**జ.** జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు – 3

జననాలు | మరణాలు | వలసలు

**13. వివిధ సంవత్సరాలలో అక్షరాస్యత వివరాలు తెలుపుము.**

**జ.** అక్షరాస్యత

1947 – 12%

2001 – 64.84%

2011 – 74.04%

**14.** **2011 అక్షరాస్యత – 74.04%**

**జ.** పురుషుల అక్షరాస్యత (82.14%)

స్త్రీల అక్షరాస్యత (65.46%)

**15. ఫెర్టిలిటి శాతము అనగానేమి ?**

**జ.** ఒక మహిళకు పుట్టే మొత్తం పిల్లలు .

**16.** **ఫెర్టిలిటి శాతము వివరాలు**

**జ.** భారత్ 2.7%

ఆంధ్రప్రదేశ్ 1.9%

**17. 1960లో ఫెర్టిలిటి శాతము ఎంత ?**

**జ.** 5.6% కంటే ఎక్కువ.

**18. జనసాంద్రత అనగానేమి ?**

**జ.** ఒక చదరపు కిలోమీటరుకు సగటున నివసించే జనాభాను "జనసాంద్రత" అంటారు.

**19. భారతదేశ జనసాంద్రత ఎంత ?**

**జ.** 382

**20. భ్రూణహత్య (అబార్షన్) అనగానేమి ?**

**జ.** మగపిల్లవాడు కావాలనుకోవడం వలన గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే చంపేయడాన్ని "భ్రూణహత్య" అంటారు.

**21. ఫెర్టిలిటి శాతం రెండుకి దగ్గరగా ఉంటే ఏమిటి అర్థం ? చర్చించండి.**

**జ.** ఫెర్టిలిటి శాతం 2కి దగ్గరగా ఉంటే జంటలు ఇద్దరు పిల్లలను కనాలని కోరుకుంటున్నారని అర్థము.

## 2 మార్కుల ప్రశ్నలు

**1. సమాజంలో స్త్రీ వివక్ష పోవాటంటే ఏం చేయాలి ?** **(AS 4)**

**జ.** 1. మహిళల పట్ల వివక్షతను తగ్గించటానికి మహిళ చదువు ఉపయోగపడుతుంది.

2. సమాజంలో ప్రతి ఒక్కరిలో మార్పు వస్తేగానీ ఈ సమస్య పరిష్కారం కాదు.

3. విద్యవల్ల బాలికలలో మరణాల శాతం తక్కువగా ఉంటుంది.

4. అమ్మాయిల చదువు ప్రోత్సాహకాలు ప్రకటించాలి.

5. అమ్మాయిల పట్ల వివక్షత చూపించే పాఠ్యాంశాలు తొలగించాలి.

**2. కింది పేరాను చదివి సమాధానం రాయండి.** **(AS 2)**

"భారతదేశలోకి కేరళ వంటి ప్రాంతాలలో లింగనిష్పత్తి మెరుగ్గా ఉంది. అదే మరికొన్ని ప్రాంతాలల్లో ఈ నిష్పత్తి తక్కువగా ఉంది. ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే లింగవివక్షత భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనపడటం లేదు".

ఆడపిల్లల పట్ల వివక్షతను సమర్థిస్తావా! (వ్యాఖ్యానించుము)

నీ అభిప్రాయమేమి.

**3. లింగ నిష్పత్తి చాలా ఎక్కువగాని, లేదా చాలా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.**

**(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన) (AS 4)**

**జ.** 1. లింగనిష్పత్తిలో అసమానతలు జననరేటును ప్రభావితం చేస్తాయి.

2. పురుషులకు వివాహం జరగటం కష్టం అవుతుంది.

3. నేర రేటును ప్రభావితం చేస్తుంది.

4. ఈ నిష్పత్తి సంపద పంపిణీని, అధికార హోదాలను అన్నింటిని ప్రభావితం చేస్తుంది.

5. లింగనిష్పత్తి, చాలా ఎక్కువగాని, తక్కువగాని ఉంటే సామాజికంగా చాలా తేడా వస్తుంది.

**4. వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తికి, వ్యవసాయ కూలీకి మధ్యగల తేడాలేమిటి ?**

జ.

| వ్యవసాయం సాగుచేసే వ్యక్తి | వ్యవసాయ కూలీ |
|---|---|
| 1. సమాజంలో గౌరవము ఉంటుంది. | 1. సాధారణ వ్యక్తిగా జీవిస్తాడు. |
| 2. తాను పండించే పంటపై ఆధారపడతాడు. | 2. లభించే కూలీపై ఆధారపడతాడు. |
| 3. ఆదాయం ఎక్కువ | 3. ఆదాయం పరిమితం. |
| 4. విరామ కాలంలో ఏదైనా వృత్తి (వ్యాపారం చేయవచ్చు) | 4. వ్యవసాయ పనులు లేనప్పుడు ఇతర పనులకు వెళతారు. |
| 5. ఆదాయంలో కొంత మిగులు ఉంటుంది. | 5. పరిమిత ఆదాయంతో కుటుంబ పోషణ అంతంత మాత్రంగా ఉంటుంది. |

**5. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణాలేమిటి ?**

జ. 1. ప్రపంచంలో అత్యధిక జనసాంద్రత గల దేశాలలో భారతదేశం ఒకటి.

2. 2011లో భారతదేశ జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 382.

3. పశ్చిమ బెంగాల్ జనసాంద్రత 904. అరుణాచలప్రదేశ్ 13.

4. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాలలో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది.

**జనసాంద్రతను ప్రభావితం చేసే అంశాలు :**

A) భూభాగం కొండలు, రాళ్ళతో ఉండడం.

B) తక్కువ వర్షపాతము

C) లోతు తక్కువ, అంతగా సారవంతానికి నేలలు

D) ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు.

## 4 మార్కుల ప్రశ్నలు

**1. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య తేడాలను పేర్కొనండి.** **(విషయావగాహన)**

జ. 1. జనాభా పెరుగుదల జననాల, మరణాల రేటుపై ఆధారపడి ఉంటుంది.

2. ప్రతి పది సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుకి జనాభాలో మార్పు అంటారు. ఈ మార్పుకి అంకెలలోను, శాతంలోను వ్యక్తపరచవచ్చు.

3. జనాభా మార్పు అనేది వలసల ప్రాధాన్యత గల అంశం.

4. జనాభా మార్పు = తరువాతి కాలం నాటి జనాభా – ముందు కాలాలనాటి జనాభా (మార్పు ధనాత్మకమైతే జనాబా పెరిగిందంటారు. ఋణాత్మకమైతే జనాభా తగ్గిందంటారు)

5. జనాభా పెరుగుదల దేశం మొత్తానికి దశాబ్దానికోసారి లెక్కిస్తారు.

6. జనాభా మార్పు నిరంతర ప్రక్రియ.

7. జనాభా వేరు. విస్తరణలను వలసలు బాగా ప్రభావితం చేస్తుంది.

**2. అభివృద్ధికి అక్షరాస్యత ఎలా ప్రభావితం చేస్తుంది ? (సమకాలీన అంశాలపై ప్రతిస్పందన) (AS 4)**

**జ.** 1. అక్షరాస్యత మూఢనమ్మకాలన వదిలి శాస్త్రీయంగా ఆలోచిస్తారు.

2. వస్తూత్పత్తిలో నూతన విధానాలను అవలంబించి జాతీయోత్పత్తిని పెంచుతారు.

3. అధిక ఆదాయాన్ని పొంది జాతీయాదాయాన్ని పెంచుతారు.

4. ఉత్తమ పౌరులుగా బాధ్యతలను నిర్వర్తించగలరు.

5. ఉత్తమ సహజ రూపకల్పనకు కృషిచేస్తారు.

6. తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారు.

7. నూతన పరికరాలు / విధానాలు కనుగొనేందుకు దోహదపడతారు.

**3. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జనాభా వేగంగా పెరగటానికి కారణాలు ఏమై ఉండవచ్చు ?**

**(AS 4) (విషయావగాహన)**

**జ.** 1. అభివృద్ధి చెందిన వైద్య విద్య

2. కరువు సహాయం, ఆహారధాన్యాల తరలింపు, కరువు ప్రభావం తగ్గిపోయింది.

3. మంచినీటి సరఫరా (కలుషిత నీరు అనేక రోగాలకు కారణం)

4. టీకాలు, యాంటిబయాటిక్స్ వల్ల మెరుగైన ఆరోగ్యం

5. మెరుగైన ఆరోగ్యం

6. మరణాల శాతం తగ్గి, జననాల శాతం ఎక్కువగా ఉండటం.

7. పంచవర్ష ప్రణాళికల ద్వారా అభివృద్ధి

8. మూఢనమ్మకాలు.

**4. ఈక్రింది పేరాను చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఒక సంవత్సరంలో 1000 మంది జనాభాకి ఎంతమంది సజీవ పిల్లలు పుట్టారో అది జజనాల రేటు, ఉదాహరణకు 1992లో భారతదేశంలో జననాల రేటు 29. అంటే ఆ సంవత్సరంలో, దేశంలో ప్రతి 1000 మంది జనాభాకు 29 జననాల ఉన్నాయని అర్థము. మరణాల రేటు అన్నది ఒక సంవత్సరంలో ప్రతి 1000 మందికి చనిపోయిన వాళ్ళ సంఖ్య. 1992 సంవత్సరానికి అప్పటి జనాభాలో ప్రతి 1000 మందికి 19 మంది చనిపోయారు. అంటే వీటిని బట్టి ఆ సంవత్సరంలో ప్రతి 1000 మందికి అదనంగా 19 మంది చేరారని అర్థం. ఈ సంఖ్య శాతంగా చెప్పాలంటే అది 1.9% అంటే 1992లో జనాభా 1.9 శాతం పెరిగిందన్నమాట.

**1. జననాల రేటు అంటే ఏమిటి ?**

**జ.** ఒక సంవత్సరంలో 1000 మంది జనాభాకి ఎంతమంది సజీవ పిల్లలు పుట్టారో అది జననాల రేటు.

**2. 1992లో భారతదేశంలో జననాల రేటు ఏది ?**

**జ.** 29

**3. మరణాల రేటు అంటే ఏమిటి ?**

**జ.** మరణాల రేటు అన్నది ఒక సంవత్సరంలో ప్రతి 1000 మందికి చనిపోయిన వాళ్ళ సంఖ్య

**4. 1992లో ఎంతమంది చనిపోయారు ?**

**జ.** 19 మంది చనిపోయారు.

**ఈ క్రింది పేరాను చదవి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**5.** భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ గణన 1881లో జరిగింది. అప్పటి నుండి ప్రతి 10 సంవ్సరాలకు ఒకసార క్రమం తప్పకుండా జనగణన చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 121,01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు 58,64,69,174 మంది స్త్రీలు.

**1. భారతదేశంలో మొదటి జనగణన ఎప్పుడు జరిగింది ?**

**జ.** 1872లో

**2. జనగణన ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది ?**

**జ.** 10 సంవత్సరాలకు ఒకసారి

**3. మొదటి సంపూర్ణగణన ఎప్పుడు జరిగింది ?**

**జ.** 1881లో

**4. 2011లో భారతదేశ జనాభా ఎంత ?**

**జ.** 2011లో భారతదేశ జనాభా 121,01,93,422.

**ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. భారతదేశంలోకి శ్రామికులలో................. మంది అవ్యవస్థీకృత రంగంలో ఉన్నారు. **(92 శాతం)**
2. ........... ఒకసారి భారతదేశంలోకి ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. **(10 సంవత్సరాలకు)**
3. 2011లో భారతదేశ జనసాంద్రత చదరపు కిలోమీటరుకి ....................... వ్యక్తులు. **(382)**
4. జనసాంద్రతలో తేడాలు పశ్చిమ బెంగాల్‌లో ...................... నుంచి అరుణాచలప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. **(904)**
5. 1960లో భారతదేశ ఫెర్టిలిటి రేటు ............. **(5.6 కంటే ఎక్కువ)**
6. జనాభా వృద్ధి శాతాన్ని ................... శాతం అని కూడ అంటారు. **(వార్షిక వృద్ధి)**
7. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యల్ప జనసాంద్రత కలిగిన రాష్ట్రం ....................... **(అరుణాచలప్రదేశ్)**
8. భారతదేశంలో ప్రతి వందమంది మగపిల్లలకు ................. మంది ఆడపిల్లలు పుడుతున్నారు. **(103)**
9. 2011 లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు ....................... మంది స్త్రీలు కలరు. **(940)**
10. ...................... నాటికి అక్షరాస్యత 74.04 శాతం. **(2011)**

**4 మార్కుల ప్రశ్నలు**

**6. క్రింద ఇచ్చిన గణాంకాలను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

| ప్రాంతము | హర్యానా | పంజాబ్ | ఆంధ్రప్రదేశ్ | కేరళ | అమెరికా |
|---|---|---|---|---|---|
| లింగనిష్పత్తి | 870 | 880 | 970 | 1040 | 1050 |

**ఎ. లింగనిష్పత్తి ఎంతమంది పురుషులకు లెక్కిస్తారు ?**

**జ.** 1000 మంది పురుషులకు

**బి. పై పట్టికలో భారతదేశంలో అత్యదిక లింగనిష్పత్తి ఏ రాష్ట్రంలో కలదు ?**

**జ.** కేరళ (1040)

**సి. అమెరికా యొక్క లింగ నిష్పత్తి ఎంత ?**


**జ.** 1050

**డి. పై పట్టికలో అత్యల్ప లింగనిష్పత్తి గల రాష్ట్రం ఏది ?**

**జ.** హర్యానా

**7. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**జ. భారతదేశ జనాభా – మిలియన్లలో (1901–2011)**



**ఎ) పైన ఇచ్చిన గ్రాఫ్ మనకు ఏ విషయాన్ని తెలియజేస్తుంది ?**

**జ.** జనాభా పెరుగుదలకు

**బి) 1901లో జనాభా ఎంత ?**

**జ.** 233 మిలియన్లు

**సి) ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది ?**

**జ.** 1931 నుంచి

**డి) 2011 నాటికి భారతదేశ జనాభా ఎన్ని మిలియన్ కోట్లకు చేరుతుంది ?**

**జ.** 120 కోట్లకు

**ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| A | | B |
|---|---|---|
| i) శ్రామిక జనాభా | ( ) | a) 1872 |
| ii) ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత | ( ) | b) 1881 |
| iii) భారత్ జనసాంద్రత | ( ) | c) 15–59 సంవత్సరాలు |
| iv) మొదటి జనగణన | ( ) | d) 16–60 సంవత్సరాలు |
| v) భారతదేశ పెర్టిలిటి శాతము | ( ) | e) 64.84% |
| | | f) 382 |
| | | g) 2.7% |
| | | h) 1.9% |

**2.**

| A | | B |
|---|---|---|
| i) సంపూర్ణ జనగణన | ( ) | a) 1.9% |
| ii) పిల్లల జనాభా | ( ) | b) 2.7% |
| iii) వృద్ధులు | ( ) | c) 14 సంవత్సరాల లోపువారు |
| iv) భారతదేశ అక్షరాస్యత | ( ) | d) 15 సంవత్సరాల లోపువారు |
| v) ఆంధ్రప్రదేశ్ ఫెర్టిలిటీ | ( ) | e) 59 సంవత్సరాలు పైబడినవారు |
| | | f) 60 సంవత్సరాలు పైబడినవారు |
| | | g) 1881 |
| | | h) 4.04% |

**3.** **A** **B**

| | A | | | B |
|---|---|---|---|---|
| i) | 1947లో అక్షరాస్యత | ( ) | a) | 970 |
| ii) | ఆంధ్రప్రదేశ్ జనసాంద్రత | ( ) | b) | 12% |
| iii) | అమెరికా లింగనిష్పత్తి | ( ) | c) | 15% |
| iv) | కేరళ లింగనిష్పత్తి | ( ) | d) | 308 |
| v) | ఆంధ్రప్రదేశ్ లింగనిష్పత్తి | ( ) | e) | 1050 |
| | | | f) | 1040 |
| | | | g) | 880 |

**4.** **A** **B**

| | A | | | B |
|---|---|---|---|---|
| i) | అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం | ( ) | a) | తూర్పు గోదావరి |
| ii) | అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం | ( ) | b) | పశ్చిమ గోదావరి |
| iii) | అవ్యవస్థీకృత రంగము | ( ) | c) | అరుణాచలప్రదేశ్ |
| iv) | ఆంధ్రప్రదేశ్ అత్యధిక జనాభా గల జిల్లా | ( ) | d) | 92% |
| v) | ఆంధ్రప్రదేశ్ ఫెర్టిలిటీ | ( ) | e) | 75% |
| | | | f) | సెన్సెక్స్ ఆఫ్ ఇండియా |
| | | | g) | మానవ వనరుల శాఖ |
| | | | h) | కేరళ |

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | c | e | f | a | g |
| 2. | g | d | e | h | a |
| 3. | b | d | e | f | a |
| 4. | c | h | d | f | a |

❖❖❖

# 7. ప్రజలు - నివాస ప్రాంతాలు

## I. లక్ష్యాత్మక ప్రశ్నలు

1. సిమ్లా పట్టణము ప్రస్తుతము ఏ రాష్ట్ర రాజధాని ? **(హిమాచల్‌ప్రదేశ్)**
2. ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినీ ......... అంటారు. **(నివాస ప్రాంతము)**
3. నగరాలు, పట్టణాల సంఖ్య అధికంగా పెరగడాన్ని.......... అంటారు. **(పట్టణీకరణ)**
4. లధక్ ప్రాంతం ఏ రాష్ట్రంలోఉంది ? **(జమ్ము & కాశ్మీర్)**
5. తొలి మానవులు ఉపయోగించిన పరికరాలు వేటితో తయారుచేసుకున్నారు ? **(రాళ్ళతో)**
6. మానవులు సుమారు ఎన్ని లక్షల సంవత్సరాలు పాటు వేటగాళ్ళుగా జీవించారు ? **(1.8 లక్షల సంవత్సరాలు)**
7. తొలి మానవులు ఎలాంటి జీవనం గడిపేవారు ? **(సంచార జీవులు)**
8. ఎన్ని సంవత్సరాల క్రింతం మానవుడు వ్యవసాయం ద్వారా ఆహార ఉత్పత్తి చేసే దశను చేరుకున్నాడు ? **(10,000 సంవత్సరాల క్రితం)**
9. మధ్యప్రదేశ్‌లోని ఆదిమానవుడు నివసించిన రాతి గుహలు గల ప్రాంతము ........... **(భీంబేడ్కా)**
10. ప్రకృతిలోని పరిస్థితులకు ప్రజలు బాగా అర్థం చేసుకోవడానికి దోహదపడిన అంశము ..........**(వ్యవసాయ అభివృద్ధి)**
11. భారతదేశాన్ని పాలించిన అనేక రాజ్యాలకు ............ కేంద్రంగా ఉండేది. **(ఢిల్లీ)**
12. భారతదేశంలోని అతిపెద్ద నగరము ................ **(ఢిల్లీ)**
13. 1951 నుండి గత 60 సంవత్సరాలలో ఢిల్లీ నగర జనాభా ఎన్ని రెట్లు పెరిగింది ? **(8 రెట్లు)**
14. వ్యవసాయం చెయ్యని ప్రజలు ఉండే ప్రాంతాలు .......... **(పట్టణ నివాస ప్రాంతాలు)**
15. ఢిల్లీ నగరంలో జనాభా పెరుగుదలకు ప్రధానకారణం ఏమి ? **(వలస వచ్చిన ప్రజలు)**
16. ఢిల్లీ నగరంలో చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలు గల ప్రాంతాలను ఏమటారు ? **(జుగ్గి జోప్డి ప్రాంతాలు)**
17. D.D.A అనగా – ఢిల్లీ అభివృద్ధి సంస్థ **(Delhi Development Authority)**
18. ఒక ప్రాంత లక్షణాలను గురించి తెలియజేసేది ? **(ప్రదేశము)**
19. ప్రతాపగఢ్ కోటను నిర్మించిన వారు ? **(ఛత్రపతి శివాజీ)**
20. ఒక ప్రాంతానికి ఇతర ప్రదేశాలతో ఉన్న సంబంధాలను తెలియజేయు అంశము ......... **(పరిస్థితి)**
21. విశాఖపట్టణం ఏ రాష్ట్రంలో ఉంది ? **(ఆంధ్రప్రదేశ్)**
22. ముంబై, చెన్నై వంటి నగరాలను బ్రిటిష్ వారు ఏ విధంగా ఉపయోగించుకున్నారు ? **(సహజ వనరుల దోపిడి)**
23. ఏ యూరోపియన్ రాజ్యము విశాఖపట్టణమును వశపరచుకున్నారు. **(బ్రిటన్)**

24. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అతి పెద్ద సహజసిద్ధమైన ఓడరేవు **(విశాఖపట్టణం)**

25. గ్రామాలకు ఇతర ప్రదేశాలతో సంబంధానికి ముఖ్యమైన వేదిక **(సంత)**

26. సంతల వల్ల వేరు వేరు గ్రామాల మధ్య ............ కూడా కుదురుతాయి. **(వివాహ సంబంధాలు)**

27. భారతదేశంలో నగరాలు, పట్టణాలలో నివసిస్తున్న జనాభా .............. **(35 కోట్లు)**

28. భారతదేశంలో అత్యధిక జనాబా గల నగరము ............ **(ముంబాయి (1.84 కోట్లు))**

29. పది లక్షల నుండి కోటి మధ్య జనాభా ఉన్న నగరాలను ఏమంటారు ? **(మెట్రోపాలిటన్ నగరాలు)**

30. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది ? **(ఢిల్లీ)**

31. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది ? **(హైదరాబాద్ (శంషాబాద్))**

32. సువర్ణభూమి అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది ? **(బ్యాంకాక్ (థాయ్‌లాండ్))**

33. హిత్రో అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది ? **(లండన్ (ఇంగ్లాండ్))**

34. బరంపురం ఏ రాష్ట్రంలో ఉంది ? **(ఒడిస్సా)**

35. బరంపురం నగరపాలక సంస్థ నిర్మిస్తున్న ఘన వ్యర్థపదార్థాల శుద్ధి కర్మాగారాన్ని వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు ఏ గ్రామానికి చెందినవారు ? **(మొహ్రదా)**

36. మొహ్రదా పంచాయితీ సర్పంచ్ ............ **(సాధనా మొహతి)**

37. 2009లో నిర్వహించిన సర్వే ప్రకారము బరంపురంలో రోజు ఎన్ని టన్నుల ఘన వ్యర్థపదార్థాలు ఉత్పన్నం అవుతున్నాయి? **(150 టన్నులు)**

38. I.F.C. ని విస్తరించండి. **(అంతర్జాతీయ ద్రవ్యసంస్థ (International Financial Corporation))**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. నివాస ప్రాంతం అంటే ఏమిటి ?**

**జ.** ఒక ప్రదేశంలో గతి నివాస స్థలాలను, జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతిని నివాస ప్రాంతం అంటారు.

**2. సంచార జీవులు అనగా ఎవరు ?**

**జ.** తొలి మానవులు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణం చేస్తూ ఆహారాన్ని సేకరించేవారు. వీరినే సంచార జీవులు అంటారు.

**3. జుగ్గి జోప్డి అనగానేమి ?**

**జ.** చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని ఢిల్లీ ప్రాంతంలోని గుడిసెలను జుగ్గి జోప్డి అంటారు.

వీరు ఆహారం కోసం శ్రమించవలసి వచ్చేది.

వీరి యొక్క ప్రధాన వృత్తి వేట.

వీరు అడవులలో ఎక్కువగా జీవిస్తారు.

వీరు వున్న చోటనే వ్యవసాయం చేస్తూ ఆహారాన్ని ఉత్పత్తి చేసేవారు.

వీరి ప్రధానవృత్తి వ్యవసాయం, వర్తకం చేతి వృత్తులు.

వీరు గ్రామాలు, పట్టణాలు, నగరాలలో జీవిస్తారు.

**4. మాస్టర్ ప్రణాళికను నిర్వచించండి.**

**జ.** ప్రతి నగరానికి, వివిధ రకాల ప్రాంతాలు రూపొందించడానికి, స్థలం కేటాయించడానికి నిర్దేశింపబడడిన ప్రణాళికను మాస్టర్ ప్రణాళిక అంటారు.

**5. విశాఖపట్నం గురించి నీకేమి తెలియును ?**

**జ.** విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సహజసిద్ధమైన పెద్ద ఓడరేవు. దీనికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది.

**6. కొన్ని వృత్తి విద్యా కోర్సులకు ఉదాహరనలివ్వండి.**

**జ.** ఇంజనీరింగ్, మెడిసిన్, కామర్స్, (C.A., ICWA) పాలిటెక్నిక్ డిప్లొమా మొదలగునవి.

**7. పట్టణీకరణ అనగానేమి ?**

**జ.** ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులను చేపడుతూ నగరాలు, పట్టణాలలో నివాసం ఏర్పరచుకొంటున్నారు. దీనివల్ల పట్టణ/నగర విస్తీర్ణాలు పెరుగుతూ అన్ని రకాల సౌకర్యాల నిలయమవుతున్నాయి. ఇలా అధిక సంఖ్యలో పట్టణాల పెరుగుదలను పట్టణీకరణ అంటారు.

**8. మహా నగరాలు అని వేటిని అంటారు ?**

**జ.** కోటి జనాభాకి మించి ఉన్న నగరాలను "మహానగరాలు" అంటారు.

**9. విమానాశ్రయ నగరాలు అని వేటిని అంటారు ?**

**జ.** విమానాశ్రయాల చుట్టూ పెద్ద సంఖ్యలో నివాసప్రాంతాలు ఒక నగరంగా ఏర్పడుతుంది. అటువంటి నగరాలను విమానాశ్రయ నగరాలు అంటారు.

**10. B.M.C. అనగానేమి ?**

**జ.** బరంపురం నగరపాలకసంస్థ

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. సంచార జీవన విధానానికి, స్థిర జీవన విధానానికి పోలికలు, తేడాలను పేర్కొనండి.**

**జ.**

| సంచార జీవనము | స్థిర జీవనము |
|---|---|
| 1. ఆహారం కొరకు ఒక ప్రాంతం నుండి మరియొక ప్రాంతానికి సంచారం చేస్తూ ఉంటాయి. | 1. ఆహారాన్ని స్వయంగా ఉత్పత్తి చేసుకొనుటకు ఉన్నచోటనే నివాసాన్ని ఏర్పాటు చేసుకొనే విధానము |
| 2. వీరు రాళ్ళతో తయారు చేసిన పరికరాలు ఉపయోగించేవారు. | 2. వీరు కలప ఇనుముతో తయారుచేసిన పరికరాలను ఉపయోగించేవారు. |

| | |
|---|---|
| 3. వీరు ఆహారం కోసం శ్రమించవలసి వచ్చేది. | 3. వీరు ఉన్నచోటనే వ్యవసాయం చేస్తూ ఆహారాన్ని ఉత్పత్తి చేసేవారు. |
| 4. వీరియొక్క ప్రధాన వృత్తి వేట. | 4. వీరి ప్రధాన వృత్తులు వ్యవసాయం, వర్తకము, చేతివృత్తులు. |
| 5. వీరు అడవులలో ఎక్కువగా జీవిస్తారు. | 5. వీరు గ్రామాలు, పట్టణాలు, నగరాలల జీవిస్తారు. |

**2. స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవటంతో మానవ జీవన శైలి ఎలా మారింది ?**

**జ.** 1. స్థిర నివాసం వల్ల మానవుని జీవన విధానంలో అనేక మార్పులు

2. తొలి మానవులు వేట స్వీకరణ ద్వారా ఆహారాన్ని సమకూర్చుకునేవారు. వారు సంచార జీవనం చేసేవాళ్ళు.

3. వ్యవసాయం చేయడం ఆహార ఉత్పత్తి అనేది వీళ్ళ జీవితాలలో అనేక మార్పులు తీసుకొని వచ్చింది. ఇది 10,000 సం॥రాల క్రితం జరిగింది.

4. దీని కారణంగా మానవులు ఒక ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని వ్యవసాయంతో పాటు వర్తక, ఉద్యోగాలు చేస్తూ జీవించసాగారు.

5. దీనివల్ల ఆహారంకోసం చాలాదూరం తిరగాల్సిన పని తప్పింది. ఒక ప్రదేశంలో ఎక్కువ కాలం ఉండటానికి వీలుపడింది.

**3. ఢిల్లీ నగరం యొక్క జనాభా పెరుగుటకు గల కారణములను పేర్కొనండి.**

**జ.** 1. ఢిల్లీ నగర జనాభా పెరుగుటకు ప్రధాన కారణము వలస వచ్చిన ప్రజలు.

2. కొన్ని దశాబ్దాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కుంటూ దేశం అన్ని ప్రాంతాల నుండి వలస రాసాగారు.

3. దేశ రాజధాని కావడం, పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం వల్ల అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడికి వలస వచ్చి నివసిస్తున్నారు.

4. ఈ వలసల వల్ల జనాభా పెరగడంతో పాటు, నివాస ప్రాంతాల విస్తీర్ణం పెరిగింది.

**4. మాస్టర్ ప్రణాళిక అనగానేమి ? దానిని గురించి వివరించుము.**

**జ.** 1. ప్రతి నగరానికి వివిధ రకాల ప్రాంతాలు రూపొందించటానికి భూమిని కేటాయించడానికి ఒక ప్రణాళికను రూపొందించడము జరుగుతుంది. దీనినే మాస్టర్ ప్రణాళిక అంటారు.

2. ఏ నగరంలోనైనా నివాస ప్రాంతాలకు అనువుగా మార్కెట్లు, పాఠశాలలు, పారిశ్రామిక ప్రాంతాలు, కార్యాలయ ప్రాంతాలు, ఉద్యానవనాలు, వినోద స్థలాలు వంటివి ఉండాలి.

3. అటువంటి అన్ని సౌకర్యాలను కల్పించడానకి నివాసప్రాంతాల అభివృద్ధికి గాను ఆయా ప్రాంతాలలో ఎలంటి రోడ్లు ఉండాలి? ఎంత విద్యుత్తు అవసరము ? నీటి సరఫరా ఎక్కడి నుండి ఎంత మేరకు అందించాలి ? పారిశుద్ధ్య పరిస్థితులు ఎలా కల్పించాలి ? వంటి అంశాలతో ప్రణాళికలను రూపొందిస్తారు.

4. వీటిని అనుసరించి ఆయా నగర అభివృద్ధి సంస్థలు కార్యక్రమాలను నిర్ణయిస్తారు.

**5. భారత దేశంలోని విమానాశ్రయ నగరాలను పేర్కొనండి.**

జ. 1. బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయము (కర్ణాటక)

2. గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయము (ఢిల్లీ)

3. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయము (హైదరాబాద్, తెలంగాణ)

**6. ఇతర దేశాలలో కొన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలను పేర్కొనండి.**

జ. 1. సువర్ణ భూమి అంతర్జాతీయ విమానాశ్రయము (బ్యాంకాక్, థాయ్‌లాండ్)

2. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయము (దుబాయి, U.A.E.)

3. కైరో అంతర్జాతీయ విమానాశ్రయము (కైరో, ఈజిప్ట్)

4. లండన్ హిత్రో విమానాశ్రయము (లండన్, U.K.)

**7. పట్టణీకరణ వల్ల ఏర్పడే సమస్యలను పేర్కొనుము.**

జ. 1. పట్టణంలో నివసించే ప్రజలందరికీ గృహవసతి, నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం కష్టం అవుతుంది.

2. పట్టణాలలో వాహనాల వినియోగం పెరగడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతుంది.

3. అందువల్ల వాతావరణ మార్పులకు, ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది.

4. పట్టణాలలో మురుగు నీటిపారుదల సౌకర్యాలు సరిగ్గా లేకపోతే అది ఎన్నో అంటువ్యాధులకు దారితీయవచ్చు.

5. పట్టణాలలో ప్లాస్టిక్ వాడకం వల్ల మరియు పారిశ్రామిక వ్యర్థ పదార్థాల కారణంగా పర్యావరణం దెబ్బతింటుంది.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు నివసిస్తున్న ప్రాంతమును ఉదహరిస్తూ వివరించండి.**

జ. **1. ప్రదేశము :** ఒక ప్రాంత లక్షణాలు అనగా మిట్టపల్లాలు సముద్రానికి ఎంత ఎత్తులో ఉంది. నీటి వనరులు, నేలలంకాలు, భద్రత, ప్రకృతి శక్తులు మొదలగు అంశాలను గూర్చి తెలియజేయడాన్ని ప్రదేశము అంటారు.

**2. పరిస్థితి :** ఒక ప్రదేశానికి ఇతర ప్రదేశాలతో ఉన్న సంబంధాన్ని తెలియజేయడాన్ని పరిస్థితి అంటారు.

1. ఉదా : 1. కర్నూలును పూర్వము కందనవోలు అనేవారు. తరువాత అది జిల్లా కేంద్రంగా ఏర్పడింది.

2. కర్నూలు జిల్లాలో తూర్పు, దక్షిణ భాగంలో మంచి సారవంతమైన నేలలు ఉన్నాయి.

3. ఈ భాగంలో ఎత్తైన పర్వతాలు, కొండలు, అడవులు మంచి నీటిపారుదల సౌకర్యాలు ఉన్నాయి.

4. పశ్చిమ భాగంలో వేలల్లో సారం తక్కువ, నీటి పారుదల సౌకర్యాలు తక్కువ.
5. కర్నూలు జిల్లాను ఇతర జిల్లాను ఇతర జిల్లాలతో, దేశంలోని ఇతర ముఖ్య పట్టణాలతో కలుపుతూ రైలు, రోడ్డు మార్గాలున్నాయి.
6. భారతదేశంలో అత్యంత పొడవైన జాతీయ రహదారి (NH-7) లేదా (NH-44) కర్నూలు జిల్లా గుండా పోతుంది.

**2. వివిధ ప్రాంతాలను భారతదేశ జనాభా, గణక విభాగము ఎలా నిర్వహిస్తుంది ? పరిమాణం ఇతర అంశాల రీత్యా వాటిని ఎలా వ్యవస్థీకరిస్తుంది ?**

**జ.**

| వ. సంఖ్య | **ఉపయోగించు ప్రామాణికాలు** | **నివాస ప్రాంతాలు** | **ఉదా:** |
|---|---|---|---|
| 1. | కోటికి మంచిన జనాభా గల నగదులు | మహానగరాలు | ముంబై, ఢిల్లీ, కోల్‌కత్తా |
| 2. | 10 లక్షల నుడి కోటి మధ్య జనాభా గల నగరాలు | మెట్రోపాలిటన్ నగరాలు | చెన్నై, హైదరాబాద్, కోల్‌కత్తా |
| 3. | ఒక లక్ష నుండి 10 లక్షల మధ్య జనాభా గల ప్రాంతాలు | క్లాస్ – 1 పట్టణాలు | విశాఖ, విజయవాడ, రాజమండ్రి |
| 4. | 5,000 నుండి 1 లక్ష మధ్య జనాభా గల ప్రాంతాలు | పట్టణాలు | నంద్యాల, మంగళగిరి, కాకినాడ |
| 5. | నిర్దిష్ట సరిహద్దు గల ప్రాంతాలు | రెవిన్యూ గ్రామాలు | |
| 6. | రెవిన్యూ గ్రామానికి అనుబంధించబడిన నివాస గ్రామాలు | హమ్లేట్ ఆవాస ప్రాంతాలు | |

**3. నివాస ప్రాంతాలు ఎందుకు మారతాయి ?**

**జ.** ప్రజలు నివసించే నివాస ప్రాంతాలు మారుటకు అనేక కారణాలు ఉన్నాయి. అవి :

1. జీవనోపాధి అవకాశాల కోసం వలస వెళ్ళడం.
2. విద్యా, ఉద్యోగ సౌకర్యాల కోసం పెద్ద పట్టణాలకు, నగరాలకు వెళ్ళడం.
3. మెరుగైన వైద్య సేవలు పొందుటకు నగరాలకు వెళ్ళడం.
4. ఉద్యోగస్తులు తరుచుగా బదిలీ అవుతుండడం వల్ల వివిధ ప్రాంతాలకు వెళ్ళడం.
5. వ్యాపార అవసరాల కొరకు వివిధ పట్టణాలు, నగరాలకు వెళ్ళడం.
6. సారవంతమైన వ్యవసాయ భూములు లేని ప్రాంతాల నుండి సారవంతమైన వ్యవసాయ భూములు ఉన్న ప్రాంతాలకు వెళ్ళడం.
7. వివిధ రంగాలలో ఉపాధి ఉద్యోగం పొందుటకు శిక్షణ నిమిత్తము పెద్ద పట్టణాలలో, నగరాలకు వెళ్ళడం.
8. ఉమ్మడి కుటుంబాలు విడిపోయి వ్యక్తి కుటుంబాలు ఏర్పడడం వల్ల వేరే ప్రాంతాలకు వెళ్ళడం.

పై కారణాల వల్ల నివాస ప్రాంతాలు మారుతూ ఉంటాయి.

❖❖❖

# 8. ప్రజలు - వలసలు

**I. ఖాళీలను పూరింపుము.**

1. .................. అంటే ఒక వ్యక్తి పుట్టిన ప్రదేశము, **(జన్మస్థలం)**
2. రామయ్య హైదరాబాద్‌కు వసల వచ్చిన ఒక ............... **(టీచర్)**
3. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం .................. మంది వలస వెళ్ళారు. **(30.7 కోట్లు)**
4. ఆడవారిలో వలసకు ప్రధాన కారణం ................ **(వివాహం)**
5. మగవారిలో వలసకు ప్రధాన కారణం .................. లేక ...................... **(ఉపాది, ఉపాధికి అన్వేషణ)**
6. జాతీయ జనాభా గణన ప్రకారం భారతదేశంలో ప్రతి .................. వ్యక్తి వలస వచ్చిన వాళ్ళే. **(నాల్గవ)**
7. మహారాష్ట్రలో మొత్తం ..................... సహకార చక్కెర కర్మాగారాఉల ఉన్నాయి. **(186)**
8. ............... ఆనకట్ట కట్టిన తర్వాత మహారాష్ట్రలో పెద్దగా చెరకు సాగుచేస్తున్నారు. **(కోయినా)**
9. ప్రతి సంవత్సరం చెరకు నరకడానికి మధ్య మహరాష్ట్ర నుంచి పశ్చిమ మహారాష్ట్రకు ............. కూలీలు వలస వెళతారు. **(6,50,000)**
10. మహారాష్ట్రలో చెరకు నరకు వలస కూలీల చిన్న గుడిసెలను ................ అంటారు. **(కోపి)**
11. మహారాష్ట్రలో చెరకు నరకు కూలీల వలస ఒక ప్రాంతము నుండి మరొక ................ ప్రాంతానికి వెళ్ళవచ్చు. **(గ్రామీణ)**
12. మనదేశంలో ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వలస వెళ్ళిన వారు ............. మంది. **(13%)**
13. భారతదేశంలోని వలస వెళ్ళిన వారిలో ................. మంది రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వలస వెళ్ళినవారు. **(84.2%)**
14. మహారాష్ట్రలోని చేపల ప్రాసెసింగ్ కర్మాగారాల్లో పనిచేయుటకు ఏటా ............. నుండి 50,000 మంది మహిళలు వలస వెళతారు. **(కేరళ)**
15. ............. జాతి పురుషులు ఒరిస్సాలోని గనులలో పనులు చేయుటక వలస వెళతారు. **(ముండా, సంతార్)**
16. వలస కార్మికులకు పట్టణాలలో ................. లో పని దొరకటం కష్టం. **(వ్యవస్థీకృత రంగం)**
17. కుటుంబ సభ్యులకు మరిన్ని అవకాశాలు అధిక ఆదాయాలు .............. ఉంటాయన్న ఆశతో ప్రజలు వలస వెళతారు. **(మెరుగైన సేవలు)**
18. ................ గిరిజన జాతికి చెందిన మగవాళ్ళు అస్సాంలోని తోటల పనికి వలస వెళతారు. **(సవర)**
19. భారతీయులు విదేశాలు వెళ్ళి పని చెయ్యడాన్ని ................. పర్యవేక్షిస్తుంది. **(వలసల చట్టం, 1983)**
20. ఉద్యోగభద్రత ఉండే రంగం ......................... **(వ్యవస్థీకృత రంగం)**

21. వలస కార్మికులకు ............ పని చూపిస్తారు. **(గుత్తేదార్లు)**

22. ఇండియా నుండి అమెరికాకు వలస వెళితే అది .................. లేదా ................. వలస అగును.

**(దేశం నుండి దేశానికి, అంతర్జాతీయ)**

23. రూపాయి బలహీనపడడంతో 2013లో 6 నెలలు కాలంలో ప్రవాస కేరళీయులు .................. కోట్ల రూపాయల జమ సాధించారు. **(75,000)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. ప్రజలు ఏ ఆశతో వలస వెళతారు ?**

**జ.** కుటుంబ సభ్యులకు మరిన్ని అవకాశాలు అధిక, ఆదాయాలు, మెరుగైన సేవలు అందుతాయన్న ఆశతో.

**2. పట్టణాలకు వలస వెళ్ళేవారు ఎక్కువగా ఏ రంగంలో పనిచేస్తారు ?**

**జ.** అవ్యవస్థీకృతరంగంలో

**3. U.A.E. ని విస్తరింపుము.**

**జ.** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

**4. అంతర్జాతీయంగా వలసలు పోతున్న వారి సంఖ్య ఎంత ?**

**జ.** UNO ప్రకారం 20 కోట్లు

**5. 'కోపి' అనగానేమి ?**

**జ.** మహారాష్ట్ర చెరకు వలస కార్మికులు వేసుకునే గుడిసెలు.

**6. వలస ప్రజల రెండు సమస్యలు తెలుపుము.**

**జ.** 1. పారిశుద్ధ్యం లేని వాతావరణ నివాస కారణంగా అనారోగ్యాలకు గురౌతారు.

2. పనిచేయుచోట భద్రత లేమి కారణంగా తరచూ ప్రమాదాలకు గురౌతారు.

3. వారి పిల్లలు Drop outs గా మారుతున్నారు.

4. వలస కారణంగా చౌకధరల దుకాణాల ద్వారా లభించు రేషన్ అందురు.

**7. వ్యవస్థీకృత రంగానికి ఒక ఉదాహరణ**

**జ.** భారత రైల్వేలు.

**8. అస్సాంలోని తోటల పనికి వెళ్ళువారు ఎవరు ?**

**జ.** సవర గిరిజన జాతికి చెందిన పురుషులు.

**9. కేరళ మహిళలు మహారాష్ట్రకు ఎందుకు వలస వెళతారు ?**

**జ.** అచ్చటి చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పనిచెయ్యడానికి.

**10. విదేశాలకు వెళ్ళాలంటే ఏవేవి కావాలి ?**

**జ.** పాస్‌పోర్టు మరియు వీసా.

**11. వలస అనగానేమి ?**

**జ.** విద్య, ఉపాధి, మెరుగైన అవకాశాల కోసం ఒక ప్రాంతంలోని ప్రజలు మరో ప్రాంతానికి ఆరు నెలలకు తక్కువ కాకుండా వెళ్ళడాన్ని వలస అంటారు.

**12. కాలానుగుణ వలసకు ఉదాహరణ.**

**జ.** తమిళనాడులో పసుపుదుంప తీయడానికి ఒక జిల్లా నుండి మరో జిల్లాకు 3 నెలలు వలస వెళ్ళడం.

## రెండు మార్కుల ప్రశ్నలు

**I. A.S.No : 1 Conceptual Understanding :**

**1. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వలసల మధ్య పోలికలు, తేడాలు రాయండి.**

**జ.**

| గ్రామీణ ప్రాంతం నుండి పట్టణాలకు | గ్రామీణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతానికి |
|---|---|
| 1. మురికివాడలలో, ఇరుకు సందులలో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు లేని ప్రాంతాలలో నివాసం ఉండాల్సి వస్తుంది. | 1. భౌగోళికంగా పెద్ద తేడా ఉండదు. కనుక సర్దుకు పోగలరు. |
| 2. నైపుణ్యాలు ఉంటే అనేక ఉపాధి అవకాశాలు సంవత్సరమంతా పొందవచ్చు. | 2. అల్ప ఉపాధి ఉంటుంది. |
| 3. నైపుణ్యాలతో వ్యవస్థీకృతరంగంలో సైతం ఉపాధి పొందుతారు. | 3. అవ్యవస్థీకృత రంగానికి పరిమితం కావలసి ఉంటుంది. |
| 4. సామాజిక స్థాయి పెరుగుతుంది. | 4. సామాజిక స్థాయిలో మార్పు ఉండదు. |

**2. ప్రజల వలసలకు ప్రధాన కారణాలు ఏమిటి ?**

**జ.** 1. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 30.7 కోట్లమంది వలస వెళ్ళారు.

2. ఆడవాళ్ళలో వలసకు ప్రధాన కారణం వివాహం కాగా మగవారు ఉపాధి లేదా ఉపాధి అన్వేషణ లక్ష్యాలుగా వలస వెళతారు.

3. ఉన్న ఊరిలోని ఉపాధి అవకాశలపై అసంతృప్తి, విద్యకు మెరుగైన అవకాశాలు వ్యాపారంలో నష్టాలు ప్రధాన కారణాలు.

4. ఉన్నత జీవితం పొందాలని నైపుణ్యాలకు తగిన ఉపాధి కావాలని కుటుంబ తగాదాలు, కొన్ని వర్గాల, మతాల ఆధిపత్యం నుండి విముక్తి పొందాలన్న ఉద్దేశ్యాలతో కూడా వలసలు జరుగుతాయి.

**3. అంతర్జాతీయ వలసలకు వెళుతున్న విద్యావంతులైన భారతీయుల గురించి నీకేమి తెలుసు ?**

**జ.** 1. సాంకేతిక నైపుణ్యం, వృత్తి అనుభవం, ఉన్న వ్యక్తులు అమెరికా, U.K., కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వలస వెళుతున్నారు. **ఉదా :** డాక్టర్లు, ఇంజనీర్లు, ఐటి మరియు మేనేజ్‌మెంట్ నిపుణులు.

2. 1950లో అభివృద్ధి చెందిన దేశాలకు సంవత్సరానికి 10,000 మంది వలస వెళ్ళగా 1990లో ఈ సంఖ్య 60,000కి పెరిగింది.

3. ఇలా వలస వెళ్ళిన వారి ఆధారిత కుటుంబాలు తమ ఆర్థిక సామాజిక స్థాయిని పెంచుకోగలిగారు.

4. అప్పులు తీర్చుకొని, జీవన స్థితిగతులు మెరుగుపరచుకొని, మెరుగైన వైద్యసేవలు పొందుతూ తమ ముందు తరాలవారికి మంచి జీవితాన్ని అందించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

**II. A.S.No : II Reading the text given we Interpretating :**

**1. క్రింది ఉదాహరణలను అంతర్గత, అంతర్జాతీయ వలసలుగా వర్గీకరించండి.**

**జ.** 1. సాంకేతిక పనివాళ్ళుగా పనిచెయ్యడానికి భారత్‌నుంచి U.A.E. కి వెళ్ళడం.

2. బీహారునుండి పంజాబుకు వెళ్ళే వ్యవసాయ కూలీలు.

3. ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్‌కి ఇటుకబట్టీలలో పనిచెయ్యడానికి వెళ్ళడం.

4. భారతీయ పిల్లలకు చైనీస్ భాష నేర్పడానికి చైనా నుంచి వచ్చే టీచర్లు.

జ. 1. అంతర్జాతీయ వలస

2. అంతర్గత వలస

3. అంతర్గత వలస

4. అంతర్జాతీయ వలస

**2.** 1990 చివరి దశకంలో పశ్చిమ బెంగాల్‌లో వరి పండించే ప్రాంత అధ్యయనంలో 5 లక్షల కంటే ఎక్కువ మంది వలస కూలీలు వరికోతల కాలంలో బర్థమాన్ జిల్లాకు వెళతారని తెలిసింది. ఈ వలస కూలీలలో అధిక సంఖ్య గిరిజనులు ఇతర తక్కువ కులాల వాళ్ళు ప్రతి సంవత్సరం ఈ వలస కూలీల సంఖ్య పెరుగుతుంది. సవర గిరిజన జాతికి చెందిన మగవాళ్ళకు అస్సాంలోని తోటల పనికి వలస వెళ్ళే సుదీర్ఘ చరిత్ర ఉంది. ముండా, సంతాల్ జాతి పురుషులు ఒడిషాలోని గనులలో పనిచెయ్యడానికి వలస వెళతారు. మహారాష్ట్రలోని చేపల ప్రాసెసింగ్ కర్మాగారాల్లో పని చెయ్యటానికి ఏటా కేరళ నుండి 50,000 మహిళలు వలస వెళతారు.

**1. ఈ అధ్యయనం ఏ రకమైన వలసకు చెందినది ?**

**జ.** అంతర్గత వలసకు చెందినది.

**2. బర్థమాన్ జిల్లా ఏ రాష్ట్రంలో ఉంది ?**

**జ.** పశ్చిమ బెంగాల్‌లో కలదు.

**3. అధ్యయనం ఏ ప్రాంతానికి చెందినది ?**

**జ.** వరి పండింప ప్రాంతానికి చెందినది.

**4. ఒడిషా గనులలో ఎవరు పనిచెయ్యడానికి వెళతారు ?**

**జ.** ముండా, సంతాల్ జాతి పురుషులు.

**3.** కుటుంబాలు వలస వెళ్ళినప్పుడు తల్లిదండ్రులతో పాటు వెళ్ళే చిన్న పిల్లలకు శిశు సంరక్షణ కేంద్రాలు ఉండవు. పెద్ద పిల్లలు కొత్త ప్రదేశంలో చదువు కొనసాగించే వీలు ఉండదు. వాళ్ళు స్వగ్రామానికి తిరిగి వెళ్ళినప్పుడు అక్కడి పాఠశాలలు కూడా వాళ్ళను మళ్ళీ చెప్పుకోరు. చివరికి వాళ్ళు బడికి వెళ్ళడం మానేస్తారు. కుటుంబంలో కేవలం మగవాళ్ళే వలస వెళ్ళినప్పుడు కుటుంబ బాధ్యతలు, వృద్ధుల సంరక్షణ భారం ఆడవారిపై పడుతుంది. ఇటువంటి కుటుంబాలలోని ఆడపిల్లల మీద తమ్ముళ్ళు చెల్లెళ్ళను చూసుకోవాల్సిన భారం ఉండి చివరికి చాలామంది బడి మానేస్తారు.

**3. "వలసలు పిల్లలు మధ్యలోనే బడి మానడానికి కారణం అవుతన్నాయి" వ్యాఖ్యానించండి.**

**జ.** 1. వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తున్నారు. పేదరికమే ఈ వలసకు ప్రధాన కారణం ఆ పేదరికమే వలస కార్మికులు తమ పిల్లలను సైతం తమతో తీసుకువెళ్ళేలా చేస్తుంది.

2. స్థిరత్వం లేదు కనుక పిల్లలను శిశు సంరక్షణ కేంద్రాలలో వసతి గృహాలలో చేర్చే పరిస్థితి ఉండదు.

3. కొత్త ప్రదేశంలో చదువు కొనసాగించు అవకాశం కానీ తిరిగి స్వగ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడి పాఠశాలలో తిరిగి చేర్చుకోవడం కానీ జరుగదు. చివరికి ఈ పిల్లలు బడి మానాల్సిన పరిస్థితి వస్తుంది.

4. కొన్ని చోట్ల తమ్ముళ్ళను చెల్లెళ్ళను చూసుకోవాల్సిన బాధ్యత వలన కూడా విద్యార్థులు బడిమానవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.


**4. అంతర్గత అంతర్జాతీయ వలసల మధ్య పోలికల తేడాలు తెల్పుము.**

**జ.**

| అంతర్గత వలసలు | అంతర్జాతీయ వలసలు |
|---|---|
| 1. ఒక రాష్ట్రంనుండి మరొక రాస్ట్రానికి ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి జరుగుతాయి. | 1. భారత్‌నుండి వివిధ ఇతర దేశాలకు జరుగుతాయి. ఉదా : U.S.A, U.K, OPEC, W.U.A.E. కు |
| 2. జీవనోపాధి లక్ష్యంగా ఉంటుంది. | 2. ఉన్నత చదువులు, ఆర్థిక లాభం, లక్ష్యం. |
| 3. కుటుంబాలు నిలదొక్కుకుంటాయి. కనీస అవసరాలు తీర్చుకుంటాయి. | 3. వలస వెళ్ళిన వారి కుటుంబం, ప్రాంతం రాష్ట్రం సైతం ధనంతో లాభపడతాయి. ఉదా : కేరళ ప్రజలు తలసరి సగటు వినియోగం దేశ సగటు కంటే 40% ఎక్కువ కావటానికి ఈ వలసే ప్రధాన కారణం. |
| 4. తమ వృత్తి నైపుణ్యాలక ఇతర ప్రాంతాలకు విస్తరిస్తారు. | 4. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తారు. |

## III. A.S.No. 3 : Information Skills:

**1. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రతి దశాబ్ద కాలానికి జనాభా యొక్క పెరుగుదల ఎన్ని మిలియన్లో తెలుపుము.**




*గ్రాఫ్ 1 : 1961–2011 ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల*

**జ.** 1961–1971 : 20 మిలియన్లు

1971–81 : 26 మిలియన్లు

1981–91 : 35 మిలియన్లు

1991–2001 : 40 మిలియన్లు

2001–2011 : 40 మిలియన్లు

**2. "పంచదార పట్టీ"కి చెందిన సమాచారమేదైనా నీ వద్ద కలదా ?**

**జ.** 1. పశ్చిమ మహారాష్ట్రలోని ఏడు జిల్లాలయిన నాసిక్, అహ్మద్‌నగర్, పూనా, సతారా, కోల్హాపూర్, షోలాపూర్‌లను పంచదార పట్టీ అని అంటారని తెలుసు.

2. ఈ పంచదార పట్టీ ఉత్తరాన సూర్ (గుజరాత్)లోకి దక్షిణాన బెల్గాం (కర్ణాటక)లోకి విస్తరిస్తుంది. ప్రతి ఏటా ఇచ్చటికి చెరుకు నరుకు వలస కూలీలు వచ్చి కోపీలలో నివసిస్తూ 6 నెలలపాటు పనిచేస్తారు.

## IV. A.S.No. 4 : Responding towards contemporary issues :

**1. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళడం వలన గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది ?**

**జ.** 1. పట్టణాలకు వలస వెళ్ళిన వారు ఇంటికి డబ్బు పంపిస్తారు. లేదా ఊరికి వచ్చేటప్పుడు తెచ్చి తను కుటుంబాలకు ఇస్తారు.

2. పట్టణాలలో వీరికి వ్యవస్థీకృతరంగంలో కూడా నైపుణ్యాలకు ఆధారంగా ఉపాధి దొరకు అవకాశాలు ఉంటాయి.

3. వలస వెళ్ళడం వలన ఆస్తులు అమ్ముకోకుండానే అప్పులు తీర్చుకుంటారు.

4. మెరుగైన జీవన పరిస్థితులు కల్పించుకొని, ఇల్లు, భూమి, వ్యవసాయ పరికరాలు వినియోగ వస్తువులు కొనడాన్ని మనం గమనించవచ్చు.

**2. వలస వెళ్ళిన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని నీవు గమనించావో తెలుపుము.**

జ. 1. చాలా తీవ్రమైన పరిస్థితులలోనూ, పారిశుధ్యం లేని వాతావరణంలోనూ నివసించాల్సి రావడం వల్ల వాళ్ళు అనేక అనారోగ్యాలకు, రోగాలకు గురి అవుతారు.

2. గనులు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులలో పనివల్ల వాళ్ళు ఒళ్ళు నొప్పులు, వడదెబ్బ, చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులకు గురి అవుతారు.

3. రోడ్డు ప్రమాదాలలో పనిచేసే చోట ప్రమాదాలలో అనేమంది చనిపోతున్నారు.

4. మహిళల పట్ల అమానవీయ చర్యలకు పాల్పడ్డ యజమానులు ఉన్నారు. వలస కార్మికుల పిల్లల చదువులు లేక సరైన పోషణ లేక అవస్థలు పడుతున్నారు.

**3. పశ్చిమ ఆసియా దేశాలలో భారతదేశం నుండి నైపుణ్యం లేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు ?**


జ. 1. పశ్చిమ ఆసియా దేశాలైన సౌదీ అరేబియా, U.A.E. వంటి దేశాలలో భవన నిర్మాణం, మరమ్మత్తుల నిర్వహణ, సేవలు, రవాణా, టెలీ కమ్యూనికేషన్ రంగాలలో కార్మికుల కొరకు ఎక్కువగా ఉంటుంది. అందులో వీరు భారతదేశం నుండి నైపుణ్యం లేని కార్మికులనే కోరుకుంటున్నారు.

2. ఇటువంటి కార్మికులను U.A.E.కి పంపడంలో ఏజెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## V. A.S.No. 5 : Mapping Skills :

**1. మీకివ్వబడిన ప్రపంచ పటములో భారతదేశం నుండి ఐ.టి. నిపుణులు, డాక్టర్లు, ఇంజనీర్లు వలస వెళుతున్న ఏదేని 5 దేశాలను చూపిస్తూ బాణం గుర్తులు వేయండి.**

జ.



**VI. A.S.No. VI : Appriciation of Sensitivity :**

**1. వలస వెళ్ళిన వాళ్ళు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టాస్తారా/సమస్యలకు కారణం అవుతారా ? మీ సమాధానానికి కారణాలు ఇవ్వండి.**

**జ.** 1. వలస వెళ్ళినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టించరు. సమస్యలకు కారణం కారు. ఎందువలన అనగా వీరు కేవలం ఉపాధి కోసం వలస వెళ్ళిన వారు. తమ రక్షణలో తాము ఉంటారు. ఇతరులకు సమస్య కావడం ఇష్టపడరు.

2. అయితే శాశ్విత వలసలు వెళ్ళి వ్యవస్థీకృతరంగంలో స్థిరపడిన కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తారు. స్థిరపడిన ప్రాంత సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రీయ ప్రగతికి దోహదం చేస్తారు.

**ఉదా :** నేటి అగ్రరాజ్యం అమెరికా కూడా ఒకప్పటి ఇంగ్లాండ్ వలస.


## నాలుగు మార్కుల ప్రశ్నలు

1. అంతర్గత, అంతర్జాతీయ వలసల ప్రభావాల మధ్య పోలికలను, తేడాలను రాయండి. **(AS 2)**

2. వలస కుటుంబాలలోని ప్లిలలు బడికవ వెళ్ళడంలో గల ఇబ్బందులను చర్చించండి. **(AS 4)**

3. ప్రజలు వలస వెళ్ళినపుడు ఏమవుతుంది ? చర్చించండి. **(AS 1)**

4. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి 1961–2011 మధ్యకాలంలో వలసల ప్రభావాన్ని చూపడానికి ఒకపట్టిక తయారు చేయుము. **(AS 3)**




*గ్రాఫ్ 1 : 1961–2011 ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల*

జ.

| సంవత్సరం | మొత్తం జనాభా | సహజ పెరుగుదల | పట్టణీకరణ కారణంగా పెరిగిన జనాభా | వలసల కారణంగా పెరిగిన జనాభా |
|---|---|---|---|---|
| 1961–71 | 31 మిలియన్లు | 20 మిలియన్లు | 5 మిలియన్లు | 6 మిలియన్లు |
| 1971–81 | 50 మిలియన్లు | 26 మిలియన్లు | 14 మిలియన్లు | 10 మిలియన్లు |
| 1981–91 | 56 మిలియన్లు | 35 మిలియన్లు | 8 మిలియన్లు | 13 మిలియన్లు |
| 1991–2001 | 67 మిలియన్లు | 40 మిలియన్లు | 13 మిలియన్లు | 14 మిలియన్లు |
| 2001–2011 | 91 మిలియన్లు | 40 మిలియన్లు | 29 మిలియన్లు | 22 మిలియన్లు |

❖❖❖

# 9. రాంపురం - గ్రామ ఆర్థిక వ్యవస్థ

**రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా రెండు రకాలు**

- వ్యవసాయం
  - పంటలు (2)
    - ఖరీఫ్
      - → జొన్న, సజ్జ
      - → సంవత్సర పంట
    - రబీ
      - – గోధుమ
  - నీటి పారుదల సౌకర్యాలు
    - → సాగువిస్తీర్ణం
    - → భూగర్భజలమట్టాలు
  - భూకమతాలు (2)
    - చిన్నరైతులు (2 హె.కన్న తక్కువ)
    - పెద్దరైతులు (2 హె.కన్న ఎక్కువ)
  - ఉత్పత్తి కారకాలు (4)
    - 1. సహజ వనరులు
      - **ఉదా :** భూమి, నీరు, అడవులు, ఖనిజాలు
    - 2. శ్రమ
      - నైపుణ్యం ఉన్న కార్మికులు
      - నైపుణ్యం లేని కార్మికులు
    - 3. పెట్టుబడి
      - స్థిర పెట్టుబడి (లేదా) భౌతిక పెట్టుబడి
        - ఉదా : పనిముట్లు, భవనాలు, యంత్రాలు
      - నిర్వహణకు పెట్టుబడి
        - ఉదా : ముడిసరుకులు
    - 4. వ్యాపారదక్షత
- వ్యవసాయేతర పనులు
  - ⟶ పాడిపరిశ్రమ
  - ⟶ చిన్నతరహా వస్తువుల తయారీ
  - ⟶ వ్యాపార దుకాణాలు
  - ⟶ రవాణా

**I. ఒక మార్కు ప్రశ్నలు**

**1. బహుళ పంటల సాగు అంటే ఏమిటి ?**

**జ.** ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయడాన్ని “బహుళ పంటల సాగు” అంటాం. (మూడు పంటల కంటె ఎక్కువ).

**2. ఉత్పత్తి కారణాలేవి ?**

**జ.** 1) భూమి 2) శ్రమ

3) భౌతిక పెట్టుబడి, నిర్వహణ పెట్టుబడి 4) వ్యాపార దక్షత / జ్ఞానం.

**3. పంటకాలాలు ఎన్ని అవి ఏవి ?**

**జ.** 2.

పంట కాలాలు
- ఖరీఫ్ — ఉదా : జొన్న, సజ్జ
- రబీ — ఉదా : గోధుమ

**4. చలికాలపు పంట అని దేనిని అంటారు ?**

**జ.** గోధుమ (రబీ)

**5. రైతులు బావుల నుంచి నీళ్ళు పైకి తోడటానికి ఏ పరికరాన్ని ఉపయోగించేవారు ?**

**జ.** పర్షియన్ వీల్

**6. వర్షాకాలపు పంట ఏది ?**

**జ.** ఖరీఫ్

**7. చిన్న రైతులని ఎవరిని అంటాం ?**

**జ.** 2 హెక్టార్ల కంటే తక్కువ విస్తీర్ణం భూమి గల రైతులను చిన్న రైతులంటారు.

**8. పెట్టుబడి ఎన్ని రకాలు ?**

**జ.**

పెట్టుబడి 2 రకాలు
- భౌతిక పెట్టుబడి (లేదా) స్థిర పెట్టుబడి — **ఉదా :** పనిముట్లు, భవనాలు
- నిర్వహణ పెట్టుబడి — **ఉదా :** ముడిసరుకులు

**9. రాంపురం జనాభా ఎంత ?**

**జ.** 2660.

కుటుంబాలు – 450
- (150) కుటుంబాలకు భూమిలేదు
- 2 హెక్టార్లకు మించి భూమి సాగుభూమి ఉన్న మధ్యతరగతి, పెద్ద కుటుంబాలు (60)
- 2 హెక్టార్లలోపు భూమి ఉన్న కుటుంబాలు 240

**10. ఉత్పత్తి ఉద్దేశ్యము ఏది ?**

**జ.** ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను అందించడం.

**11. గ్రామీణ కార్మికులకు అదనపు ఆదాయాన్నిచ్చే ప్రభుత్వ పథకం ఏది ?**

**జ.** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.

**12. భూమిని కొలవడానికి ప్రామాణిక కొలమానము ?**

**జ.** హెక్టారు.

**13. రాంపురంలోని పనిచేసే వాళ్ళల్లో ఎంతశాతం మంది మాత్రమే వ్యవసాయేతర పనుల్లో ఉన్నారు ?**

**జ.** 25%

**14. ప్రస్తుతం దేశంలోని సాగు విస్తీర్ణంలో ఎంత శాతానికంటే తక్కువ విస్తీర్ణానికి సాగునీటి సదుపాయం ఉంది ?**

**జ.** 40%

**15. భూమి అనగానేమి ?**

**జ.** ఒక సహజ ఉత్పత్తికారకము

ఉదా : భూమి, నీళ్ళు, అడవులు, ఖనిజాలు.

**16. శ్రమ అనగానేమి ?**

**జ.** శ్రమ అనగా కేవలం కార్మికులు చేసే శారీరక శ్రమే కాకుండా ఉత్పత్తికి అవసరమైన మానవ ప్రయత్నాలన్నింటిని ఇది సూచిస్తుంది.

**17. నిర్వహణ పెట్టుబడి అనగానేమి ?**

**జ.** ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే ముడిసరుకును, ఖర్చు చేయవలసిన డబ్బును నిర్వహక పెట్టుబడి అంటాం.

**18. స్థిరపెట్టుబడి అనగానేమి ?**

**జ.** రైతులు ఉపయోగించే నాగలి నుండి ట్రాక్టరు వరకు అనేక పనిముట్లు కొనుగోలు, మరమ్మత్తు, నిర్వహణకయ్యే ఖర్చును స్థిరపెట్టుబడి అంటారు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. గ్రామీణ ప్రాంతాలలో "బహుళ పంటలు" సాగుచేయదానికి దోహదపడే కారణాలు ఏమిటి ? (As1)(విషయావగాహన)**

**జ.** గ్రామీణ ప్రాంతాలలో బహుళ పంటలు సాగుచేయుటకు దోహదపడే అంశాలు :

1. సారవంతమైన నేల
2. సాగునీరు లభ్యత
3. కాలానుగుణంగా పంటలు మార్చే నేర్పుగల అనుభవనీయులైన రైతులు
4. వ్యవసాయ కూలీల అందుబాటు.


**2. అనేక మంది చిన్న కమతాలను ఎందుకు సాగుచేస్తున్నారు ? (As4)(సమకాలీన అంశాల ప్రతిస్పందన)**

**జ.** అనేకమంది చిన్న చిన్న కమతాలను సాగుచేయుటకు కారణాలు :

1. రైతులు సామాజిక హోదా
2. భూమి రైతుకు పరపతిని ఏర్పాటు చేస్తుంది.
3. తన పొలంలో పండే పంట తింటున్నాననే తృప్తి

4. ఈ చిన్న కమతాలలో రెండు, మూడవ పంటలగా వాణిజ్య పంటలు వేసి ఆర్థికంగా అవసరాలు తీర్చుకుంటారు.
5. చిన్న కమతాలలో వ్యవసాయం, చేసుకుంటూ, మిగతా సమయాలలో ఇతరుల పనికి కూలీకి వెళ్ళటం, వ్యాపారాలు చేయటం వంటివి చెప్తారు.

**3. ఈ క్రింది వృత్తాలను పరిశీలించండి. భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలు ఉన్నాయని మీరు అంగీకరిస్తారా? మీసమాధానానికి వివరణ ఇవ్వండి. (As2)(వ్యాఖ్యానించడం)**




**జ.** 1. భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలను బాణం గుర్తులు సూచిస్తున్నాయి.
2. రైతు జనాభాలో కేవలం 13% గల మధ్యతరగతి, 52% సాగుభూమి కలిగి ఉంది.
3. 87% చిన్నరైతుల వద్ద కేవలం 48% భూమి మాత్రమే ఉంది.
4. దేశంలోకి అత్యధిక సాగుభూమి కొద్దిమంది రైతుల చేతులలోనే ఉంది.

**4. రాంపురం గ్రామంలోని వ్యవసాయేతర కార్యక్రమాలు ఏవి ? (As1)**

**జ. వ్యవసాయేతర కార్యక్రమాలు :**
1. పాడి పరిశ్రమ
2. చిన్నతరహా పరిశ్రమ
3. బెల్లం తయారీ
4. దుకాణాల నిర్వహణ
5. రవాణా

**5. రాంపురం గ్రామంలో భూపంపిణీ గురించి వివరించండి. (As1)**

**జ.** రాంపురం జనాభా – 2660
↓
కుటుంబాలు – 450
↓
- భూమిలేని కుటుంబాలు (150)
- 2 హెక్టార్ల కంటే తక్కువ భూమి గల కుటుంబాలు (240)
- 2 హెక్టార్ల కంటే ఎక్కువ భూమి గల కుటుంబాలు (60)

**6. రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది ?**

**జ.** 1. రాంపురంలో పనికోసం వ్యవసాయ కూలీల మధ్య తీవ్ర పోటీ ఉంది. తక్కువ కులాలైన పనిచేయటానికి ప్రజలు సిద్ధపడతారు.

2. పెద్ద రైతులు, ట్రాక్టర్లు, పంటకోత యంత్రాలపై ఆధారపడటంతో గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు లభించే పనిదినాలు తగ్గిపోతున్నాయి.
3. అందుచే రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలికంటే తక్కువ కులీ లభిస్తుంది.

**నాలుగు మార్కుల ప్రశ్నలు**

**1. పట్టణ ప్రాంతాలలో వస్తువుల ఉత్పత్తికి కూడ భూమి అవసరం. గ్రామీణ ప్రాంతంలో భూవినియోగానికి, దీనికి తేడా ఏమిటి ?** **(అవగాహన)**

జ.

| పట్టణ ప్రాంతంలో వస్తువుల ఉత్పత్తి | గ్రామీణ ప్రాంతంలో భూవినియోగం |
|---|---|
| 1. పట్టణ ప్రాంతాల్లో భూమి గృహనిర్మాణానికి వ్యాపార సంబంధ నిర్మాణాలకు వినియోగిస్తారు. | 1. గ్రామీణ ప్రాంతాలలో భూమి పంటలు పండించ-డానికి , తోటల పెంపకానికి వినియోగిస్తారు. |
| 2. పరిమిత స్థలంలో ప్రణాళికా బద్ధంగా వస్తూత్పత్తి జరుపుకోవాలి. | 2. అవసరమైన స్థలం లభిస్తుంది. |
| 3. ఈ ప్రాంతాల్లో భూమిరెట్లు అత్యధికం. | 3. గ్రామీణ ప్రాంతాలలో భూములు రేట్లు సాధారణంగా ఉంటాయి. |
| 4. పట్టణ ప్రాంతాలలో స్వంత భూమిలేకున్న లీజుకు భూమి తీసుకొని వస్తూత్పత్తి చేస్తారు. | 4. గ్రామీణ ప్రాంతాలలో సాధారణంగా భూమి కొనుగోలు చేసి వినియోగిస్తారు. |

**2. ఒకే విస్తీర్ణంలో ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి ? కొన్ని ఉదాహరణలతో వివరించండి.** **(అవగాహన)**

జ. 1. భూమినుంచి ఉత్పత్తిని పెంచటానికి అత్యంత సాధారణమైన పద్ధతి – బహుళ పంటలసాగు.
2. ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటె ఎక్కువ పంటలను సాగుచేయడాన్ని బహుళ పంటలసాగు అంటారు.
3. ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేటట్లు, సాగునీటి సదుపాయాలను మెరుగుపరచటం.
4. అనువైన చోట అంతర్ పంటసాగు చేయటం.
5. భూమి సారాన్ని పోగొట్టకుండా ఉండేందుకు పంటమార్పిడి విధానం అమలు చేయడం.
6. అధిక దిగుబడినిచ్చే వంగడాలు వినియోగం, సస్యరక్షణ చర్యలు చేపట్టడము.

**3. క్రింది పట్టికను చదవండి. ప్రశ్నలకు సమాధానం రాయండి.**

**పట్టిక : డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారి కూలీ రేట్లు (రూపాయలలో)**

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపుతీయటం | నాట్లు వేయటం | కోత | పోత | మార్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | – | 164 | 168 | 152 | – |
| స్త్రీలు | – | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**(As - 3)(సమాచార నైపుణ్యాలు)**

**A) కేవలం పురుషులు మాత్రమే చేస్తున్న పనులేవి ?**

**జ.** దున్నటం

**B) కేవలం స్త్రీలు మాత్రమే చేస్తున్న పనులేవి ?**

**జ.** నాట్లు వేయడం, పత్తి ఏరడం

**C) ఏఏ పనుల్లో స్త్రీ పురుషుడు కూలీలలో ఎక్కువ వ్యత్యాసం ఉంది ?**

**జ.** కలుపుతీయడం, విత్తటం.

**D) ఒక పనికి ఆడవాళ్ళ కంటే మగవాళ్ళకు ఎక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది ?**

**జ.** ఆడవారి కంటే మగవారు ఎక్కువ పనిచేయగలరనే భావన వలన ఒక పనిని ఆడవారి కంటే మగవారికి ఎక్కువ కూలీ ఇస్తున్నారు.

**4. ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

రాంపురంలో అనేక కుటుంబాలు పాలు ఉత్పత్తి చేస్తాయి. గేదెలకు వివిధ రకాల గడ్డి, వానాకాలంలో సాగుచేసే జొన్న, సజ్జ, మేతను మేపుతారు. రాయిగంజ్‌లో పాలు అమ్ముతారు. జహంగీరాబాదుకు చెందిన ఇద్దరు వ్యాపారస్తులు రాయిగంజ్‌లో పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. పాలను వీళ్ళు బులందర్‌షహర్, ఢిల్లీ వంటి దూర ప్రదేశాలకు రవాణా చేస్తారు. ఈ పనిలోని ఉత్పత్తి కారకాలు.

1. భూమి – గ్రామంలో కొట్టం
2. శ్రమ – మహిళలు గేదెల పోషణ
3. భౌతిక పెట్టుబడి – పశువుల సంతలో కొన్న గేదెలు
4. నిర్వహణ పెట్టుబడి – పశువుల మేత, మందులు

**ప్రశ్నలు :**

**1. జొన్న, సజ్జలు ఏ కాలపు పంటలు ?**

**జ.** వానాకాలపు పంటలు.

**2. ఉత్పత్తి కారకాలు ఏవి ?**

**జ.** షెడ్డు, మహిళలు గేదెల పోషణ, గేదెలు కొనడం, పశువుల మేత
(భూమి) (శ్రమ) (చేతికి పెట్టుబడి) నిర్వహణ పెట్టుబడి

**3. పాలకు శీతలీకరణ కేంద్రాలు ఎందుకు అవసరం ?**

**జ.** పాలు పాడయిపోకుండా ఉండటానికి శీతలీకరణ కేంద్రాలు అవసరం.

**4. పాలను ఏయే పట్టణలకు రవాణా చేస్తారు ?**

**జ.** ఢిల్లీ, బులంద్‌షహర్

**5. ఉత్పత్తి ప్రక్రియల్లో "భూమి" అన్నదాని అర్థము చదవండి. వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి ప్రక్రియలో భూమి ముఖ్యమైన అవసరంగా ఉన్న ఇతర ఉదాహరణలు ఇవ్వండి. (వ్యాఖ్యానించడం)**

**జ.** వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి ప్రక్రియలో భూమి అవసరాలు :

1. ఇటుకల బట్టీల ఏర్పాటు విక్రయం
2. ఫ్యాక్టరీల ఏర్పాటు
3. పౌల్ట్రీల ఏర్పాటు నిర్వహణ
4. ఈము పక్షుల పెంపక కేంద్రము ఏర్పాటు
5. కుండీల తయారీ
6. పాఠశాలల ఏర్పాటు
7. పరిశ్రమల ఏర్పాటు

**6. క్రింది పట్టికను చదవండి. ప్రశ్నలకు సమాధానము రాయండి.**

| రైతుల రకాలు | సాగుభూమి విస్తీర్ణం | రైతుల శాతము | సాగుభూమి శాతము |
|---|---|---|---|
| చిన్నరైతులు | 2 హెక్టార్ల కంటే తక్కువ | 87% | 48% |
| మధ్యతరగతి<br>పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటే ఎక్కువ | 13% | 52% |

**ఎ) చిన్న రైతుల శాతము ఎంత ?**

**జ.** 87%

**బి) 52% సాగుభూమి ఏ రైతుల ఆధీనంలో ఉంది ?**

**జ.** మధ్యతరగతి, పెద్ద రైతులు

**సి) 2 హెక్టార్ల కంటే తక్కువ సాగుభూమి చేసే రైతులు ఎవరు ?**

**జ.** చిన్నరైతులు

**డి) మధ్యతరగతి, పెద్దరైతులు మొత్తం రైతులలో ఎంత శాతము ఉన్నారు ?**

**జ.** 13%

**7. క్రింది పట్టికను చదవండి. ప్రశ్నలకు సమాధానము రాయండి.**

| క్రమ సంఖ్య | ఉత్పత్తి కారకము | వివరణ |
|---|---|---|
| 1. | భూమి | భూమి, నీళ్ళు, అడవులు, ఖనిజ వనరులు |
| 2. | శ్రమ | నైపుణ్యం ఉన్న కార్మికులు మరియు శారీరక శ్రమ చేసే కార్మికులు |
| 3. | పెట్టుబడి (లేదా) మూలధనము | పనిముట్లు, భవనాలు, యంత్రాలు, ముడిసరుకులు, డబ్బు |
| 4. | వ్యాపారదక్షత (జ్ఞానం) | భూమి, శ్రమ, మూలధనం ఉపయోగించుకుని సరుకులు (లేదా) సేవలను ఉత్పత్తి చేసేవారు |

**ఎ) ఉత్పత్తి కారములు ఎన్ని రకములు ? అవి ఏవి ?**

**జ.** ఉత్పత్తి కారకములు 4 అవి : 1. భూమి 2. శ్రమ 3. పెట్టుబడి 4. వ్యాపార దక్షత.

**బి) సహజ వనరులు అని ఏ ఉత్పత్తి కారకాన్ని పిలుస్తారు ?**

**జ.** భూమి

**సి) పెట్టుబడి కింద వచ్చే అంశములు ఏవి ?**

**జ.** పనిముట్లు, భవనాలు, యంత్రాలు, ముడిసరుకులు, డబ్బు.

**డి) ఉత్పత్తి కారకాలను ఉపయోగించుకుని సరుకులను (లేదా) సేవలను ఉత్పత్తి చేయడాన్ని ఏమంటారు ?**

**జ.** వ్యాపార దక్షత / జ్ఞానము.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. భూమిని కొలవడానికి ప్రామాణిక కొలమానము .................. **(హెక్టారు)**
2. హెక్టారుకు ............. ఎకరాలు **(రెండున్నర $2^1/_2$)**
3. అక్టోబరు – డిసెంబరు నెలల మధ్య ............ పంట సాగుచేస్తారు. **(బంగాళాదుంప)**
4. భారతదేశ గ్రామాలలో .................. ప్రధాన ఉత్పత్తి కార్యకలాపం. **(వ్యవసాయం)**
5. .............. సంవత్సర కాలపు పంట. **(చెరకు)**
6. ................... కాలంలో (ఖరీఫ్) రైతులు జొన్న, సజ్జలు సాగు చేస్తున్నారు. **(వర్షాకాలం)**
7. నిర్వహణ పెట్టుబడి కోసం చాలామంది చిన్న రైతులు ................ చేయాల్సి ఉంటుంది. **(అప్పులు)**
8. ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటికంటె ఎక్కువ పంటలను సాగుచేయటాన్ని .............. అంటారు. **(బహుళ పంటలసాగు)**
9. పని దొరకని రోజులలో దళ, అతని లాంటి వాళ్ళు .................... కింద పని ఇప్పించమని పంచాయితీ దరఖాస్తు చేసుకున్నారు. **(మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MNREGP))**
10. రాంపురంలో మూడింట ఒక వంతు అంటే ................ కుటుంబాలకు భూమి లేదు. **(150)**

**జతపరచుము**

**1.**

| | **A** | | **B** |
|---|---|---|---|
| i) | రాంపురము | ( ) | a) టమోట |
| ii) | ఖరీఫ్ | ( ) | b) బంగాళాదుంప |
| iii) | రబీ | ( ) | c) ఉత్తరప్రదేశ్ |
| iv) | గుంటలు | ( ) | d) వర్షాకాలం |

| | | | |
|---|---|---|---|
| v) మూడవ పంట | ( ) | e) | గోధుమ |
| | | f) | భూమిని కొలిచే కొలత |
| | | g) | పశ్చిమ బెంగాల్ |
| | | h) | పొగాకు |

**2.**

| A | | | B |
|---|---|---|---|
| i) నీటి సదుపాయం గల సాగు విస్తీర్ణం | ( ) | a) | భౌతిక పెట్టుబడి |
| ii) రబీ | ( ) | b) | నిర్వహణ పెట్టుబడి |
| iii) ఖరీఫ్ | ( ) | c) | మధ్యతరగతి రైతులు |
| iv) 2 హెక్టార్ల కంటె ఎక్కువ | ( ) | d) | మధ్యతరగతి, పెద్ద రైతులు |
| v) యంత్రాలు | ( ) | e) | జొన్న |
| | | f) | శీతాకాలపు పంట |
| | | g) | 40% కంటె తక్కువ విస్తీర్ణము |
| | | h) | 50% కంటె తక్కువ విస్తీర్ణము |

**3.**

| A | | | B |
|---|---|---|---|
| i) సెంట్లు | ( ) | a) | 2660 |
| ii) అడవులు | ( ) | b) | 2760 |
| iii) చెరుకు | ( ) | c) | గ్రామాలలో భూమి కొలమానము |
| iv) బంగాళాదుంప పంటకాలం | ( ) | d) | సంవత్సరపు పంట |
| v) రాంపురం జనాభా | ( ) | e) | అక్టోబరు – డిసెంబరు |
| | | f) | నవంబరు – డిసెంబరు |
| | | g) | సహజవనరు |
| | | h) | ఖరీఫ్ |

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | c | d | e | f | b |
| 2. | g | f | e | d | a |
| 3. | c | g | d | e | a |

❖❖❖

# 10. ప్రపంచీకరణ

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. 20వ శతాబ్దం చివరలో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ముఖ్యమైన పరిణామాల్లో .................. ఒకటి. **(ప్రపంచీకరణ)**
2. ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని నియంత్రించే సంస్థలను ............. అంటారు. **(బహుళజాతి)**
3. ............. ఉన్న ప్రజలు వలసకు గిరాకీ ఉంది. **(వృత్తి నైపుణ్యాలు)**
4. బహుళజాతి కంపెనీలు, ఆయాదేశాల స్థానిక కంపెనీలు కలిసి ఉత్పత్తి చేపడితే వాటిని ............. అంటారు. **(జాయింట్ వెంచర్లు)**
5. వాణిజ్య ప్రయోజనాల కోసం భారతదేశానికి వచ్చిన కంపెనీ ............. **(ఫోర్డ్ కంపెనీ (ఇది అమెరికాకు చెందిన కంపెనీ))**
6. ............ సం॥ నుండి దీర్ఘకాల ప్రభావం చూపించేలా భారతదేశ విధానాలలో మార్పులు చేశారు. **(1991)**
7. WTO అనగా ............ **(వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (World Trade Organization))**
8. WTOలో సభ్యదేశాల సంఖ్య ................ **(150)**
9. వేగంగా ప్రపంచంలోని దేశాల మధ్య పెరుగుతున్న అనుసంధానాన్ని ............. అంటారు. **(ప్రపంచీకరణ)**
10. ఒకదేశం ఇతర దేశాలతో జరుపు వాణిజ్యాన్ని .......... అంటారు. **(విదేశీ వాణిజ్యం)**
11. బహుళజాతి సంస్థలు ............... ల ద్వారా సేవలు అందిస్తాయి. **(వినియోగదారుల సేవ)**
12. భారతదేశంలో ఇంగ్లీషు మాట్లాడగలిగిన విద్యావంతులైన యువత ............. సేవలను అందిస్తున్నారు. **(కస్టమర్ కేర్)**
13. ప్రభుత్వం విధించిన అవరోధాలను, పరిమితులను తొలగించటాన్ని ............... అంటారు. **(ఆర్థిక సరళీకరణ)**
14. SEZ అనగా ...................... **(Special Economic Zone (ప్రత్యేక ఆర్థిక మండలి)**
15. ఫోర్డ్ మోటార్స్ అనే అమెరికా కంపెనీ భారతదేశంలోని ..............కంపెనీలో కలిసి చెన్నై దగ్గర కర్మాగారాన్ని నెలకొల్పింది. **(మహీంద్ర & మహీంద్ర)**
16. ప్రపంచీకరణ దేశాలను అనుసంధానం చేయటం వల్ల ఉత్పత్తిదారుల మధ్య పోటీని ................. **(పెంచుతుంది)**
17. దిగుమతి మరియు ఎగుమతి చేసుకునే సరుకుల సంఖ్య, మోతాదుపై కూడా ప్రభుత్వం విధించే పరిమితిని ............ అంటారు. **(కోటాలు)**
18. అమెరికా స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయం వాటా ........... **(1%)**
19. IRDB ని విస్తరించగా ......................**(పునర్నిర్మాణం, అభివృద్ధికి అంతర్జాతీయ బ్యాంకు (or) International Bank Re-construciton and Development)**
20. IMF ని విస్తరించగా **(అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund))**

21. MNC ని విస్తరించగా ........................ **(బహుళజాతి సంస్థలు (Multi National Compaines))**

22. WBని విస్తరించగా .............. **(World Bank)**

23. IT ని విస్తరించగా .................. **(Information Technology)**

24. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ................ **(రాబర్ట్ జోలిక్ – Robert – Jollick)**

25. ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు ........................... **(అనిల్ సూద్)**

26. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఛైర్మన్ ......................... **(క్రిస్టిన్ లగార్డె)**

27. IDA ని విస్తరించగా ............................ **(International Development Association)**

28. కార్గిల్ ఫుడ్స్ అనే బహుళ జాతి సంస్థ ............... దేశానికి చెందినది. **(అమెరికా)**

29. కార్గిల్ ఫుడ్స్ అనే బహుళ జాతి సంస్థ భారతదేశంలోని .............. కంపెనీలను కొనేసింది. **(పారఖ్ ఫుడ్స్)**

30. WTO ముఖ్య కార్యాలయము .................... లో కలదు. **(స్విట్జర్లాండ్ నందలి జెనీవా)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. ఫోర్ట్ మోటార్స్ బహుళ జాతి కంపెనీయా? ఎందుకు? (As 1)**

**జ.** ఫోర్ట్ మోటార్స్ బహుళ జాతి కంపెనీ. ఈ కంపెనీ అనేక దేశాలకు కార్లను ఎగుమతి చేస్తుంది. అందుచే ఇది బహుళ జాతి కంపెనీ.

**2. విదేశీ పెట్టుబడి అంటే ఏమిటి ? ఫోర్ట్ మోటార్స్ భారతదేశంలో ఎంత పెట్టుబడి పెట్టింది ? (As 1)**

**జ.** ఒక దేశంలో ఇతర దేశాలు పెట్టుబడి పెట్టి కంపెనీలు నిర్వహించడాన్ని విదేశీ పెట్టుబడి అంటారు. ఫోర్ట్ మోటార్స్ కంపెనీ భారతదేశంలోని 1700 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది.

**3. ప్రపంచీకరణలో బహుళ జాతి సంస్థల పాత్ర ఏమిటి ? (As 3)**

**జ.** బహుళ జాతి కంపెనీల పెట్టుబడి, ప్రజలు, సాంకేతిక పరిజ్ఞానం ప్రవాహం వలన సరిహద్దులు లేని ప్రపంచం ఏర్పడి ప్రపంచీకరణకు దారితీసింది.

**4. ప్రంచీకరణకు, సమాచార సాంకేతిక పరిజ్ఞానానికి మధ్యగల సంబంధం ఏమిటి ? సమాచార సాంకేతిక పరిజ్ఞానం విస్తరించకుండా ప్రపంచీకరణ సాధ్యమై ఉండేదా ? (As 4)**

**జ.** సమాచార పరిజ్ఞానం విస్తరించడం వలననే ప్రపంచీకరణ జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం విస్తరించకుండా ప్రపంచీకరణ సాధ్యమయ్యేది కాదు.

**5. విదేశీ వాణిజ్య సరళీకరణ లేక ఆర్థిక సరళీకరణ అనగానేమి ? (As 1)**

**జ.** విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు గల అవరోధాలను తొలగించటం, విదేశీ కంపెనీలు మనదేశంలో కార్యాలయాలు, కంపెనీలు స్థాపించుటకు అనుమతించటం వంటి చర్యలను విదేశీ వాణిజ్య సరళీకరణ అంటారు.

**6. దేశాల మధ్య వాణిజ్యం మరింత న్యాయపూరితంగా ఉండటానికి ఏం చేయవచ్చు ?** **(As 2)**

**జ.** అన్ని దేశాలు అవరోధాలు తొలగించాలి. అభివృద్ధి చెందిన దేశాలు దీనికి మినహాయింపు కారాదు.

**7. చైనా బొమ్మలు భారతదేశంలో ఎందుకు ఆదరణ పొందాయి ?** **(As 1)**

**జ.** చైనా బొమ్మలు కొత్త డిజైన్లు, తక్కువ ధర కారణంగా భారతదేశంలో ఆదరణ పొందాయి.

**8. ఇంటర్నెట్ ద్వారా తక్షణమే పంపే సమాచారాన్ని ఏమంటారు ?** **(As 4)**

**జ.** ఇంటర్నెట్ ద్వారా తక్షణమే పంపే సమాచారాన్ని ఎలక్ట్రానిక్ మెయిల్ (e-mail) అంటారు.

**9. అరబ్ వసంతం అంటే ఏమిటి ?** **(As 1)**

**జ.** 2013వ సం॥లో పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలోని టునేసియా, ఈజిప్టు వంటి దేశాలు విప్లవాల విషయంలో నియంతల పాలనను అంతమొందించే విషయంలో ఒకదానిపై మరొకటి ప్రభావాన్ని కల్గించాయి. ప్రసార మాధ్యమాలలో దీనిని అరబ్ వసంతంగా పేర్కొనారు.

**10. కోటాలు అనగానేమి ?** **(As 1)**

**జ.** స్థానికంగా ఉన్న కొనుగోలుదారులు (లేదా వినియోగదారుల) మరియు అమ్మకపుదారులు (లేదా ఉత్పత్తిదారుల) ప్రయోజనాలను కాపాడటం కోసం ఎగుమతుల మరియు దిగుమతులపై ప్రభుత్వం విధించే పరిమితులను కోటాలు అంటారు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. కార్మిక చట్టాల సడలింపు కంపెనీలకు ఏ విధంగా సహాయపడుతుంది ?** **(As 1)**

**జ.** కార్మిక చట్టాల సడలింపు వలన కంపెనీకి కార్మికుల పైన అయ్యే ఖర్చు తగ్గుతుంది. దీని మూలంగా కార్మికులను దీర్ఘకాలిక ప్రాతిపదిక కాకుండా పని ఒత్తిడిని బట్టి తక్కువ కాలవ్యవధికి నియమించుకొనే అవకాశం ఉంది.

**2. వాణిజ్య పెట్టుబడి విధానాలను సరళీకరించటం వల్ల ప్రపంచీకరణ ప్రక్రియకు మేలు ఎలా జరిగింది ?** **(As 4)**

**జ.** వాణిజ్య పెట్టుబడి విధానాలను సరళీకరించటం వలన సాంకేతిక పరిజ్ఞానం శరవేగంతో విస్తరించి ప్రపంచీకరణకు దోహదం చేసాయి. టెలీకమ్యూనికేషన్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందడంలో ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిపోయింది. వాయిస్ మెయిల్, ఎలక్ట్రానిక్ మెయిల్స్‌తో నామమాత్రపు ఖర్చుతో సమాచారం ప్రపంచంలో ఎక్కడికైనా చేరవచ్చు.

**3. "ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు? ఈ వాక్యాన్ని వివరించండి.**

**జ.** ప్రపంచీకరణ వల్ల అందరూ ప్రయోజనం పొందలేదని తెలుస్తోంది. విద్య, నైపుణ్యం, సంపద ఉన్నవాళ్ళు కొత్త అవకాశాల వల్ల బాగా లాభపడ్డారు. ఇంకొక వైపున ఎటువంటి ప్రయోజనం పొందని ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు. ప్రపంచీకరణ ఇప్పుడు ఎవరూ కాదనలేని వాస్తవం. ప్రపంచీకరణ వల్ల అందరికీ న్యాయం జరిగేటట్లు ఎలా చెయ్యాలి అనేది మనముందున్న ప్రశ్న. న్యాయమైన ప్రపంచీకరణ అందరికీ అవకాశాలు సృష్టిస్తుంది. దాని ప్రయోజనాలు మరింత బాగా పంచుకోబడతాయి.

**4. దేశాల మధ్య మార్కెట్ల అనుసంధానానికి విదేశీ వాణిజ్యం ఎలా దోహదం చేస్తుంది ? ఇక్కడ ఇచ్చినవి కాకుండా కొత్త ఉదాహరణలతో దీనిని వివరించండి. (As 4)**

**జ.** దేశాల మధ్య అనుసంధానంగా చాలాకాలంగా వాణిజ్యం ఉంటుంది. భారతదేశం ప్రాచీన కాలం నుండి నూలు వస్త్రాలు అనేక దేశాలకు ఎగుమతి చేసింది. చైనా పట్టువస్త్రాలను ఆసియా ఖండంలోని అనేక దేశాలకు ఎగుమతి చేసేది. భారతదేశం, ఇండోనేషియా, సుగంధ ద్రవ్యాలతో వాణిజ్యం చేసినట్లు ఆధారాలున్నాయి.

**5. నైక్, కోకా కోలా, పెప్సి, హోండా, నోకియా వంటి బహుళ జాతి కంపెనీలు దాదాపుగా అమెరికా, జపాను లేదా ఐరోపా దేశాలకు చెందినవే. ఎందుకో ఊహించగలరా ? (As 4)**

**జ.** అమెరికా, జపాన్, ఐరోపా దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందంజలో ఉండటం, సరళీకృత, ఆర్థిక విధానాలు, పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలంనుండి అమలులో ఉండటం వలన నైక్, కోకా కోలా, పెప్సి, హోండా, నోకియా వంటి బహుళజాతి సంస్థలు ఈ దేశాలలోని ఉద్భవించాయి.

**6. మరిన్ని భారతీయ కంపెనీలు బహుళ జాతి కంపెనీలుగా ఎదగాలా? దేశంలోని ప్రజలకు దానివల్ల ప్రయోజనాలు ఏమిటి ? (As 3)**

**జ.** ప్రపంచీకరణ వల్ల కొన్ని పెద్ద భారతీయ కంపెనీలు స్వయంగా బహుళజాతి సంస్థలుగా ఎదిగాయి. టాటామోటార్స్ (వాహనాలు), ఇన్ఫోసిస్ (IT), రాన్‌బాక్సీ (మందులు) ఏషియన్ పెయింట్స (రంగులు) సుందరం ఫాస్టెనర్స్ (నట్టులు, బోల్టులు) వంటి భారతీయ కంపెనీలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా లావాదేవీలు కలిగి ఉన్నాయి.

**7. మరిన్ని విదేశీ పెట్టుబడులు ఆకర్షించడానికి ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నిస్తున్నాయి ? (As 1)**

**జ.** పన్నుల రూపంలో ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. తద్వారా ప్రజలకు మరిన్ని సేవలనందజేయవచ్చు. భారతీయులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. తద్వారా తలసరి ఆదాయాలు పెరుగుతాయి. జాతీయాదాయం కూడా పెరగడంతో పాటు దేశ విదేశీ వాణిజ్యం పెరుగుతుంది. తద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించవచ్చు.

**8. అంతర్జాతీయ ఆర్థికమార్పిడిలతో ఎన్ని ప్రవాహాలున్నాయి ? వాటిని గూర్చి క్లుప్తంగా రాయండి. (As 1)**

**జ.** అంతర్జాతీయ ఆర్థిక మార్పిడిలతో మనం మూడు రకాల ప్రవాహాలను గుర్తించవచ్చు. మొదటిది వస్తువుల, సేవల ప్రవాహం. రెండవది శ్రమ ప్రవాహం. (ఉపాధి కోసం వెతుక్కుంటూ ప్రజలు వలస వెళ్ళటం) మూడవది పెట్టుబడి ప్రవాహం అనగా స్వల్పకాలం లేదా దీర్ఘకాల ప్రయోజనాల కోసం దూరప్రాంతాలకు పెట్టుబడి ప్రవహించటం.

**9. బహుళ జాతి సంస్థల పని ప్రదేశాన్ని ఎంచుకోవటానికి ఉపయోగించే సాధారణ సూచికలు ఏవి ? (As 1)**

**జ.** బహుళజాతి సంస్థలు పని ప్రదేశాన్ని ఎంచుకోవటానికి ఉపయోగించే సాధారణ సూచికలు :

1. మార్కెట్లకు దగ్గరగా ఉండటం.
2. తక్కువ ఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికుల లభ్యత.
3. ఉత్పత్తి కారకాల లభ్యత.
4. తమ ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వ విధానాలు ఉండటం మొదలైనవి.

**10. "ప్రపంచీకరణ వలన జీవన ప్రమాణాలు పెరిగాయి" వివరించండి.** **(As 2)**

**జ.** ప్రపంచీకరణ ఫలితంగా ప్రజల జీవితాలు ప్రభావితం అవుతున్నాయి. ప్రపంచీకరణ వల్ల వినియోగదారులు, ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది. వీళ్ళు ఎంచుకోవడానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి. అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి. ఫలితంగా ఈ ప్రజలకు అంతకుముందు సాధ్యం కానంతగా మెరుగైన జీవన ప్రమాణాలు అనుభవిస్తున్నారు.

**11. ప్రత్యేక ఆర్థిక మండలి లేదా SEZ అనగానేమి ?** **(As 1)**

**జ.** భారతదేశంలో పెట్టుబడులు పెట్టేలా విదేశీ కంపెనీలను ఆకర్షించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. దీనిలో భాగంగా ప్రత్యేక ఆర్థిక మండలి అనే పారిశ్రామిక ప్రాంతాలను నెలకొల్పుతున్నాయి. ఈ సెజ్‌లలో ప్రపంచ స్థాయి సౌకర్యాలుంటాయి. విద్యుత్తు, నీళ్ళు, రోడ్లు, రవాణా, గిడ్డంగులు, విద్య, వినోద సదుపాయాలు మొదలైనవి ఉంటాయి. ప్రత్యేక ఆర్థిక మండళ్ళలో కర్మాగారాలు స్థాపించే కంపెనీలు మొదటి అయిదేళ్ళపాటు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

1. ఇతర కంపెనీలకు, బహుళ జాతి సంస్థలకు మధ్య తేడాలు ఏమిటి ? **(As 1)**
2. భారతదేశ చిన్న ఉత్పత్తిదారులు మార్కెట్లో పోటీని తట్టుకోవాలంటే మూడు అవసరాలు ఉన్నాయని ఇటీవల అధ్యయనాలు పేర్కొన్నాయి? వాటిని గురించి వివరించండి. **(As 4)**
3. ప్రత్యేక ఆర్థికమండళ్ళు (SEZs) ద్వారా భారతదేశంలోకి పెట్టుబడులను ఎలా ఆకర్షిస్తున్నాయి. **(As 3)**
4. "ప్రపంచీకరణకు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్య కారణం" దీనిని నీవు సమర్థిస్తావా ? **(As 6)**
5. ప్రపంచీకరణ ఫలితాలు అందరికి అందాలంటే ప్రభుత్వం ఏం చేయాలి ? **(As 4)**
6. ఉపాధి అవకాశాలు పెంచుటలో ప్రపంచీకరణ సహాయపడుతుందా ? వివరించండి. **(As 2)**
7. క్రింద ఇవ్వబడిన ప్రదేశాలను ప్రపంచపటములో గుర్తించండి. **(As 5)**

   1. అమెరికా 2. చైనా 3. మెక్సికో

   4. తూర్పు యూరోపియన్ దేశాలు :

      i) పోలాండ్


      ii) ఉక్రెయిన్

      iii) రుమేనియా

iv) బల్గేరియా

v) చెక్ రిపబ్లిక్

vi) స్లోవేకియా




❖❖❖

# 11. ఆహారభద్రత

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. 1943–45 సం॥రాలలో .................. రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఏర్పడింది. **(బెంగాల్)**
2. జొన్న, సజ్జ, రాగి లాంటి ధాన్యాలను ............ అంటారు. **(చిరు లేదా తృణధాన్యాలు)**
3. సంవత్సరంలో లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలు ÷ జనాభా = ............... **(తలసరి ఆహారధాన్యాల లభ్యత)**
4. తలసరి ఆహారధాన్యాల లభ్యత ఎక్కువగా కలిగి ఉన్న దేశం ............. **(అమెరికా)**
5. పట్టణ ప్రాంతంలో నివసించే వ్యక్తులు తీసుకోవలసిన కనీస కేలరీలు ............. **(2100 కాలరీలు)**
6. బఫర్ నిల్వలకోసం ఆహారధాన్యాలను ప్రభుత్వం ................ సంస్థ ద్వారా కొనుగోలు చేస్తుంది. **(భారత ఆహార సంస్థ లేదా (Food Corporation of India))**
7. భారత ప్రభుత్వం జాతీయ ఆహారభద్రతా చట్టాన్ని .............. సం॥లో చేసింది. **(2013వ సం॥)**
8. జాతీయ పోషకాహార సంస్థ ............... నగరంలో కలదు. **(హైదరాబాద్)**
9. అంగన్‌వాడీకి వచ్చే పిల్లల వయస్సు ............... సం॥ల మధ్య ఉంటుంది. **(1–6 సం॥లు)**
10. ప్రపంచంలో కెల్లా అత్యంత పెద్ద పాఠశాల భోజన పథకం అమలు జరుపుతున్న దేశం ........... **(భారతదేశం)**
11. ఆరోగ్యవంతుని BMI ................. **(18.5)**
12. వయోజనులైన స్త్రీ, పురుషులలో పోషకాహార స్థాయిని ............. తో కొలుస్తారు. **(శరీర బరువు సూచిక లేదా (Body Mass Index (BMI))**
13. ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండటానికి ........... వ్యవస్థ ఎంతో ముఖ్యమైనది **(ప్రజాపంపిణీ)**
14. అంత్యోదయ కార్డు ఉన్న వారికి నెలకు .................. కిలోల ఆహారధాన్యాలు అందుతాయి. **(35 కిలోలు)**
15. MSP ని విస్తరించగా .......................... **(Minimum Support Price (లేదా) కనీస మద్దతు ధర)**
16. FCI ని విస్తరించగా ..................... **(Food Corporation of India (లేదా) భారత ఆహార సంస్థ)**
17. PDS ని విస్తరించగా .......................... **(Public Distribution System (లేదా) ప్రజాపంపిణీ వ్యవస్థ)**
18. పాఠశాలలో చదువుతున్న ........... మంది పిల్లలు ప్రస్తుతం మధ్యాహ్న భోజనం తింటున్నారు. **(14 కోట్లమంది)**
19. గ్రామీణ ప్రాంతంలో నివసించే వ్యక్తులు తీసుకోవలసిన కనీస కాలరీలు .............. **(2400 కాలరీలు)**
20. ICDS ని విస్తరించగా .......................... **(Integrated Child Development Scheme)**

21. NIN ని విస్తరించగా .......................... **(National Institute of Nutrition)**

22. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ............. **(మార్గరెట్ ఖాన్)**

23. పిల్లలు తక్కువ బరువు ఉండటం అనేది ................... రాష్ట్రంలో తక్కువగా ఉన్నది. **(కేరళ)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. ఇటీవల కాలంలో ఏ పంటకు దిగుబటులు మెల్లగా పెరుగుతున్నాయి. (As 3)**

**జ.** జొన్న, నూనె గింజలు.

**2. తలసరి ఆహార ధాన్యాల లభ్యత అనగానేమి ? (As 1)**

**జ.** సగటున ప్రతి వ్యక్తికి, ప్రతిరోజూ లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలను తలసరి ఆహారధాన్యాల లభ్యత అంటారు.

**3. తలసరి ఆహారధాన్యాల లభ్యతను ఎలా అంచనావేస్తారు ? (As 1)**

**జ.** తలసరి ఆహారధాన్యాల లభ్యత = (సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు ÷ జనాభా)/365)

**4. భారతదేశంలో వరి, గోధుమలను పండిస్తున్న విధానం సురక్షిత పద్ధతేనా ? ఎందుకని ? (As 6)**

**జ.** అధిక దిగుబడుల కోసం అనుసరిస్తున్న విధానం సురక్షిత, సుస్థిర పద్ధతి కాదని శాస్త్రజ్ఞులు, వ్యవసాయరంగ నిపుణులు భావిస్తున్నారు. ఈ పద్ధతుల వల్ల నేల క్షీణతకు గురయ్యింది, భూగర్భజలాలు అంతరించి పోతున్నాయి.

**5. పోషక ధాన్యాలుగా వేటికి వ్యవహరిస్తున్నారు ? ఉదాహరణలనిమ్ము. (As 1)**

**జ.** చిరు లేదా తృణధాన్యాలను పోషక ధాన్యాలుగా వ్యవహరిస్తున్నారు.

**ఉదా :** జొన్న, రాగి, సజ్జలు.

**6. వ్యవసాయ వైవిధ్యీకరణ అనగానేమి ? (As 1)**

**జ.** ఆధునిక పద్ధతులు, విధానాలు, అవలంబించి ఆహార మరియు వాణిజ్య పంటలు మరియు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయుటను వ్యవసాయ వైవిధ్యీకరణ అంటారు.

**7. బఫర్ నిల్వలు అనగానేమి ? (As 1)**

**జ.** భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా కొని నిల్వచేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అంటారు.

**8. కనీస మద్దతు ధర అనగానేమి ? (As 1)**

**జ.** ఆహార ధాన్యాలను ప్రభుత్వం కొనుగోలు చేయు ధర. ప్రభుత్వ సంస్థ ప్రతి సంవత్సరానికి కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది.

**9. ప్రజాపంపిణీ వ్యవస్థ అనగానేమి ? (As 1)**

**జ.** ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా ఆహారధాన్యాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరపై సరఫరా చేయడాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ అంటారు.

**10. పోషకాహారం అనగానేమి ?** **(As 1)**

**జ.** శరీరం అన్ని విధులను నిర్వహించడానికి శక్తికి, ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమయిన ఆహారాన్నే పోషకాహారం అంటాము.

**11. కరువు అనగానేమి ?** **(As 1)**

**జ.** తీవ్రమైన ఆహార కొరత కారణంగా ఆకలి చావులు సంభవించుటను కరువుగా పేర్కొనవచ్చును.

**12. ఆహారభద్రత యొక్క అవసరమేమి ?** **(As 4)**

**జ.** దేశంలోని ఏ వ్యక్తి కూడా ఆకలితో అలమటించి ఆకలిచావులకు గురికాకుండా చూడటమే ఆహారభద్రత ఉద్దేశ్యం.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. దీర్ఘకాలం పాటు వరి, గోధుమ దిగుబడులు గణనీయంగా పెరగటానికి ఏ అంశాలు దోహదం చేశాయి ?** **(As 3)**

**జ.** దీర్ఘకాలం పాటు వరి, గోధుమ దిగుబడులు గణనీయంగా పెరగటానికి దోహదం చేసిన అంశాలు.

- మేలు జాతి, సంకరజాతి విత్తనాలు వాడటం.
- నాణ్యమైన పురుగుమందులు వాడుట ద్వారా సస్యరక్షణ చేపట్టడం.
- విస్తృతంగా రసాయన ఎరువులను వాడటం.
- సాగునీటి వసతులు విస్తరించటం.
- విత్తుటకు, దున్నుటకు, పంటకోత మొ॥న వాటికి యంత్రాలు వాడకం.

**2. దేశంలో అధికశాతం ప్రజలకు ఆహారధాన్యాలు అందుబాటులో లేని నేపథ్యంలో స్వల్ప ఆదాయం కోసం ఆహారధాన్యాలను ఎగుమతి చెయ్యటం సరైనదేనా ?** **(As 6)**

**జ.** సరియైన విధానం కాదు. అధిక ప్రజలకు ఆహారధాన్యాలు అందుబాటులో లేని నేపథ్యంలో స్వల్ప ఆదాయం కోసం ఆహారధాన్యాలను ఎగుమతి చెయ్యటం సరికాదు :


- ఎగుమతులు పెరిగినట్లయితే ఆహారధాన్యాల ధరలు పెరిగి, పేదలకు ఆహారం అందుబాటు ఇంకా దూరమవుతుంది.
- ఆహారధాన్యాల నిల్వలు పెంచకుండా, ఎగుమతులు చేసినట్లయితే PDS ద్వారా పంపిణీకి ధాన్యాల కొరత ఏర్పడుతుంది.
- కరువు కాటకాలు, ఇతర ప్రకృతి విపత్తులు సంభవించినట్లయితే ఆహారధాన్యాల దిగుబడి తగ్గుతుంది. లభ్యత అందుబాటు కూడా తక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో అవసరమైతే ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవాలి.

**3. ఎత్తు, బరువు సూచికల ఆధారంగా వేనిని అంచనా వేయవచ్చు ?** **(As 1)**

**జ.** ప్రజాపంపిణీ వ్యవస్థ సామర్థ్యం, ఆహార పంటలను పండించటానికి ప్రజల ఎత్తు, బరువు వంటి సూచికల ఆధారంగా అంచనా వేయవచ్చు. అంతేకాకుండా ఒక వ్యక్తి ఎత్తు ద్వారా అతనికి/ఆమెకు బాల్యంలో సరిపడా ఆహారం అందిందో లేదో చెప్పవచ్చు. తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న వాళ్ళు పోషకాహార లోపానికి గురయ్యారని పేర్కొంటారు.

**4. క్రింద ఇచ్చిన సమాచారం చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానమిమ్ము.** **(As 2)**

**1. ఆహార ధాన్యాలు అంటే ఏమిటి ?**




తృణధాన్యాలు అంటారు. కాబట్టి ఇవి తక్కువ పంటలు అని చాలామంది అనుకుంటారు. ఇవి తృణప్రాయమని, పోషక విలువలు తక్కువ అని అనుకుంటారు. ఇందుకు విరుద్ధంగా వీటిల్లో పోషకాలు ఎక్కువ, ఒక రకంగా పరిపూర్ణమైన ఆహారం ఇవి. దేశంలోని వర్షాధార ప్రాంతంలో ఉంటున్న లక్షలాది ప్రజల ప్రధాన ఆహారం ఇవే. ఒకప్పుడు భారతీయ కుటుంబాలన్నింటిలో వీటిని ఇష్టంగా తినేవాళ్ళు. బియ్యం, గోధుమల తెల్లరంగు ఇష్టపడే వలస పాలకులతో వీటిని తృణ ధాన్యాలన్న పేరు వచ్చింది. అంతేకాకుండా వాళ్ళు స్థానిక ఆహారాన్ని, సాంస్కృతిక ఆచారాలను చిన్నచూపు చూశారు. ప్రస్తుతం చాలామంది వీటిని 'పోషక ధాన్యాలు'గా వ్యవహరిస్తున్నారు.

**1. ఆహార ధాన్యాలను ఎలా వర్గీకరించారు ?**

**జ.** ఆహార ధాన్యాలను వంటనూనె, ధాన్యాలు, పప్పుదినుసులుగా వర్గీకరించారు.

**2. వర్షాధార ప్రాంతంలోని ప్రజలు ఆహారంగా వేటిని ఉపయోగించేవారు ?**

**జ.** చిరు లేదా తృణధాన్యాలు. ఉదా : జొన్న, రాగి, సజ్జ.

**3. బియ్యం, గోధుమలు ఎవరు ఎక్కువగా ఇష్టపడతారు ?**

**జ.** తెల్లరంగు ఇష్టపడే వలస పాలకులు.


**4. తృణ ధాన్యాలను ఇప్పుడు ఏమని పిలుస్తున్నారు ?**

**జ.** పోషక ధాన్యాలుగా పిలుస్తున్నారు.

**5. ప్రధాన ధాన్యాలకు రెండు ఉదాహరణలనిమ్ము.**

**జ.** వరి, గోధుమ.

**5. క్రింది గ్రాఫ్ ఆధారంగా ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానములిమ్ము.** **(As 2)**




**1. దేశంలో సంపన్నులైన 25% ప్రజలు సగటున రోజుకు ఎన్ని కాలరీలు తీసుకుంటారు ?**

**జ.** దేశంలో సంపన్నులైన 25% మంది ప్రజలు సగటున రోజుకు 2521 కాలరీలు తీసుకుంటున్నారు.

**2. ధనికులకు కింది పావుభాగం ప్రజలకు తీసుకుంటున్న కాలరీల్లో తేడా ఎంత ?**

**జ.** 2521–162 = 897 కాలరీలు

**3. ఎవరు అతి తక్కువ కాలరీలు తీసుకుంటున్నారు ?**

**జ.** అట్టడుగు వర్గం వారు (కింది పావు భాగం) అతి తక్కువ కాలరీలు తీసుకుంటున్నారు.

**4. అట్టడుగు వర్గం వారు అతి తక్కువ కాలరీలు తీసుకోవడానికి గల కారణమేమి ?**

**జ.** వారి ఆదాయం తక్కువగా ఉండటం, ఆహార పదార్థాల కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం వలన.

**5. పై గ్రాఫ్ ని బట్టి నీవు ఏ అభిప్రాయానికి వచ్చావు ?**

**జ.** ఆర్థికస్థాయి, ఆహారస్థాయిని నిర్దేశిస్తుందనే అభిప్రాయానికి వచ్చాను.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

1. ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిందపి అనుకుందాం. ఆ సంవత్సరంలో ఆహారధాన్యాల లభ్యత పెరగటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి ? **(As 4)**

2. ఆహార ఉత్పత్తి పెరగటానికి ఆహార భద్రతకు మధ్యగల సంబంధాన్ని వివరించండి. **(As 1)**

3. "ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు". ఈ వ్యాఖ్యానానికి మద్దతుగా వాదనలు పేర్కొనండి. **(As 4)**

4. మీ గ్రామంలో లేదా మీకు తెలిసిన గ్రామంలో వ్యవసాయ వైవిధ్యీకరణను వివరించండి. **(As 3)**

5. జొన్న దిగుబడులను పెంచటంపై దృష్టి ఎందుకు పెట్టాలి ? చర్చించండి. **(As 3)**

6. ఆహార భద్రత అమలు అయ్యేలా చూడటంలో న్యాయ వ్యవస్థ పాత్రను వివరింపుము. **(As 6)**

7. క్రింది పట్టికను చూసి 1971 కి చూపించిన విధంగా 1991, 2011 సంవత్సరాలకు తలసరి సగటు ఆహారధాన్యాల అందుబాటును లెక్కగట్టండి. **(As 3)**

పట్టిక 1. తలసరి ఆహార ధాన్యాల లభ్యత

| సంవత్సరం | జనాభా (మిలియన్లు) | నికర ఆహార ధాన్యాల ఉత్పత్తి # | నికర దిగుమతులు # | ప్రభుత్వ నిల్వల్లో మార్పు # | ఆహారధాన్యాల నికర లభ్యత # | తలసరి లభ్యత ఒక రోజుకు (గ్రాముల్లో) |
|---|---|---|---|---|---|---|
| col (1) | col (2) | col (3) | col (4) | col (5) | col (6) | col (7) |
| 1971 | 551 | 94.9 | 2 | 2.6 | col (3) + col (4) – col (5) = 94.3 | = {col (6)/col (2)}/365 = (94.3/551)/365 = 0.000469 టన్నులు* = 0.000469 × 1000 = 0.469 కిలోగ్రాములు* = 0.469 × 1000 = 476 గ్రాములు |
| 1991 | 852 | 154.3 | – 0.1 | – 4.4 | | |
| 2011 | 1202 | 214.2 | – 2.9 | 8.2 | | |

**గమనిక :** 1 టన్ను = 1000 కిలోలు ; 1 కిలో = 1000 గ్రాములు ; # = మిలియన్ టన్నులు

8. వారం రోజుల పాటు మీ కుటుంబ ఆహారపు అలవాట్లను విశ్లేషించి పోషకాలను వివరించండి.


9. “భారతదేశంలో పేద ప్రజలు మాత్రమే పోషకాహార లోపంతో బాధపడుతున్నారా ?” వ్యాఖ్యానించుము.

10. క్రింద ఇవ్వబడిన ప్రదేశాలను భారతదేశపటంలో గుర్తింపుము.

1. పశ్చిమ బెంగాల్ 2. ఢిల్లీ 3. హైదరాబాద్ 4. పంజాబ్ 5. తమిళనాడు 6. అస్సోం 7. బీహార్ 8. గుజరాత్ 9. మహారాష్ట్ర 10. రాజస్థాన్.

**EXERCISE MAP – 11**

**INDIA – TEXTILE INDUSTRIES**
**భారతదేశం - వస్త్ర పరిశ్రమలు**




❖❖❖

# 12. సమానత - సుస్థిర అభివృద్ధి

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. అభివృద్ధిలో సామాజిక సూచికలు ............ **(విద్య, వైద్యం, పోషకాహారం)**
2. వ్యవసాయం, గనుల తవ్వకం వంటివి ............. రంగానికి చెందినవి. **(ప్రాథమిక రంగులు)**
3. వ్యవసాయ పరంగా సంపన్నంగా ఉన్న రాష్ట్రం ................ **(పంజాబ్)**
4. "సైలెంట్ స్ప్రింగ్" అను పుస్తకాన్ని రచించినది ................. **(రాచెల్ కార్సన్)**
5. జలసింధి గ్రామం ................... రాష్ట్రంలో కలదు. **(మధ్యప్రదేశ్)**
6. చిప్కో ఉద్యమం .............. సం॥లో ఆరంభమైంది. **(1970)**
7. చిప్కో అంటే ................. **(హత్తుకోవడం)**
8. సహజ వాయువు ఇంధనం వల్ల వాయుకాలుష్యం తగ్గిన నగరం .................... **(ఢిల్లీ)**
9. రసాయనిక పురుగుమందులను నిషేధించిన మొట్టమొదటి రాష్ట్రం **(సిక్కిం)**
10. ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ ............. జిల్లాలో ప్రారంభమైంది. **(మెదక్)**
11. 100 శాతం సేంద్రీయ రాష్ట్రంగా మారే పంథాని .............. కూడా అనుసరిస్తుంది. **(ఉత్తరాఖండ్)**
12. భూమి, అడవులు నదిపై ప్రజల హక్కుల కోసం ........... ఉద్యమం పోరాడుతుంది. **(నర్మదా బచావో)**
13. చిప్కో ఉద్యమం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ................ కొండలలో ఆరంభమైనది. **(గఢ్వాల్)**
14. చిప్కో ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించినది ............. **(మహిళలు)**
15. జలసింధి గ్రామ గిరిజనుల పెద్ద దేవత ............. **(రాణి కాజోల్)**
16. జలసింధి గ్రామం మధ్యప్రదేశ్‌లోని ............... జిల్లాలో ఉంది. **(ఝబులా)**
17. ఎండోసల్ఫాన్ పురుగుల మందును అధికంగా వాడిన రాష్ట్రం ........... **(కేరళ)**
18. దోమలను నియంత్రించటం కోసం ................ పిచికారి చేశారు. **(DDT)**
19. ఒక దేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులు, సేవల విలువలను ............ సూచిస్తుంది. **(స్థూల జాతీయోత్పత్తి)**
20. పర్యావరణం, సుస్థిరత అనేవి ................ అన్న అంశంతో ముడిపడి ఉన్నాయి. **(సమానత)**
21. 1994లో మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ............. **(దిగ్విజయ్ సింగ్)**
22. నింగోడి, హియాలి అనేవి .................. కి చెందిన పేర్లు. **(వెదురు)**
23. భంగోరిసా అనేది నర్మదా లోయలో నివసించే ఆదివాసీలు .................. **(పండుగ)**
24. GDP ని విస్తరించగా ....................... **(స్థూల దేశీయోత్పత్తి (Gross Domestic Product))**

25. జీవించే హక్కును తెలిపే ఆర్టికల్ ............ **(21)**

26. భారతదేశమందలి అత్యంత పెద్ద నదీ అభివృద్ధి పథకము ............. **(నర్మదలోయ అభివృద్ధి పథకము)**

27. బావా మహలియా తన ఉత్తరాన్ని ................ భాషలో వ్రాశాడు. **(భిలాలా)**

28. రాచెల్ కార్సన్ 'నిశ్శబ్ద వసంతం' అనే గ్రంథాన్ని ............. సం॥లో వ్రాశారు. **(1962)**

29. ధారవి అనే మురికివాడ ............... లో కలదు. **(ముబాయి)**

30. ఎండో ఏల్ఫాన్ అనునది ఒక ................. **(రసాయన పురుగుమందు)**

31. మెదక్ జిల్లాలోని జహీరాబాద్ మండలంలో గల బీడు భూములను సాగులోనికి తేవడానికి ............... అనే స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుంది. **(డెక్కన్ దెవలప్‌మెంట్ సొసైటీ)**

32. మోటబావితో .................. ఎకరాలను మాత్రమే సాగుచేయవచ్చు. **(2–3 ఎకరాలు)**

## ఒక మార్కు ప్రశ్నలు

**1. సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటి ?** **(As 1)**

**జ.** భవిష్యత్ తరాలు తమ అవసరాలను తీర్చుకొనే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చకోవటాన్ని సుస్థిర అభివృద్ధి అంటారు.

**2. ప్రాథమిక రంగ కార్యకలాపాలు ఏవి ?** **(As 1)**

**జ.** వ్యవసాయరంగం, గనుల తవ్వకం, చేపల పెంపకం మొదలైనవి.

**3. ఆర్థికాభివృద్ధిలో పర్యావరణం అందించే సామర్థ్యాన్ని ఏమంటారు ?** **(As 1)**

**జ.** వనరులను అందించటంలో పర్యావరణ సామర్థ్యాన్ని "పర్యావరణ వనరుల సరఫరా విధి" అంటారు.

**4. పర్యావరణం నిర్వర్తించే ముఖ్య విధి ఏమిటి ?** **(As 6)**

**జ.** వివిధ కార్యక్రమాల ద్వారా విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధిచేసి, ప్రమాదరహితంగా చేయుట.

**5. రాచెల్ కార్సన్ రాసిన పుస్తకమేది ? అందులో ఏముంది ?** **(As 1)**

**జ.** రాచెల్ కార్సన్ అన్న మహిళ 'సైలెంట్ స్ప్రింగ్' అన్న పుస్తకం వ్రాసింది. దోమల నియంత్రణ కోసం డిడిటి, పిచికారీ చెయ్యటం వల్ల మనుష్యుల పైన, పక్షుల పైనా పడే ప్రభావం గురించి వివరించింది.

**6. ఎండో పల్ఫాన్ పురుగుమందు దుష్ఫలితాలేవి ?** **(As 3)**

**జ.** గాలి, నీళ్ళు మొత్తం పర్యావరణం ఎండో పల్ఫాన్‌తో కలుషితమైనది. ప్రజల మీద దాని ప్రభావిం ఎక్కువగా పడింది. దీని పిచికారి వల్ల వ్యవసాయ కూలీలలో తీవ్ర ఆరోగ్య సమస్యలు ఏర్పడినవి. చాలామంది అవయవ లోపాలకు, కాన్సర్‌కు గురయి దారుణమైన జీవితాన్ని గడుపుతున్నారు.

**7. చిప్కో ఉద్యమం ఎందుకు మొదలైంది ?** **(As 4)**

**జ.** చెట్లు నరకటాన్ని అడ్డుకుని, గుత్తేదార్లు, కాంట్రాక్టర్ల నుండి ముప్పును ఎదుర్కొంటున్న గఢ్వాల్ కొండవాసుల సంప్రదాయ అటవీ హక్కుల కోసం చిప్కో ఉద్యమం ప్రారంభమైనది.

**8. ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాలేవి ?** **(As 4)**

**జ.** వర్షాధార భూములను సాగులోకి తేవటం, పంట బయట అమ్మకం, గ్రామస్థాయిలో ప్రజాధాన్య బ్యాంక్‌ను ప్రారంభించడం, ప్రజాపంపిణీ వ్యవస్థ మాదిరి పనిచేయడం, ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాలు.

**9. ప్రాథమిక హక్కులలోని జీవించే హక్కు ఏమి చెపుతుంది ?** **(As 6)**

**జ.** రాజ్యాంగమందలి 21వ ఆర్టికల్ జీవించే హక్కును మనకు ప్రసాదించింది. దీని ద్వారా జీవితాన్ని పూర్తిగా ఆనందించటానికి, కాలుష్య రహిత నీటిని, గాలిని పొందే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

**10. మిశ్రమ పంటల వలన లాభమేమి ?** **(As 3)**

**జ.** మిశ్రమ పంటల వల్ల ఒక పురుగు తీవ్ర నష్టం కలిగించే స్థాయికి చేరకుండా నిరోధింపబడుతుంది. సాగుచేసే పంటల నేలకి, మనుషులకు, పశువులకు సమతుల పోషకాహారాన్ని ఇచ్చేలా ఎంపిక చేస్తారు.

**11. చిప్కో ఉద్యమ నాయకుడెవరు ?** **(As 3)**

**జ.** సుందర్‌లాల్ బహుగుణ చిప్కో ఉద్యమ నాయకుడు.

**12. H.D.I ని విస్తరించుము.** **(As 1)**

**జ.** Human Development India

**13. NBA ని విస్తరింపుము.**

**జ.** Narmada Bachao Andolan.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. "ఇది మా పూర్వీకుల భూమి, దీనిపై మాకు హక్కు ఉంది. దీనిని కోల్పోతే మా చేతికి పారలు, గడ్డపారలు వస్తాయి తప్ప ఇంకేమి మిగలదు ..........." అన్న బావా మహలియా మాటలను వివరించండి.** **(As 2)**

**జ.** అనాదిగా బావా మహలియా పూర్వీకులు అడవులను నరికి పోడు వ్యవసాయం ద్వారా చదును చేసి, కష్టించి, అటవీభూములు తామే సాగుచేస్తున్నందున ఆ భూముల యజమానులుగా తలచి దర్జాగా అడవి మీద, వ్యవసాయం మీద ఆదిపత్యం పొందారు. అభివృద్ధి పేరుతో, పునరావాసం పేరుతో అక్కడనుండి ఖాళీ చేయిస్తే వ్యవసాయ భూములపై యజమానులుగా ఉన్నవాళ్ళు వ్యవసాయ కూలీలుగా మారి చేతికి పారలు, గడ్డపారలు, పలుగులు వచ్చి పేదరికంలో కూరుకుపోతారని, సంతోషంలేని జీవితాలను గడపాలని మహరియా భావన.

**2. భూగర్భజలాలను ఎక్కువగా తోడటం సుస్థిర పద్ధతి ఎందుకు కాదు ? (As 4)**

**జ.** సంప్రదాయ వ్యవసాయంలో వర్షపు నీటిద్వారా భూగర్భజలాలు పెరిగే విధంగా తర్వాతి కాలంలో విద్యుత్, డీజిల్ మోటార్లతో భూగర్భజలాలను తోడటం మొదలైన తర్వాత భూగర్భజలం కొన్ని వందల అడుగుల లోపలకు వెళ్ళిపోయింది. లోపలికి ఇంకే నీటికంటే తోడే నీళ్ళు ఎక్కువవడం వలన భవిష్యత్తు తరాలు నీటికోసం యుద్ధాలు చేసే పరిస్థితులు కానవస్తున్నాయి. కాబట్టి భూగర్భజలాలను ఎక్కువగా తోడటం సుస్థిర పద్ధతి కాదు.

**3. నీటిని ఉమ్మడి ఆస్తిగా ఎందుకు పరిగణించాలి ? (As 1)**

**జ.** నీరే జీవనాధారం. ప్రాణాధారం. నీరు లేకుండా ఏ జీవి జీవనం సాగించడం దుర్లభం. ప్రకృతిలో కురిసే వానల వలన పారే నీరు భూగర్భజలంలోకి చేరుతుంది. అంతేకాకుండా సహజవనరులైన సెలయేళ్ళు, నదులు, కాలువలు, జలాశయాలు, ఆనకట్టల ద్వారా ఆయా ప్రాంతాలకు చెందిన వారందరికీ నీరు ఉమ్మడి ఆస్తిగా చెందుతుంది.

**4. ఎండోసల్ఫాన్ వినియోగాన్ని నిలిపి వేయటానికి న్యాయస్థానానికి ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది ? (As 2)**

**జ.** ఎండోసల్ఫాన్ అనేది రసాయనికి పురుగుమందు. ఈ పురుగుల మందు అనేక రకాలుగా హానికారక ప్రభావాల్ని చూపించింది. గాలి, నీరు మొత్తం పర్యావరణం ఎండో సల్ఫాన్‌తో కలుసితమయ్యాయి. దీనిని పిచికారి చేయడం వలన ప్రజలలో ముఖ్యంగా వ్యవసాయ కూలీలలో తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీనివల్ల కనీసం 5000 మంది చనిపోయారు. అంతకంటే ఎక్కువమంది అవయవ లోపాల వల్ల, క్యాన్సర్ వల్ల మరణం కంటే దారుణమైన జీవితాన్ని గడపగా ఆ పరిస్థితుల నుండి రక్షణ పొందేందుకు న్యాయస్థానానికి వెళ్ళవలసి వచ్చింది.

**5. జలసంధి గ్రామంలోని ప్రజలకు ప్రస్తుతం ఆహార భద్రత ఉందా ? (As 2)**

**జ.** జలసంధి గ్రామంలోని ప్రజలకు ప్రస్తుతం ఆహార భద్రత ఉంది. వ్యవసాయాన్ని అనువుగా మార్చుకొని, తక్కువ వర్షాలతో కావలసినంత ఆహారాన్ని పొందుతున్నారు. జలసంధి గ్రామంలో గిరిజనులకు కడుపు నింపేది మొక్కజొన్న, వీటితోపాటు సజ్జలు, జొన్నలు, శనగలు, మిటికెలు, మినుములు, నువ్వులు పండించి ఆహారభద్రత పొందుతున్నారు.

**6. గనుల తవ్వకం వేగంగా వృద్ధి చెందడం వల్ల పర్యావరణానికి మనుషులకి ఏ విధమైన నష్టాలు జరుగుతాయి ?(As 4)**

**జ.** గనుల తవ్వకం విచ్చలవిడిగా పెంచడం వలన అటు పర్యావరణానికి ఇటు మనుష్యులకు తీవ్ర ప్రమాదాలు దాపురిస్తున్నాయి. అటవీ ప్రాంతాలు, వివిధ జంతువులు, పక్షులు వివిధ రకాల జీవరాసులు నశించి పర్యావరణం పాడైపోతుంది. అదేవిధంగా గనులను విరివిగా తవ్వడం వలన ఆయా ప్రాంతాలలో నివసించే ప్రజలు అనేక కాలుష్య సమస్యలతో సతమతమవుతున్నారు. నీటి, వాయు కాలుష్యం వలన ఆరోగ్య సంబంధ సమస్యలు పెరుగుతున్నాయి.

**7. పర్యావరణం నిర్వర్తించే అతి ముఖ్యమైన విధి ఏది ? (As 1)**


**జ.** పర్యావరణం నిర్వర్తించే ముఖ్యమైన విధి ఏమనగా, వివిధ కార్యక్రమాల ద్వారా విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధిచేసి ప్రమాదరహితంగా చేయటం. ఉత్పత్తి, వినియోగాలలో నిరుపయోగమైన ఉప ఉత్పత్తులు ఉదాహరణకు ఇంజన్ల నుండి వెలువడే పొగ, శుభ్రం చెయ్యటానికి ఉపయోగించిన నీళ్ళు, పారేసిన అట్టపెట్టెలు, వస్తువులు వంటి వాటిని పర్యావరణం శుభ్రంచేస్తుంది.

**8. దోమల నియంత్రణ కోసం డిడిటి, పురుగుమందు కలిగించే అనర్థాలు ఏవి ? (As 2)**


**జ.** డిడిటి పురుగు మందులోని భారలోహాలు పర్యావరణంలో కరిగిపోకుండా జీవులలో పేరుకునిపోతాయి. డిడిటి ఉన్నవాళ్ళు; చెరువులలోకి చేరి కలుషితం చేసినప్పుడు డిడిటిలోని విషపదార్థం ఆ చెరువుల్లోని చేపల్లో పేరుకోవటం మొదలవుతుంది. ఈ విషమోతాదు తక్కువగా ఉండి చేపలు చనిపోవు. కాని ఒక పక్షి అనేక చేపలను తిన్నప్పుడు వాటన్నిటిలో ఉండే అధిక విషమోతాదు ఆ పక్షిని చంపటానికి కారణమౌతుంది.

## నాలుగు మార్కుల ప్రశ్నలు


1. జలసంధి గ్రామ ప్రజలు తమ ఊరినుంచి తరలి వెళ్ళటాన్ని ఎందుకు తిరస్కరించారు ? **(As 1)**
2. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనండి. **(As 3)**
3. ఖనిజాలు, ఇతర వనరులను వేగంగా సంగ్రహించటం వల్ల భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. దీనితో మీరు ఏకీభవిస్తారా ? **(As 4)**
4. హరిత విప్లవం విస్తరించటం వల్ల ఎటువంటి పర్యావరణ సమస్యలు ఏర్పడ్డాయి ? దీనినుండి భవిష్యత్తుకు మనం ఎటువంటి గుణపాఠాలు నేర్చుకోవాలి ? **(As 6)**
5. పర్యావరణ పరిరక్షణ ప్రత్యక్షంగా ప్రభావితులయ్యే సమూహాలకే కాక మనందరికీ కూడా ఎంతో కీలకమైనది.కొన్ని ఉదాహరణలతో వివరించండి. **(As 3)**
6. చిప్కో ఉద్యమం గురించి వ్రాయండి. **(As 6)**
7. భారతదేశంలో నర్మదాలోయ అభివృద్ధి పథకం వలన జరిగే పర్యావరణ సమస్యలేవి ? **(As 4)**
8. క్రింద ఇవ్వబడిన గ్రాఫ్‌ల ఆధారంగా భారతదేశంలోని అంతరాల గురించి క్లుప్తంగా రాయండి. **(As 2)**




భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)





భారతదేశంలో శతకోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల



9. క్రింద ఇవ్వబడిన ప్రదేశాలను భారతదేశ పటంలో గుర్తించుము.

1. ముంబాయి 2. హైదరాబాదు 3. మధ్యప్రదేశ్ 4. గుజరాత్ 5. తమిళనాడు 6. కేరళ 7. పంజాబ్

8. ఉత్తరప్రదేశ్ 9. నర్మదానది 10. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు 11. ఆంధ్రప్రదేశ్ 12. ఢిల్లీ




❖❖❖